ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళ వారము, ఫిబ్రవరి **12, 2008**

నాలుగవ సమావేశము, సంపుటము **1** నంబరు **1**

సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. **6**

**TUESDAY, THE 12th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 1, NO.1**

**23 MAGH, 1929 S.E.**

* * * * *


శాసన పరిషత్తు, సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – **500 004.**

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారము, ఫిబ్రవరి 12, 2008

### విషయ సూచిక

1. సభా కార్యక్రమము ః
    విషయం: వాయిదా తీర్మానము గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. సభా సమక్షములో ఉంచిన పత్రములు ః

4. సభా సమక్షములో పెట్టిన పత్రములు ః

5. ప్రకటనలు ః
    విషయం: I) శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ అరెస్టు గురించి.
    II) పేనెల్ వైస్. చైర్మెన్ నియామకం గురించి.
    III) గవర్నరు ప్రసంగపు నిజ ప్రతిని సభా సమక్షంలో ఉంచడం గురించి.

6. సభా కార్యక్రమము ః

7. గవర్నరు ప్రసంగంపై తీర్మానం ః

8. ప్రకటన ః
    విషయం: గవర్నరు ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి సవరణల గురించి.

9. గవర్నరు ప్రసంగంపై చర్చ ః

10. అనుబంధము ః

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్

**మంగళవారం, తేది 12 ఫిబ్రవరి, 2008**

.......

( సభ ఉదయం 10 గంటలకు జాతీయ గీతంతో ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

<u>సభా కార్యక్రమము</u>

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌ని వాయిదా వేయాలని కోరుతున్నాం.

MR.CHAIRMAN : We have taken a decision, nothing will be raised now.

శ్రీ కె. దిలీప్ కుమార్ : గవర్నరుకు ధన్యవాదాలు చెప్పే కార్యక్రమాన్ని మీరు క్వశ్చనవర్ తర్వాత టేకప్ చేస్తున్నారు. గవర్నరు ప్రసంగంలో తెలంగాణా అంశాన్ని ఏమీ ప్రస్తావించలేదు.

మిస్టర్ ఛైర్మన్ : నేను డిసెలవ్ చేశాను. గవర్నరు ప్రసంగానికి అమెండుమెంటు మీరు మూవ్ చేయవచ్చు. దానికి ప్రొవిజన్ ఉంది. Procedure is there.

శ్రీ కె. దిలీప్ కుమార్ : పోయిన సెషన్‌లో అడ్జెర్నుమెంటు మోషను మీద డెసెలవ్ చేసి కూడా మాకు అవకాశం ఇచ్చారు. ఈసారి ఎందుకు మారుస్తున్నారు?

మిస్టర్ ఛైర్మన్ : నేను డెసెలవ్ చేసి, క్వశ్చనవరు తర్వాత ఎలవ్ చేశాను.

(సభ్యులు శ్రీ కె. దిలీప్‌కుమార్, శ్రీ ఆర్. సత్యనారాయణ, శ్రీ హెచ్.ఎ. రెహమాన్ ఛైర్మన్ పోడియం వద్దకు వచ్చి ' జై తెలంగాణా, జై తెలంగాణా ' అంటూ నినాదాలివ్వసాగేరు.)

MR.CHAIRMAN: Satyanarayana, please sit down, you can move amendment.

శ్రీ కె. దిలీప్ కుమార్ : మేము వచ్చిందే తెలంగాణా గురించి డిస్కస్ చేయడానికి. గవర్నరు ప్రసంగంలో తెలంగాణా అంశం లేకపోవడం అన్యాయం.

MR.CHAIRMAN: I am not allowing.

SRI.H.A.Rahman : we are demanding Telangana, Jai Telangana Jai Jai Telangana.

శ్రీ ఆర్. సత్యనారాయణ : కాంగ్రెసు పార్టీ 2004లో వాగ్దానం చేసింది.

MR.CHAIRMAN: you can move amendment

శ్రీ సింగం బసవ పున్నయ్య : తొంభై మంది ఉన్న సభలో ఇద్దరు సభ్యులు లేచి మాట్లాడితే ఎట్లా?

( పోడియం వద్దకు వెళ్లిన ముగ్గురు గౌ. సభ్యులూ నేలపై కూర్చున్నారు.)

MR.CHAIRMAN: You don't want to know the procedure, no rule nothing, there is a provision, there is a practice, you can move your amendment. నిన్న బి.ఎ.సి. జరిగింది. మీరు అటెండ్ కాలేదు . చట్ట సభలోకి ఎందుకు వస్తున్నాం?

శ్రీ కె. దిలీప్ కుమార్ : ఇది మాకు ప్రాధాన్యత కలిగిన అంశం. ఈ సభకు మేము వచ్చిందే ఈ అంశాన్ని డిస్కస్ చేయడానికి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు తీర్మానం మూవ్ చేయండి.

SRI H.A..REHMAN : We are demanding Telangana State.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారి డిమాండును సరైన రూపంలో తీసుకురావచ్చు. సభలో చర్చించవచ్చు. దానికి అభ్యంతరం ఏమీ లేదు. నేను దిలీప్ కుమార్ గారికి అపీల్ చేసేది ఏమిటంటే, నిన్న బిఎసిలో డిస్కషన్ జరిగింది. రూలింగ్ పార్టీయే కాదు, అన్ని ప్రతిపక్షాలూ కూర్చుని థరోగా డిస్కస్ చేసి, కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. సభా సమయాన్ని వృథా చేసుకోకూడదని అనుకున్నాం. ఉన్నంతవరకూ ప్రజా సమస్యలని చర్చించుకోడానికి వినియోగించుకుందామని అందరం ఏకాభిప్రాయానికి వచ్చాం. బహుశా వారు రాలేకపోయి ఉండవచ్చు. మాతో ఏకీభవిస్తారనుకుంటున్నాను. ఇప్పుడు వారు క్వశ్చనవరే లేకుండా చేయమంటున్నారు. క్వశ్చనవరు లేకుండా చేయాలంటే దానికి రూల్సు ఎమెండు చేసుకోవాలి. ఒకరిద్దరు లేచి క్వశ్చనవరు లేకుండా చేయాలంటున్నారు. అది కూడా నిన్న డిస్కస్ చేసుకున్నాం. క్వశ్చనవరు ముందా, అడ్జర్నుమెంటు మోషన్సు ముందా అని. అలా క్కాదు. సభని గౌరవప్రదంగా నడుపుకోవాలంటే, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని, including తెలంగాణా సమస్యని, ఏ రోజైనా డిస్కస్ చేసుకోవచ్చు. దయచేసి, మీరు కూడా అర్థం చేసుకోండి. అందరం కలిపి తీసుకున్న నిర్ణయాలను గౌరవించుదాం. ఒకవేళ క్వశ్చనవరు ఉండకూడదు, రూల్సు ఎమెండు చేసుకోవాలి, అనుకుంటే, మీరు ఛైర్మన్ గారికి నోటీసు ఇవ్వండి. దానికి ఒక కమిటీ ఉంటుంది. ఆ కమిటీలో కూర్చుని నిర్ణయం తీసుకోవాలి. అంతే గాని, వారు గాని, నేను గాని లేచి, abrupt గా క్వశ్చనవరు ఉండకూడదు, మాకు అత్యవసరమైన సమస్య ఇది అని ఒకరంటే, మరొకరు ఇంకో సమస్య అని లేస్తారు. అనేక మంది సభ్యులు వాళ్ల వాళ్ల ప్రాంతంలో ఉండే సమస్యల్ని ప్రశ్నల రూపంలో లేవనెత్తి, ఏళ్ల తరబడి మూల ఉన్న కాగితాలను దుమ్ము

దులిపి, బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తారు. వారి నియోజకవర్గం కానివ్వండి, వాళ్ల జిల్లా సమస్యలు కానివ్వండి. రాష్ట్రంలో ఏ మూల నున్న సమస్యలనైనా వెదికి తీసుకొచ్చేదానికి ఉన్నటువంటి గొప్ప ఆయుధం ప్రజాస్వామ్యంలో ఈ క్వశ్చనవరు. ఇది పార్లమెంటరీ సాంప్రదాయం. మనం పార్లమెంటరీ సాంప్రదాయానికి అనుగుణంగా కార్యక్రమాల్ని నడుపుకుందాం. కనుక నా అపీల్ ఏమిటంటే, పార్లమెంటరీ సాంప్రదాయాల్ని గౌరవించి, కావాలంటే వారిని వేరే రూపంలో రమ్మనండి. దానికి తగు సమయంలో ఛైర్మన్ గారు అనుమతించేక డిస్కస్ చేయడానికి ఏ మాత్రం అభ్యంతరం లేదు.

ఉ.10.10

(అంతరాయం)

శ్రీ కె. దిలీప్‌కుమార్ : పార్లమెంట్ సాంప్రదాయాల ప్రకారం క్వశ్చన్ అవర్‌ని రద్దు చేసి డిస్కస్ చేయవచ్చు. మన రూల్ వాటికి అమగుణంగా ఏర్పాటు చేసుకొన్నవే. గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణా అంశాన్ని ప్రస్తావించలేదు. ఇంతకంటే ప్రాధాన్యత కల అంశం వేరే ఏమి ఉంటుంది. మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. మా ఆవేదనను తెలియజేస్తాము.

శ్రీ డి. రామిరెడ్డి : నిన్న బిజినెస్ అడ్వయిజరీ కమిటి జరిగింది. దాంట్లో చర్చించుకొన్న విధంగా సభ నడపడం మంచిది. సభ అంటే ఏదో ఒక పార్టీకి సంబంధించింది కాదు. అన్ని పార్టీలకు సంబంధించింది. వీలైతే క్వశ్చన్ అవర్ అయిన తరువాత, ఈ అంశాన్ని తీసుకొండి.

(అంతరాయం)

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, నేను మిమ్మల్ని రెక్వెస్ట్ చేస్తున్నాను.

MR.CHAIRMAN: You go to your seat and talk, you cannot argue like this. Let the people know the truth about it.

శ్రీ దాడి వీరభద్రరావు : గౌరవ సభ్యులు వారి సీట్లలోకి వచ్చి వారికి సంబంధించిన అంశాన్ని ప్రస్తావిస్తే బాగుంటుంది. అధ్యక్షా, తమరు వారికి అవకాశం ఇస్తానంటే వారు వారి సీట్లలోకి వస్తారు. ఒక పర్యాయం వారికి అవకాశం ఇస్తే వారు వారి తాలూకా ప్రొటెస్ట్ తెలియజేస్తారు.

మిస్టర్ ఛైర్మన్: ఇప్పటి వరకు వారు చెప్పింది చాలదా?

శ్రీ కె. దిలీప్ కుమార్ : అది రికార్డుల్లోకి పోదు.

( శ్రీ హెచ్.ఏ. రహమాన్ మరియు శ్రీ ఆర్ సత్యనారాయణలు జై తెలంగాణా, జై జై తెలంగాణా అంటూ నినాదాలు చేశారు)

శ్రీ సిహెచ్. సీతారాములు : వారు కోరుతున్నట్లుగా మీరు అవకాశం ఇస్తే, మొదటగా మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ విషయం కూడా మీరు చదవలేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మీ ఆదేశాలు అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. వారు ఏదో చెపుతామని అంటున్నారు. మీకున్న విచక్షణాధికారాల ద్వారా, రెండు మాటలు చెప్పడానికి వారికి అవకాశం ఇస్తే తప్పు లేదు. మీరు చేసే నిర్ణయాలకు కట్టుబడి ఉంటాము. వారు ఏదో ప్రొటెస్ట్ చేస్తామని అంటున్నారు. చేయనీయండి.

Mr. Chairman: Every second they are breaking the rule, every second they are breaking the position, and they want to talk, they have been elected by the Graduates constituency.

Sri K.Dileep Kumar : you have directed me to go and sit and talk, you have to permit me.

శ్రీ పి. సుబ్బారెడ్డి : బి.ఎ.సి. నిర్ణయాలను అమలు చేయకపోతే ఎందుకండీ ? బి.ఏ.సి. సమావేశానికి టి.ఆర్.ఎస్. సభ్యులు హాజరుకాలేదా?

(అంతరాయం)

శ్రీ కె. దిలీప్‌కుమార్ : ప్రొటెస్ట్ తెలియజేయడానికి మాకు అవకాశం ఇవ్వండి. ప్రతిపక్ష నాయకులు, పువ్వాడ నాగేశ్వరరావు గారు కూడా చెప్పారు. క్వశ్చన్ అవర్ ని వాయిదా వేయమని చెపుతున్నాను. కావాలంటే సాయంత్రం పూట సెషన్ పెట్టండి. తెలంగాణా అంశం అత్యంత ప్రాధాన్యత కలది. గవర్నర్‌గారి ప్రసంగంలో తెలంగాణా అంశాన్ని చేర్చలేదు. క్వశ్చన్ అవర్‌ని వాయిదా వేసి మాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

Mr. Chairman : I am here to enforce the decision taken there I shall not go back from this, you come with an amendment to the Government address and I shall give you enough time.

(కాంగ్రేస్ పార్టీ వారు గులాబి కండువాలు కప్పుకొని ఆనాడు చెప్పారు. కాంగ్రేస్ పార్టీ తెలంగాణా ఇస్తుందా లేదా చెప్పండి అంటు టి.ఆర్.ఎస్. సభ్యులు నినాదాలు చేశారు.)

శ్రీ కె. బాపిరాజు : అధ్యక్షా, హౌజ్ ఆర్డర్‌లోలేదు.

Mr. Chairman : At this state I shall not allow your question hereafter who ever wasted the time their question shall not be allowed.

శ్రీ కె. దిలీప్ కుమార్ : అధ్యక్షా, మా ప్రొటెస్ట్ తెలియజేయడానికి అవకాశం ఇచ్చారు. హౌజ్ ప్రొసీడింగ్స్ డిస్టర్బ్ చేయాలన్నది మా అభిమతం కాదు. గవర్నర్ గారి ప్రసంగంలో తెలంగాణా అంశాన్ని ప్రస్తావించలేదు. తెలంగాణా ప్రజల మనోభావాలను అవమాన పరిచారు. దీని విషయమై మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దీనికి మీరు ఒప్పుకోలేదు. మీరు ఒప్పుకోనందుకు నిరసనగా మేము మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(టి.ఆర్.ఎస్. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీరు చదవలేదు.

మిస్టర్ ఛైర్మన్ : డిజ్ అలౌ చేశాను. ప్రశ్న నెం.1.

**నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు**

**ప్రజా ప్రతినిధుల అక్షరాస్యతాభివృద్ధి**

ప్రశ్న నెంబరు: **1(933)** శ్రీ గిడుగు రుద్రరాజు

గౌరవనీయులైన సర్వశిక్షా అభియాన్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) నిరక్షరాస్యులైన ప్రజా ప్రతినిధుల శిక్షణ కోసం, వయోజన విద్యా శాఖ ఒక పైలెట్ ప్రాజెక్టును చేపడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ?

సర్వ శిక్షా అభియాన్, వయోజన విద్య, ప్రజా గ్రంధాలయాలు, ఎస్ఐఇటి శాఖ మంత్రి

(శ్రీ ఎమ్.హనుమంతరావు)

అ) అవునండి.

ఆ) వయోజన విద్యాశాఖ సేకరించిన సమాచారం మేరకు రాష్ట్రంలో పంచాయతీరాజ్, మునిసిపాలిటీలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులలో సుమారు 73,238 మంది నిరక్షరాస్యులు ఉన్నారు. ప్రాధాన్యత ప్రాతిపదికపై నిరక్షరాస్యులైన ప్రజా ప్రతినిధులకు అక్షరాస్యత కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా ప్రేరక్స్, ఎంఎల్ఓ లకు ఆదేశాలను జారీ చేయడమయింది.

★★★

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారి స్ఫూర్తితో, 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు, ముఖ్యంగా మహిళలకు 1/3 రిజర్వేషన్ కల్పించడం జరిగింది. దీంట్లో భాగంగా, వారు స్థానిక సంస్థలకు ఎన్నికయ్యారు. వీరిలో చాలా మంది నిరక్షరాస్యులు ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కౌన్సిలర్స్‌గాని, వార్డుమెంబర్స్‌గానీ, జడ్.పి.టి.సి.లు గానీ, మండల ప్రెసిడెంట్స్‌గానీ ఇతర ప్రజా ప్రతినిధులు దాదాపు మూడు లక్షలకు పైగా ఉన్నారు. వీరిలో చాలా మంది నిరక్షరాస్యులు కావడం వల్ల కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే కరస్పాండెన్స్ గానీ, వారు తీసుకొన్న తీర్మానాల విషయంలో కానీ ఇబ్బందులకు గురౌతున్నారు. దీనికి సంబంధించి గౌరవ మంత్రిగారు ఏదైనా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, వీరికి ఓరియంటేషన్ ప్రోగ్రామ్ గానీ, లిట్రసీ ప్రోగ్రామ్ గాని నిర్వహిస్తారా? మీరు ఇప్పటికే నిర్వహిస్తుంటే వీరికి ఏమైనా సెంటర్స్ పెడతారా? దీనికి సంబంధించి ఏమైనా విధి విధానాలు ఉన్నాయా గౌరవ మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ ఎమ్. హనుమంత రావు: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొత్తం 2 లక్షల 69 వేల 697 ప్రజా సంఘాలున్నాయి. ఇందులో వివిధ పంచాయతీలు, మునిసిపాలిటీలు ఉన్నాయి. వయోజన శాఖ సేకరించిన సర్వే సమాచారం మేరకు 73,238 మంది నిరక్షరాస్యులున్నారు. అయితే , మహబూబ్ నగర్, విజయనగరం, కరీం నగర్ జిల్లాలలోని ఎస్‌సి, ఎస్‌టి మహిళా ప్రజా ప్రతినిధులను అక్షరాస్యతా కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. పైలట్ ప్రాజెక్టుకు ఒక నెల రోజుల నివాసీ క్యాంపు ఏర్పాటు చేయబోతున్నాము. ఒక్కొక్క క్యాంపుకు వసతి, భోజన సదుపాయాలు మరియు భోజన సమాగ్రి కొరకు ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుంది. ఈ నెల క్యాంపులో భారత ప్రభుత్వం బోధనా అంశం కార్యక్రమం ఉంటుంది. ఈ క్యాంపును వయోజన విద్యా శాఖ మరియు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమతా సొసైటీలు సంయుక్తంగా నిర్వహించడం జరుగుతుంది. వయోజన విద్యా శాఖ మరియు ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమతా సొసైటీల సిబ్బంది జిల్లాలలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి , అక్కడి మహిళా ప్రజా ప్రతినిధులను స్వయంగా కలుసుకుని వారిని క్యాంపుకు వచ్చి చదువును నేర్చుకునేందుకు సంసిద్ధులను చేస్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు అంటే తేది. 08032008 నాడు ఈ కార్యక్రమం ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, 11 వందల మంది ఎమ్‌ఎల్‌ఓలను మీరు ఇదే కార్యక్రమం కోసం అపాయింట్ చేయడం జరిగిందని చెప్పారు. , ఈ కార్యక్రమం కోసం గ్రామ సర్పంచ్‌లను, ప్రజా ప్రతినిధులను ఎడ్యుకేట్ చేయడం కోసం గ్రామాలలో ఈ 11 వందల పోస్టులు క్రియేట్ చేశారు. అవి ఏమీ పని చేయక పోవడం మూలంగా, వారికి తగు విధమైన పని లేకపోవడంతో వారు ఈ నాడు కేవలం పంచాయితీ రాజ్‌లోలలో ఉద్యోగులుగా మాత్రమే పని చేస్తున్నారు. అదే గతి దీనికి రాబోతున్నదా? లేక పోతే వారిని ఇంకే విధంగా ఉపయోగించుకోబోతున్నారు? మీరు స్కీములు పెడుతున్నారుగాని వాటిని ఇంప్లిమెంటు చేయడం లేదు. లిట్రసీ కమిషన్ అని గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ కమిషనులో నన్ను మెంబరుగా వేశారు. నేను ఇప్పటి వరకూ అందులో మెంబరుగా ఉన్నాను. ఆ కమిషను ఏ పనీ చేయలేదని కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీ ఎమ్. హనుమంత రావు :అధ్యక్షా, వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా నిరంతర విద్యా కేంద్రాలున్నాయి. రాష్ట్రంలో మొత్తంగా నిరంతర విద్యా కేంద్రాలు 21,653 కేంద్రాలున్నాయి. ఇవన్నీ కూడా అన్ని జిల్లాలలో పని చేస్తున్నాయి. నిరంతర విద్యా కేంద్రాలలో గ్ర ంథాలయంగా, రీడింగ్ రూం గా, అక్షరాస్యతా కేంద్రంగా నైపుణ్యాన్ని అభివృద్ధి పరచడానికి స్వల్పకాలిక శిక్షణను ఇచ్చే శిక్షణా కేంద్రంగా , వివిధ అభివృద్ధి కార్యక్రమాలను అందుబాటులో ఉంచే సమాచార కేంద్రంగా , సామాజిక కార్యక్రమాలను గురించి చర్చించుకునే చర్చా మండలిగా , అభివృద్ధి కార్యక్రమాల సమన్వయ కేంద్రంగా , సాంస్కృతిక కేంద్రంగా చేయడానికి, వీటన్నింటిలో ఎమ్‌ఎల్‌ఓలను అపాయింట్ చేసిన మాట వాస్తవం . ఈ రాష్ట్రంలో ఉన్న 32 లక్షల నిరక్షరాస్యుల సంఖ్య 12 లక్షలకు చేరిన మాట వాస్తవం . అందులో కొంత భాగం ఎమ్‌ఎల్‌ఓలు మండలానికి ఒకరున్నారు. ప్రేరకులు, అసిస్టెంటు ప్రేరకులు ప్రతి గ్రామానికి ఉన్నారు. అయితే, నిరంతర విద్యా కేంద్రాలన్నీ మొత్తం మీద పని చేస్తూనే

ఉన్నాయి. వాటి ప్రాముఖ్యత లోపలి లెవల్‌లో ఉండే మండలాన్ని గాని, పంచాయితీ రాజ్‌లో గాని పని చేస్తున్న వారి నైపుణ్యాన్ని ప్రజా ప్రతినిధులందరూ పెంచవలసిన అవసరం ఉంది. ఆ విధమైన చర్య లన్నీ కూడా జరుగుతున్నాయనే విషయాన్ని తమకు తెలియజేస్తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బా రెడ్డి : అధ్యక్షా, నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను. చాలామంది టీచర్సును అనేక మండలాల నుండి డెప్యుటేషన్ మీద తీసుకోవడం జరిగింది. మరి వారిని తిరిగి విద్యా శాఖ టీచర్సుగా పంపాలని జీవో విడుదల చేశారు. మరి జీవో విడుదల చేసిన తర్వాత , ఇప్పుడు వారిని తాత్కాలికంగా కొనసాగిస్తారా? లేకపోతే డెప్యుటేషన్ రద్దు చేసి వెనుకకు పంపిస్తారా? ఏమిచేయబోతున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.సుధాకర్ రెడ్డి : వారిని ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌లో పూర్తిగా ఎమ్ఎల్ఓలుగా ఉంచండి. వారు నిరంతరం అక్షరాస్యతా కార్యక్రమం చేస్తూ ఉంటారు.

శ్రీ సిహెచ్. వరప్రసాద్ : అధ్యక్షా, అది కాదండి. ఈ రోజు స్కూలు అసిస్టెంట్సు, సబ్జెక్టు టీచర్సు చాలా మంది ఇందులో ఉన్నారు. స్కూల్సులో చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి , వారిని అందరినీ రిటర్న్ పంపించే కార్యక్రమం విద్యా శాఖ ఆల్ రెడీ తీసుకుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి : : అధ్యక్షా, ఈ రోజు స్కూలు అసిస్టెంట్సు, సబ్జెక్టు టీచర్సు చాలా మంది ఇందులో ఉన్నారు. స్కూల్సులో చాలా ఇబ్బందిగా ఉంది కాబట్టి , వారిని అందరినీ రిటర్న్ పంపించే కార్యక్రమం విద్యా శాఖ ఆల్ రెడీ తీసుకుంది. మరి ఈ విషయంలో వారిని మీరు రిటర్న్ పంపిస్తారా? లేదా అలాగే ఉంచుతున్నారా? కంటిన్యూ చేస్తారా? తెలియ జేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ప్రత్యేకంగా మేము కోరేది ఒకటే, వయోజనులకు మహబూబ్ నగర్ జిల్లాలో అతి తక్కువ అక్షరాస్యతా శాతం ఉంది. అంతేగాకుండా, గట్టు మండలంలో కేవలం 14 శాతం మాత్రమే అక్షరాస్యులున్నారు. కాబట్టి , అక్షరాస్యత కొరకు మహబూబ్‌నగర్ జిల్లాకు అదనంగా వయోజన విద్యా కార్యక్రమాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారా? ఆ కార్యక్రామాలు చేస్తే ఆ వివరాలు మాకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు అన్ని ప్రశ్నలకూ ఒకేసారి సమాధానం ఇవ్వవచ్చునండీ. సార్, మీరు ప్రేరకులను, అసిస్టెంటు ప్రేరకులను నియమించామన్నారు. వారికి జీతం ఇచ్చేదే తక్కువ, అది కూడా సంవత్సరాని ఒకసారి కూడా ఇవ్వడం లేదు. అందువల్ల వారెవరూ పని చేయడం లేదు. మంత్రి గారు ఎప్పుడైనా ఒక నిరంతర కేంద్రాన్ని విజిట్ చేస్తే బాగుంటుంది. మేం విజిట్ చేశాము. ఎక్కడా కూడా ఏ కేంద్రం కూడా పని చేయడం లేదు. ఈ పనిలేని పనికి సబ్జెక్టు టీచర్సును ఉపయోగించుకునే బదులు, వారిని రిటర్న్ పంపించేస్తే బాగుంటుంది. అంతేగాకుండా, ఈ ప్రేరకులకు జీతం ఇవ్వడం లేదు. ఆ విధంగా జీతం ఇవ్వలేనప్పుడు ఆ స్కీం ఎందుకు పెట్టారు?

శ్రీ ఎమ్. హనుమంత రావు : అధ్యక్షా, ఎమ్ఎల్వో లను విద్యా శాఖా మంత్రి గారు మాకు హ్యాండోవర్ చేయమని అడగడం జరిగింది. అయితే, దాని మీద ఒక డెసిషన్ తీసుకోలేదు. ముఖ్యమంత్రి గారి వద్ద ఆ ఫైలు ఉంది. తర్వాత ఈ ప్రేరకులు, ఈ పని అన్నది 1997 నుంచి ప్రారంభించిన వయోజన విద్యా కార్యక్రమం . నిరంతర విద్యా కేంద్రాలలో. ఇవన్నీ గూడా పేపర్లకే పరిమితం కాకుండా పని చేయించుకోవడం అన్నది గ్రామ పంచాయితీల మీద కూడా బాధ్యత ఉంటుంది. ఎందుకంటే ఇది సామాజిక బాధ్యత. సామాజిక న్యాయం జరగాలంటే, ఒక్క ప్రభుత్వం, అధికారులమీదే ఆధారపడితే జరగదు. కారణం ప్రభుత్వాధికారులు చాలా తక్కువ మంది ఉన్నారు. ఎమ్ఎల్ఓ మండలానికి ఒకరు ఉంటారు. ప్రేరకులు ప్రతి గ్రామానికీ ఒకరు ఉంటారు. అయితే, ఈ కార్యక్రమాన్ని గ్రామాలలో అక్షరాస్యత లేనటువంటి గ్రామాలలోకి వెళ్లి అక్షరాస్యతను పాదుకొల్పాలని పెట్టినటువంటి కార్యక్రమం . కాబట్టి అందరూ కూడా బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టి ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

(ప్రతిపక్షాల నుంచి అభ్యంతరాలు)

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, వయోజన విద్యకు సంబంధించి గత ప్రభుత్వం నుంచి ఈ గవర్నమెంటు వరకూ ఎమ్ఎల్ఓలను మండలానికి ఒకరిని నియమించడం జరిగింది. ముఖ్యమైన సబ్జెక్ట్సులో వారి సర్వీసెస్ లేకపోవడం మూలంగా స్కూల్సులో ఇబ్బంది కలుగుతోంది. ముఖ్యమంత్రి గారిని కలసి వేసవి సెలవుల వరకూ వారిని అలాగే కంటిన్యూ చేయండి. తర్వాత మళ్లీ ఎపిపిఎస్సీ అపాయింట్మెంటు జరుగుతుంది. తర్వాత మీరు వారిని కంటిన్యూ చేస్తారా లేక ఏం చేస్తారన్నది మీరు నిర్ణయం తీసుకోండి. ఎమ్ఎల్ఓలు పని చేయడం లేదన్న మాట సరైంది కాదు. వారు పని చేయకపోతే జిల్లాలలో కలెక్టర్సు ఎలా బహుమతులు ఇస్తున్నారు? ఎలా సర్టిఫికెట్సు ఇస్తున్నారు? ఇదేమిటండీ? అసలు వయోజనులకు విద్య చెప్పేందుకు వారి అవసరం ఉందా లేదా అన్న దానిని మీరు నిర్ణయం చేయండి. ఖచ్చితంగా వారు పని చేస్తున్నారు. వాళ్లు పని చేయకపోవడం నిజం కాదు.

శ్రీ ఎమ్. హనుమంత రావు: అధ్యక్షా, ఇందులో టీచర్సు కౌన్సిలర్స్ ఉన్నారు. కౌన్సిలు సభ్యులు ఉన్నారు. నేను ఒక మీటింగు ఏర్పాటు చేస్తాను. తర్వాత, ఈ వయోజన విద్యా కార్యక్రమాలు, నిరంతర విద్యా కార్యక్రమాలు ఎలా నడవాలో , వారి సలహాల ప్రకారం మనం ఒక కార్యక్రమం తయారు చేసుకుందాము. వారి ఫీడ్ బ్యాక్ తీసుకుందాము. ఆ ఫీడ్ బ్యాక్ తీసుకుని ఏ విధంగా కార్యక్రమాలను నిర్వహించాలో, అందులో ఏమి మార్పులు చేయాలో చూద్దాము. మాకు మార్పులు చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను.

ఉ.10.30

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, సాధారణంగా అత్యంత అవసరమైన సమస్యపైనే ఈ ప్రశ్న వచ్చింది. మిత్రులు ఉప ప్రశ్న వేయడంలో, మేయిన్ ప్రశ్నకు సంబంధం లేకుండా, ప్రత్యేకంగా మహబూబ్ నగర్ జిల్లాలో గట్టు అనేటువంటి మండలంలో సంగతని అంటే ఏ మంత్రి దగ్గర సమాధానం వుండదు. అదే వేరే రకమైన ప్రశ్నలు పంపండి, డైరెక్ట్గా సమాధానం వస్తుంది. మనం విన్నాం రెండు వెర్షన్స్ వచ్చాయి ఇక్కడే. గ్రాడ్యుయేట్స్ నుండి మరియు మేధావులైన మంత్రులందరు మాట్లాడుతూ, రెండు అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఒకటి, వాళ్లు ఏమి పని చేయడం లేదని గట్టిగా

చెప్పారు. లేదు వాళ్లను అలా అనడం తప్పు అనేది మోహన్ రెడ్డిగారి వాదన. అందువల్ల నాకు తోచింది, హనుమంతురావుగారు ముందు చెప్పారు. నేను ఏమి అనుకున్నానంటే, ఒక ప్రశ్న మీద జవాబుగా వచ్చి తృప్తి కలిగించే సమస్య కాదు ఇది. చాలా ఇంపార్టెన్స్ ఉంది.

కాని, భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి కాబట్టి. వారు, ఎడ్యుకేషన్ మంత్రిగారు కూర్చొని ఒక డేటు ఫిక్స్ చేసుకొని. మేధావులైన మీతో, అలాగే ఇతర ప్రజాప్రతినిధులలో ఆసక్తి వున్న వాళ్లను పిలిచి, సమావేశం పెట్టుకొని థరోగా చర్చించి, పని చేయడం లేదనంటే ఎలా పని చేయించాలి. అసలు వీటి అవసరమే లేదనుకుంటే ఏమి చేయాలి? డెప్యుటేషన్ ఇచ్చారు, డెప్యుటేషన్ రద్దు చేయడం పెద్ద విషయం కాదు. ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలి? అందువల్ల థరోగా ఒక టేబుల్ దగ్గర కూర్చొని చర్చిస్తే, మేలైన ప్రయోజనం కలుగుతుందని నేను మనవిచేస్తున్నాను.

<u>తుంగభద్ర వెంట సమాంతర కాలువ</u>

ప్రశ్న నెం. 2 (1134) సర్వశ్రీ పల్లె రఘునాధ రెడ్డి, వెంకట శివారెడ్డి ముండ్ల

గౌరవ నీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః-

అ ) అనంతపూర్ జిల్లాలోని సాగుచేయదగు భూములకు సాగునీటి సౌకర్యాన్ని కల్పించేందుకు తుంగభద్ర డ్యామ్ నుండి సమాంతర కాలువను నిర్మించే ప్రతిపాదన ఏదైన ఉందాః

ఆ ) అయితే, ప్రస్తుతం ఆ ప్రతిపాదన ఏ దశలో వుందిః ఎప్పటిలోగా ప్రారంభిస్తారు?

<u>భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)</u>

అ) అవునండి. ఒక ప్రతిపాదన ఉంది.

ఆ) కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు అంగీకరిచనందున ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చడంలేదు.

శ్రీ పల్లె రఘునాధరెడ్డిః అధ్యక్షా, అనంతపురం జిల్లాకు బచావత్ అవార్డు ప్రకారం 32.5 టి.యం.సి నీరు కేటాయించబడింది. ప్రభుత్వం కూడా అదనముగా పి.ఎ.డి.ఆర్ డ్యామ్‌కి 10 టి.ఎమ్.సిలు కేటాయించింది. అనగా మొత్తంమీద 42.5 టి.ఎమ్.సి నీరు అనంతపురం జిల్లాకు న్యాయబధంగా అందవలసిన అవసరం వుంది. గత 10 ఏళ్లలో పరిశీలిస్తే ఏడాదికి 20 టి.ఎమ్.సి లేదా 22 టి.ఎమ్.సిలు మాత్రమే అనంతపురం జిల్లా రైతులు వాడుకొంటున్నారు. మరో 25

టి.ఎమ్.సిల నీటిని వాడుకోలేకపోతున్నారు. సమాంతర కాల ప్రతిపాదన కర్నాటక ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని మంత్రిగారు చెపుతున్నారు కాబట్టి. అనంతపురం జిల్లాకు జరిగిన నష్టాన్ని భర్తీ చేయించడానికి, రైతాంగానికి న్యాయం చేయడానికి, న్యాయంబద్ధంగా మాకు రావలసిన నీటిని తరలించడానికి ఈ ప్రభుత్వం తీసుకుంటున్న ఆల్టర్‌నేటీవ్ చర్యలేమిటి?

రెండవది, తుంగభద్ర డ్యామ్‌కు, సుంకేసులకు మధ్యలో 25 టి.యం.సిల నీటిని తుంగభద్రా జలాల నుంచి ఎత్తిపోతల పథకాలకు తరలించవచ్చని, ఇ అండ్ సి గారు ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన పంపారు. అది ఏ దశలో వుంది? మూడవది, తుంగభద్రా డ్యామ్ నుంచి ఎగువ కాలువ మరమ్మత్తులకు ఈ ప్రభుత్వమే రు.483 కోట్లతో అడ్మినిస్ట్రేటీవ్ శాంక్షన్ ఇచ్చింది. 105 కిలోమీటర్ నుండి 129వ కిలోమీటర్ వరకు ఇచ్చారు. 1వ కిలోమీటర్ నుండి 105వ కిలోమీటర్ వరకు ఇవ్వకపోతే ఉపయోగం ఉండదు కాబట్టి. వాటి ఆధునికీకరణకు ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

చివరి ప్రశ్న, లక్షలాది, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి. ఈ రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞం చేస్తున్నదని చెపుతున్నారు. ఈ జలయజ్ఞం పూర్తి ఐనప్పటికి కూడా, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా, అనంతపురం జిల్లాకు 33 శాతం కంటే తక్కువ cultivable land వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, హంద్రీ-నీవా సుజల స్రవంతి ద్వారా 40 టి.యం.సిలు వస్తుంది, ఇస్తామంటున్నారు. దానిని పెంచి, అనంతపురం జిల్లాకు న్యాయంచేసే ఆలోచన ఈ ప్రభుత్వం చేస్తుందా? తమరి ద్వారా ఈ నాలుగింటికి స్పష్టంగా సమాధాం చెప్పవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ప్రధాన ప్రశ్నలు రెండైతే, అనుబంధ ప్రశ్నలు నాలుగైయ్యాయి. వాస్తవాలను ముందుర పెట్టినాగాని జీర్ణించుకోలేక పోతే నేను ఏమిచేయాలి. ఎవరడిగినా అది వాస్తవమే కదా.

MR. CHAIRMAN: Please come to the reply.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః సమాంతర కాలువ నిర్మాణం గురించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కర్నాటక ప్రభుత్వంతో చేసిన విషయాలు. గతములో అనంతపురం జిల్లాను దృష్టిలో పెట్టుకొని, 1990లో మొదటిసారిగా కర్నాటక ప్రభుత్వాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం కోరింది. 1991 జనవరిలో కర్నాటక ప్రభుత్వం ఈ ప్రపోజల్స్‌ని, మేము ఒప్పుకోవడం లేదని సమాధానం చెప్పింది. ఆ తరువాత మళ్లీ 31-07-1990లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మళ్లీ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించినారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రతిపాదన చేశారు. ఇది 16.05.1991లో ఆ రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ రిజక్ట్ చేసింది. ఆ తరువాత, మూడవ సారి 11.12.1991లో ఈ రాష్ట్ర ఆనాటి ముఖ్యమంత్రి, ఆనాటి కర్నాటక ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా అనంతపురం జిల్లా యొక్క వాస్తవ పరిస్థితులను వివరిస్తూ, ఈ ప్రతిపాదనను అంగీకరించాల్సిందిగా, ఇది చాలా అత్యంత అవసరమని ఆనాటి ముఖ్యమంత్రి వ్రాసినారు. దానికి కూడా 06.02.1992లో ఈ ప్రతిపాదనను ఒప్పుకోవడం లేదని ఆరాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడు తెలియజేశారు.

కాని, తుంగభద్ర బోర్డు మీటింగ్‌లో కూడా ఈ ప్రతిపాదనలు రావడం, ఈ ప్రతిపాదనల మీద కర్నాటక ఒప్పుకోకపోవడం. ఇది గత చరిత్రైతే, తరువాత మళ్లీ 2001లో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ రాష్ట్రాన్ని కోరినప్పటికీ, ఈ ప్రతిపాదనల మీద సుముఖంగా లేమనే విషయాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ పరిస్థితులలో 2004లో ఈ విషయం మీద మరొకసారి కర్నాటక ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇవన్నీ కార్యక్రమాలు సఫలీకృతం కానందువల్లనే, ఈ అనంతపురం జిల్లాకు 10 టి.యం.సిల అదనపు నీటిని తుంగభద్ర నుండి తరలించే విధంగా ప్రత్యేకంగా అఖిలపక్ష సమావేశంలో నిర్ణయించిన మేరకు. ఈ ప్రభుత్వం కేటాయింపులు జరిపింది. ఇప్పుడు సమాంతర కాలువ ద్వారా వచ్చే అవకాశాలు, ఈ దశాబ్దంన్నర కాలంనుంచి చేసిన కృషి సఫలీకృతంకానందువలనే. గౌరవ ముఖ్యమంత్రి గారు, అనంతపురం జిల్లాకు 10 టి.యం.సిల నీటిని ఇచ్చే జి.వోను, ఈ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇది సమాంతర కాలువకు అనుబంధంగా, అది రాని పరిస్థితుల్లో, ఈ కృషి వైఫల్యం చెందిన నేపధ్యంలో, కర్నాటక ఒప్పుకోలేని పరిస్థితులలో మన రాష్ట్ర ప్రభుత్వం అదనముగా ఈ ప్రత్యామ్నాయ పద్ధతిని కొనిసాగించిందనే మాట ఇక్కడ స్పష్టంగా చెప్పుకోవలసిన అవసరం వుంది.

అయితే, రెండవ ప్రశ్న, తుంగభద్ర, సుంకేసుల రెండిటి మధ్య ఎత్తిపోతల ద్వారా ఇచ్చే ప్రతిపాదన అంటున్నారు. ఇక్కడ, ఒక్కవిషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మొన్న 2003-04లో ఏర్పాటుకాబడ్డ, క్రిష్ణా వాటర్ ట్రిబ్యునల్ ముందు, 30 ప్రతిపాదనలు విచారించడానికి సేకరించింది. అందులో ఈ సమాంతర కాలువ నిర్మాణం కూడా ఒక ప్రతిపాదన. ఈ రాష్ట్ర ప్రభుత్వ 30 అంశాలలో వచ్చే విధంగా కృషి చేసింది. 30 అంశాలలో ఒక అంశంగా ఉంది. ఇది క్రిష్ణా వాటర్ ట్రిబ్యునల్ ద్వారా సాధించుకోవడానికి ఒక అవకాశం. ఇది విచారణలో వుంది. ఇటువంటి పరిస్థితులలో, ఈ విషయం సబ్జుడీస్‌గా ఉంటుంది కాబట్టి. దీని మీద మరింత చర్చగాని, మరింత ఉపయోగ పడే ఏ కార్యక్రమాలు మనం చేయలేము. ట్రిబ్యునల్ ముందు ఉంది కాబట్టి, అది ట్రిబ్యునల్‌లో తేల్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని వివరిస్తున్నాను.

ఇకపోతే, ఆధునికీకరణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని. ఇది కేవలం ఆంధ్ర రాష్ట్ర పరిధిలోనే చేపడుతున్నారని. ఇది కర్నాటక ప్రాంతంలో చేయకుండా, ఇక్కడ చేస్తే అంత ఉపయోగపడదేమోననే, మాట కూడా తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కూడా ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి క్షణం నుంచి కూడా, కర్నాటక ప్రభుత్వంతో చర్చలు కొనసాగిస్తావుంది. ముఖ్యంగా 2005లో తుంగభద్ర బోర్డు మీటింగ్‌లో కూడా ఈ ప్రతిపాదన మన రాష్ట్ర ప్రభుత్వం తరపున పెట్టాము. అది 122వ బోర్డు మీటింగ్‌లో 12-11-2005లో కూడా కర్నాటక ఈ ప్రతిపాదనను పరిశీలిస్తుందని మాత్రమే చెప్పింది గాని, ప్రతిపాదనను ఏమాత్రం పరిశీలించలేదు. అదేవిధంగా, 187వ బోర్డు మీటింగ్‌లో కూడా దీని మీద డిటేయల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు చేద్దామనే మాట, మళ్లీ ఈ రాష్ట్ర ప్రభుత్వమే ప్రతిపాదించింది. దానికి, కర్నాటక ప్రభుత్వం అంతగా సహకరించలేదు. ఈ రిపోర్టు తయారుచేయడానికి కూడా వాళ్లు అంగీకరించలేదు.

ఉ. 10.40

అందుకే దాని మీద ఒత్తిడి తీసుకుపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా కర్ణాటక ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా ఆధునీకరించడం మిగిలిందని ఇటు ఆ రాష్ట్ర ప్రభుత్వం మీద కాని, కేంద్ర ప్రభుత్వం మీద కాని వత్తిడి చేస్తాము . అదే విధంగా నాల్గవ ప్రశ్న ఏదైతో వుందో హెచ్ఎన్ఎస్ హంద్రీనివాకు ఎక్కువ నీటిని కేయించాలని అంటున్నారు. ఇందులో హంద్రీనీవా సుజల స్రవంతికి ఇప్పటికే 40 టి.యం .సిల నీటిని కేటాయిస్తూ మొదటి దశ రెండవ దశలో భాగంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

ఇందులో భాగంగా సుమారు 3,45,000 ఎకరాలు అనంతపూర్ జిల్లాలో సాగునీటి అవసరాల కోసం సుమారు 23 టి. యం .సి ల నీటిని వినియోగించే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి, పనులు జరుగుతున్నాయి మరియు ఈ పనులు జరగడంతోపాటు 10 టి .యం . సి ల అదనపు జలాలు కూడా డైవర్టు చేయడం జరిగిందని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి:** అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు ముందు 32 టి.యం.సి లు మాకు రావాలి ముఖ్యమంత్రిగారు 10 టి .యం.సి లు అదనంగా ఇచ్చారని చెప్పారు . ఈ 42.5 టి.యం.సిని అనంతపురం జిల్లాకు తరలించే దానికి ప్రత్యామ్నాయం ఏమి ఆలోచన చేస్తున్నారు? సమాంతరకాలువ చెయ్యలేము అంటున్నారు, ప్రత్యామ్నాయ చర్యలు సూచించాలి . కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుంది, రాష్ట్రంలో ఉండేది, కర్నాటకలో ఉండింది.

**MR. CHAIRMAN ;** You are deviating from the subject. You put the last supplementary question.

**శ్రీ పొన్నాల లక్ష్మయ్య:** ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏమున్నాయి వత్తిడి ఎందుకు తీసుకురావడం లేదు అంటున్నారు ఇది చర్చించాల్సిన అవసరం ఉంది . నేనేమైనా మొదలు పెడితే మళ్లీ రాజకీయం అంటారు. కాబట్టి ఇప్పటికే మొట్ట మొదటిసారిగా 10 టి.యం .సి ల అదనపు జలాలను ఈ పరిస్థితులన్నీ దృష్టిలో ఉంచుకొని,అనంతపురం జిల్లాలోని కరువు పర్థితులు దృష్టిలో ఉంచుకొని అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లాగా గుర్తించి, కరువు జిల్లాగా గుర్తించి 10 టి.యం.సి అదనపు జలాలను కేటాయించిన విషయాన్ని మర్చి మూడు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం ఉందని ఇది వత్తిడి తెమ్మని మరి మనం రాలేదనడం కూడ వాస్తవం కాదు అధ్యక్షా, ఇది కూడా రాజకీయ కోణమే ఎందుకంటే ఇక్కడ మాట్లాడితే రేపు పేపర్లో వస్తుందని అందుకోసం అంటున్నారు తప్ప వాస్తవంగా ఈ సంవత్సరం, ఒకసారి లేదంటారు మరోసారి కొద్దిగా రావడంలేదు అంటారు .

<u>రిఫరల్ ఆసుపత్రులకు మార్గదర్శకాలు</u>

ప్రశ్న నెం . 3 (703) శ్రీ బి. కమలాకర్‌రావు

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రిగారు దయచేసి ఈంది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో రిఫరల్ ఆసుపత్రులుగా గుర్తింపు పొందిన (రాష్ట్రం లోపల, వెలుపల నెలకొనిన) ప్రైవేటు ఆసుపత్రుల వివరాలేమిటి?

ఆ) రిఫరల్ ఆసుపత్రుల హోదా పొందిన తయవాత అట్టి ఆసుపత్రులకు చెల్లించిన మొత్తం వివరాలేమిటి?

ఇ) ఆ ఆసుపత్రులపై, ప్రభుత్వం కొన్ని నిర్దిష్ట షరతులను విధించిందన్న విషయం వాస్తమేనా? అయితే ఆ వివరాలేమిటి?

ఈ) ఈ ఆసుపత్రులు అన్నీ, పొందుపరచిన నియమాలను పాటించకుండా అవినీతి కార్యకలాపాలకు పాల్పడుతున్నాయన్న విషయం కూడా వాస్తవమేనా?

ఉ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

<u>వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి((శ్రీమతి గల్లా అరుణ కుమారి)</u>

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోపల, వెలుపల గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల జాబితాను సభా సమక్షంలో వుంచడమయింది .

ఆ) లేదండీ . ప్రభుత్వం ద్వారా రిఫరల్ ఆసుపత్రులుగా గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రులకు నేరుగా ఎటువంటి మొత్తాన్ని చెల్లించలేదు. ఈ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, వారి సంబంధిత శాఖలు ఖరారు చేసిన ప్యాకేజి రేట్ల ప్రకారం చికిత్స వ్యయాన్ని రీఇంబర్స్‌మెంటు పొందుటకు అర్హులు. సదరు రీఇంబర్స్‌మెంటు కోసం ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ఖాతాను నిర్వహించడం లేదు .

ఇ) ప్రభుత్వం కొన్ని నియమ నిబంధనలను రూపొందించింది. వీటిని అవగాహన పత్రం (ఎంఒయు)లో వివరించడమయింది. ఎంఒయులోని వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది (అనుబంధము)

ఈ) లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

SRI B.KAMALAKER RAO : At the outset, I request the Minister to give me sufficient time because it is an important question . A meeting with the officials was held where so many issues were cropped up.

(ఇంటరప్షన్స్)

మిత్రులు తెలుగులో మాట్లాడాలంటున్నారు అధ్యక్షా మన MOUలో ప్రతియొక్క రిఫరల్ ఆసుపత్రి రెండు గ్రామాలను దత్తత తీసుకొని ఆరోగ్య సదుపాయం కల్పించాలని ఉంది అధ్యక్షా అది జరిగిందా? తెల్లకార్డు వారికి ఆయా రిఫరల్ ఆసుపత్రులలో 5 శాతం పడక గదులు కేటాయించి

వారికి ఉచితంగా చికిత్స ఇవ్వాలని ఉంది అది జరిగిందా అధ్యక్షా? నిమ్స్ కన్నా 10 శాతం తక్కువ ఫీజు తీసుకోవాలని ఉంది అధ్యక్షా అది జరిగిందా? సాంఘిక గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు అందించాలని ఉంది అధ్యక్షా. అయితే 2005 మార్చిలో 74 జి.ఒ లో గ్రామాలకు బదులుగా ఆరోగ్య కేంద్రాలు దత్తత తీసుకునే శక్తుల గురించి మిగతా శక్తులను అలాగే ఉంచాము అధ్యక్షా. If you want me to put the question it would be comfortable for me to speak in English.

MR.CHAIRMAN : Go ahead.

SRI B.KAMALAKER RAO : Thank you Sir. There are M.O.Us. In our discussion, number of issues have cropped up. Health Department is not in a position to comply with the conditions that were put. That is the answer we got in the meeting. This has to be taken care. Are the white card holders getting the treatment ? Or are they getting the treatment only on paper? Is there any mechanism to checkup? Are the tribal people aware that they are eligible for this facility? Whether the Department has taken care? Are the Tribals getting the treatment? A House Committee was constituted. So many questions were raised in that House Committee. Nothing was implemented. It needs lot of time for discussion, so that all the people may participate..

MR. CHAIRMAN : You have so many supplimentaries. The Minister has to answer all the questions. Is it possible.?

( Shri B.Mohana Reddy rose to speak)

Mr. Mohana Reddy, Yesterday you were there in the BAC You have decided to take up this subject also for discussion..

ఉ. 10.50.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ కమలాకర్ రావు గారితో చెప్పినట్లు last time ఒక meeting పెడతామని చెప్పాను. Meeting కూడా పెట్టడం జరిగింది . అందరికి కూడా letters వ్రాయడం జరిగింది అందరిని కూడా invite చేయడం జరిగింది.

శ్రీ సి.హెచ్. సీతారాములు: మాకు ఎవ్వరికి invitations రాలేదు. వాస్తవము చెప్పకుండా అవాస్తవాలు చెబుతే ఎట్లా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అడిగిన వారికి అందరికి కూడా invitations పంపడం జరిగింది. Floor leaders అందరికి కూడా పంపడం జరిగింది. అందులో కొంతమంది మీటింగ్‌కు వచ్చారు. కాకపోతే మరి కొంత మంది interest కూడా చూపలేదు, మళ్లీ కూడా మీటింగ్ పెడతాము.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు solution కూడా చెబుతున్నారు సీతారాములు గారూ.

శ్రీ దాచూరి రామిరెడ్డి : Invitations అందిన వాళ్లు వచ్చారు. వాస్తవాలు చెప్పకుండా అవాస్తవా

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అందరిని మీటింగ్‌కు call for చేస్తామని చెప్పి అవాస్తవం చెప్పవలసిన అవసరం మాకు లేదు అధ్యక్షా, ఎందుకంటే వాస్తవం తప్ప అవాస్తవం మాట్లాడే అలవాటు కూడా మాకు లేదు, అది అందరికి తెలిసిన విషయమే. మీటింగ్‌కు అందరిని పిలవడం జరిగింది. చాలా మంది మీటింగ్‌కు వచ్చారు. వారిలో శ్రీ కమలాకరరావు గారు, శ్రీ ఇంద్రసేనారెడ్డి గారు, సత్యనారాయణ రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు ఇంకా కొందరు సభ్యులతో ఆరోజు కొన్ని విషయాలు చర్చించడం జరిగింది. గౌరవ సభ్యులు శ్రీ కమలాకర్ రావు గారు ఏవైతే చెబుతున్నారో వాటి విషయమై కూడా అన్ని హస్పటల్స్‌కు షోకాజ్ నోటీసులు పంపించడం జరిగింది. కాని కొన్ని హస్పటల్స్ మటుకు డబ్బులు తీసుకున్నట్లుగా తెలియజేయడం జరిగింది. అదే విధంగా మరి కొన్ని హస్పటల్స్‌లో ఈ 5% ఏదైతే వుందో అది కూడా మేము చేస్తున్నాము. తరువాత రెండు నెలలకు ఒకసారి గ్రామాలకు వెళ్లి camps ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా గిరిజన హాస్టల్స్‌లోనేమి, యస్.సి., యస్.టి . హాస్టల్స్‌లో నైతే నేమి విద్యార్థులకు ఉచితముగా treatment ఇస్తున్నామని చెప్పారు. ఇంకా కొన్ని హస్పటల్స్ నుండి సమాధానం రాలేదు. వాటిపై కూడా డి.యం.ఇ. లెవెల్‌లో ఒక కమిటిని వేశాము. వారు కూడా తొందరలోనే వారి willingness ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా అందరిని ఒక తేదిని ఇవ్వమనండి . నేను యిచ్చిన dates వారికి కుదరడం లేదు. ప్రస్తుతం అసెంబ్లీ సెషన్స్ నడుస్తున్నాయి కాబట్టి వారినే dates ఇవ్వమనండి, అందరిని రమ్మనండి. అందరం కలిసి కూర్చోని meeting పెట్టుకున్నాము. అన్ని విషయాలు చర్చిద్దాము. కాని ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత ఈ వైద్య రంగంలో మటుకు చాలా రకాలుగా ఎన్నో విషయాలలో ఎన్నో రకాలుగా అభివృద్ధికి చేయితనిచ్చి ఎన్నో విధాలుగా అన్ని హస్పిటల్స్‌లో కూడా పేద ప్రజలకు వైద్యం జరగాలనే ఉద్ధేశముతో ఎన్నో ప్రోగ్రాములు పెట్టి చేయడం జరిగింది. దానిలో ఏవిధమైనటువంటి పొరపాట్లు జరగడం లేదు. కాకపోతే కొన్ని విషయాలల్లో గౌరవ సభ్యులు చెప్పినట్లు కొన్ని పొరపాట్లు జరిగినా గాని డి .యం .ఇ. లెవెల్‌లో ఒక కమిటీని వేశాము. వారు త్వరలోనే హస్పిటల్స్ కు వెళ్లి checkup చేయడం జరుగుతుంది.

శ్రీ బి.చెంగలరాయుడు: అధ్యక్షా, investigation charges referral hospitals వసూలు చేయకుడదు ! కాని తిరుపతి సిమ్స్ హస్పిటల్‌లో ఈ ఆరోగ్య శ్రీ క్రింద ఎవ్వరైతే identify అవుతున్నారో వారు వెళితే investigation charges, referral hospitals వసూలు చేయకూడదు కాని వసూలు చేస్తున్నాయి. ఇది నగ్న సత్యం.

డా. మసాల పద్మజ : ధన్య వాదాలు అధ్యక్షా, హస్పిటల్స్‌లో ఇప్పుడు ఏఏ టెస్టుకు ఎంత అని చూపే ఫీజు బోర్డు (డిస్‌ప్లే బోర్డ్సు) ప్రస్తుతం ఎక్కడ కనబడడం లేదు. మరి ఇలాంటి బోర్డ్సు ఎన్ని హస్పిటల్స్‌లో వున్నాయి. నేను చాలా హస్పిటల్స్ తిరిగాను. నాకు ఎక్కడా కనబడలేదు. మంత్రి

గారి ఆదేశాలు ఎక్కడా అమలు కావడంలేదు మరి ఇలాంటి హాస్పిటల్స్ పై ఎలాంటి చర్య తీసుకుంటున్నారు? ఇంకా ఏఏ ఆపరేషన్‌కు, ఏఏ టెస్టుకు ఏంత రేటు అనేది ఇప్పుడు వారి ఇష్టమొచ్చినట్లుగా వారు వేస్తున్నారు. ఇక్కడ ఏమైనా standard rates వున్నాయా? మరి ఇలాంటి ప్రతిపాదన పెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి వుందా అనేది నేను అడుగుతున్నాను అలాగే రెఫరల్ హాస్పిటల్స్‌కు 40% లాభం వున్నట్లు సమాచారం వుంది వారి లాభాల్లో కొంత తగ్గించుకొని ఏమైన post operative treatment కు కేటాయించే ప్రతిపాధన ఏదైనా వున్నదా, మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులని కోరుతున్నాను.

(Interruptions)

మిస్టర్ ఛైర్మన్:సుబ్బారెడ్డి గారు మినిస్టర్ గారు మిటింగ్ పెడతామని అన్నారు కదా ! ఇంకెందుకు మళ్లీ చర్చ ?

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు:- అధ్యక్షా, last time సభలో గౌరవ మంత్రి గారికి మీ ద్వారా ఒక విన్నపము చేశాము మొదటిది రూ. 25,000/- లు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ఉద్యోగస్థులకు, ఉపాధ్యాయులకు కూడ మెడికల్ రీఎంబర్స్‌మెంటుకు కూడా ఆ రేటు పెంచకపోవడం వల్ల ఎక్కువ ఫైల్సు హైదరాబాద్‌లో పెండింగ్ వుండడం వల్ల కష్టం వచ్చినప్పుడు కాకుండా సంవత్సరం తరువాత అది వచ్చే అవకాశం వుంది. దానివల్ల మార్పుచేయమని, రూ . 25,000/- లను లక్ష రూపాయలకు పెంచమని మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాము. దానిపై మేడమ్ గారిని తరువాత తెలియజేయాలని కోరుతున్నాను. రెండవది ఆరోగ్య శ్రీ పథకం తెల్ల కార్డు వారికి చక్కగా ఉపయోగపడుతుంది . మంచి పథకం . అదే విధంగా మధ్యతరగతి ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులకు కూడా చాలమంది వున్నారమ్మా. వారికి కూడా ఎంప్లాయ్‌మెంటు కార్డు ద్వారా ఆ పథకము ఉపయోగపడుతుందేమో పరిశీలించమని కోరుతున్నాము.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ ఛైర్మన్ : సీతారాములు గారు కూర్చోండి. ఇక్కడే supplementary, meeting అవసరం లేదా మికూ?

శ్రీ పి. సుబ్బారెడ్డి: మార్చి 2005లో 74 G.O. వచ్చింది. మార్చి 2007లో 105 G.O. వచ్చింది.ఈ రెండింటి మధ్యన out of State లో treatment చేయించుకున్నవారికి మెడికల్ రీ ఎంబర్స్‌మెంటు సౌకర్యం కల్పించలేదని గౌరవ ముఖ్యమంత్రి గారికి ఇస్తే, అది సెక్రటరీ గారికి ఇచ్చి కూడా నాకు information కూడా ఇచ్చారు. దానిపై ఎలాంటి చర్య చేపట్టలేదు. దాని మీదా ఏమైనా చర్య తీసుకున్నారా అని అడుగుతున్నా.

MR.CHAIRMAN ;. It is already 11.00 am. Question Hour is over. I will stop with this supplementary.

SRI B. KAMALAKER RAO ; I request the Hon'ble Minister to fix a meeting at an early date and also to circulate the proceedings of the last meeting to all the members so that they can actively participate in the meeting.

శ్రీ సి . హెచ్ .సీతారాములు: Sir, ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించి చాలా హాస్పిటల్స్‌కు సంబంధించిన list లు ఇచ్చారు. నా విజ్ఞప్తి ఎందంటే, జిల్లా కేంద్ర ఆసుపత్రులకు, ఏరియా ఆసుపత్రులకు కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని వర్తింపజేసే ఆలోచన ఏమైనా వున్నదా! అట్లా ఆలోచిస్తే గ్రామములో వుండే పేదలందరూ ఆ సౌకర్యాన్ని కల్పించుకునేందుకు అవకాశం వుంది. ఆ హాస్పిటల్ కూడా అభివృద్ధి కావడానికి కూడా అవకాశం వుంది. ఈ విషయములో మంత్రి గారు సమాధానము చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఛైర్మన్ గారు ఇక్కడ ఒక విషయము, గతములో నేను ఒక మిటింగ్‌కు హాజరైనాను మేడమ్ ఆహ్వానిస్తే, అధికారులు కూడా వచ్చారు. చిన్న సలహా ఇచ్చాను. మేడమ్ తన సమాధానంలో పది లక్షల మంది ఉద్యోగులు మెడికల్ రీఎంబర్స్‌మెంటు కొరకు రెఫరల్ హాస్పిటల్స్‌కు వస్తారని చెప్పి mention చేసింది. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలు అందజేస్తుంది కానీ సకాలములో రాకపోవడం వలన చాలా యిబ్బంది ఏర్పడుతుంది. నాలుగు లక్షల మంది టీచర్లకు అదేందో దురదృష్టం కాని చాలా మందికి ఆపరేషన్లు అవుతున్నవి. రోగాలకు గురవుతున్నారు. మెడికల్ బిల్స్ మటుకు continuous process అవుతున్నవి. School Edcation Director నుండి రాష్ట్ర ప్రభుత్వానికి అక్కడ మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టరు వారికి 100 మెడికల్ బిల్లులు వస్తే, 70 బిల్లులు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండే వస్తున్నాయనే విషయము వాస్తవము. కాబట్టి నేను ఏమి సలహా ఇచ్చానంటే టీచర్స్ స్కూల్స్ వదిలేసి పైరవీల కొరకు తిరగడం అవన్ని ఇబ్బందులు అవుతున్నవి. అక్కడికి వెళ్లి అసిస్టెంటు డైరెక్టరు గారిని స్కూల్ ఎడ్యుకేషన్ తరఫున పెట్టండి, ఆరు నెలలకొకసారి మార్పు చేయండి. టకటక బిల్లులు అక్కడే పరిష్కరింపబడతాయి. చాలా easy అవుతుందని నేను సలహా ఇచ్చాను. తమరి ద్వారా త్వరగా ఇప్పటికి ఆపరెషన్లు చేయించుకుని పేమెంటు చేశారు కాబట్టి త్వరగా సమస్య పరిష్కరించమని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మంత్రిగారు దీని గురించే meeting date ఫిక్స్ చేస్తే, మళ్లీ ఆ విషయమే మాట్లాడుతున్నారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి: వాళ్లే date fix చేసినారు. మాట్లాడినా, కాని no action has been taken. కనుక మీ ద్వారా ఏమైనా చర్య తీసుకుంటారని మా ఆశ సార్.

ఉ. 11.00

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, బి.సి.వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ కనీసం వెయ్యి స్కూల్సు ఉన్నాయి. ఆ ప్రిన్సిపల్సు అందరికీ తెలియజేయవలసిన అవసరం ఉంది. ఆ స్టూడెంట్సు చాలా బాధ పడుతున్నారు. కాబట్టి హౌస్ కమిటీ వేస్తే వాస్తవ విషయాలు తెలుస్తాయని నా మనవి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, నేను ముందే చెప్పడం జరిగింది. డిఎంఇ లెవెల్లో ఒక కమిటీని వేశాము. వాళ్లు వెళ్లి అందరినీ పరిశీలించడం జరుగుతుంది. ఆరోగ్యశ్రీ గురించి సభ్యులు అడిగేరు. ఏరియా హాస్పిటల్సులో చికిత్స చేయడానికి మాకేం అభ్యంతరం లేదు. అయితే అక్కడ

హార్ట్ ఆపరేషన్సు చేయడానికి, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషను చేయడానికి కావలసిన సౌకర్యాలు లేవు కాబట్టి, పేషంట్సుకి ఎక్కడైతే ఆ సౌకర్యం ఉందో అక్కడకు తరలించి వైద్యం చేయించడం జరుగుతోంది అధ్యక్షా. ఇన్ని సంవత్సరాలలో కానిది, ఈ మూడు సంవత్సరాలలో కల్పించాము. ఒక్కసారే స్వర్గం కావాలంటే కాదు. అంచెలంచెలుగా జరుగుతున్నాయి. పేషెంటు ముఖ్యం. ఏరియా హాస్పిటల్ డెవ లప్ చేసి అప్పుడు వైద్యం చేయాలంటే ఈలోగా 3-4 సంవత్సరాలు పేషెంటు బ్రతుకుతాడనే నమ్మకం లేదు. ఈ ఆరోగ్యశ్రీలో పేషెంటు బ్రతకాలన్నదే ముఖ్యోద్దేశం. ఏ పేదవాడూ కూడా డబ్బు లేని కార ణంగా చనిపోకూడదన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం. అందుకనే పేషంటును ప్రైవేటు హాస్పిటల్‌కు గాని, ఎక్కడ ఆ వైద్యం దొరుకుతుందో అక్కడకు గాని తీసుకువెళ్లి వైద్యం చేయిస్తున్నాం అధ్యక్షా. ఇవన్నీ డెవలప్‌మెంటు కార్యక్రమాల్లో భాగం. పేషంటును అంతవరకూ నిరీక్షింపచేసే పరిస్థితి ఉండదు.

మోహనరెడ్డి గారు చెప్పారు, వాటిని సరి చేస్తున్నాము. ఇంతకు ముందే చెప్పాను, డిఎంఇ లెవెల్లో కమిటీ వేశాము. అలాగే కమలాకరరావు గారు, ఇతర టీచర్స్ అసోసియేషను నుంచి అడిగేరు, మెడికల్ బిల్సు రీయింబర్సుమెంటు కోసం క్వశ్చను వేశారు. ఇది అందరకూ తెలిసిన విషయమే. జిల్లా లెవెల్లో స్క్రూటినీ జరుగుతోంది. రూ.25 వేల వరకూ ఉంది. దానిని పెంచమని అడుగుతు న్నారు. పరిశీలిస్తున్నాము. మొన్ననే మాట్లాడేము. ఎంతవరకూ వీలైతే అంతవరకు చేస్తాము. జిల్లా లలో ఉన్న రూ. 25 వేల వరకూ బిల్స్‌కు మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటులో స్క్రూటినీ జరుగు తోంది. అక్కడ 3 వారాలు తీసుకుంటుంది. ఇక్కడ 3 నుంచి 4 వారాలు తీసుకుంటుంది. రెండు నెలల్లో బిల్సు చెల్లించడం జరుగుతుంది. ఎవరైనా డబ్బు కట్టలేని పరిస్థితి ఉంటే, ఆసుపత్రికి లెటర్ ఆఫ్ రైట్ ఇస్తే దాని మీద వాళ్లు ఎంతవరకు చేసుకోగలరో చేసి, బిల్సు తీసుకువచ్చి ఇస్తే కట్టడం జరుగు తుంది. మిగతా అన్ని విషయాలూ పరిశీలించడం జరుగుతుంది. అన్నీ చేయాలనే ఉంటుంది. మరి కొన్ని త్వరగా జరుగుతూ వుంటాయి. కొన్ని లేటుగా జరుగుతూ వుంటాయి.

గౌరవ సభ్యులు చెంగలరాయుడు గారు కూడా అడిగేరు స్విమ్సు గురించి. అది వాస్తవం. కొన్ని ఇన్వెస్టిగేషన్సుకి డబ్బులు అడుగుతున్నారని మా దృష్టికి కూడా రావడం జరిగింది. నేను కూడా డైరెక్టుగా వెళ్లి విచారించడం జరిగింది. ఇక మీదట ఆ విధంగా తీసుకోవడం జరగదని మనవి చేస్తు న్నాను.

అధ్యక్షా, గవర్నమెంటు గాని, ముఖ్యమంత్రి గారు గాని హాస్పిటల్సులో ఏదైనా ఒక మంచి కార్యక్రమం ఇంప్లిమెంటేషను చేసేటప్పుడు, అది ఏ విధంగా జరుగుతున్నదనేది మేము కూడా వీలై నంత వరకూ చూసుకుంటున్నాము. ఇవి చాలా చోట్ల జరుగుతున్నాయి. ఎక్కడైనా సరే ఇటువంటివి జరుగుతున్నాయంటే, సాక్ష్యాధారాలతో తీసుకువస్తే, చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : ఒక హౌస్ కమిటీని వేయండి.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : హౌస్ కమిటీ ఎందుకు అధ్యక్షా? అందరం ఉన్నాం. కలిసి చేసుకోవాలి. ప్రజాప్రతినిధులందరికీ దీని మీద బాధ్యత ఉంది. ఎవరైనా సాక్ష్యాధారాలతో తీసుకువస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. సుబ్బారెడ్డి : సిఎం గారు లెటరిచ్చారు. జీవో మీద స్పష్టత ఉందా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ఆ ఫైలు వచ్చేక తప్పకుండా పరిశీలించి సమాధానం పంపిస్తాము. గౌరవ సభ్యురాలు కూడా అడిగేరు డిస్ప్లే పెట్టారా లేదా అని. చాలా మంది సభ్యులు చాలా ప్రశ్నలు అడిగేరు. మరి గుర్తున్నంత వరకూ చెప్పాను. డిస్ప్లే గురించి అన్ని హాస్పిటల్సు కు రాయడం జరిగింది. కొన్ని హాస్పిటల్సుకు సౌకర్యాలు తక్కువ ఉంటాయి. కొన్ని చోట్ల ఎక్కువ ఉంటాయి. వారి వారి సౌకర్యాలను బట్టి ఏ ఆపరేషనుకు ఎంత ఖర్చు అవుతుందనేది డిస్ప్లే పెట్టమని చెప్పడం జరిగింది. పెడతామని వాళ్లు చెప్పడం జరిగింది. మిగతా వారి విషయంలో డిఎంఇ కమిటీ ఉంది. త్వరలోనే అంటే ఒక నెల లోపులోనే పెట్టడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. సీతారాములు : హౌస్ కమిటీ వేయండి. చాలా చర్చించాల్సినవి ఉన్నాయి.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఛైర్మన్ సార్. లాస్ట్ టైం ఫ్లోర్ లీడర్సుతో మీటింగు పెడతామని అన్నారు. కొంతమందికి అందేయి, కొంతమందికి అందలేదు. సరే వదిలెయ్యండి. చాలా విషయాలు చర్చించబడతాయి. సభ్యులకు వేరే అభిప్రాయాలున్నాయి. మెడికల్ డైరెక్టర్ లెవెల్లో కమిటీ ఉంది, ఏం అడిగినా ఆ కమిటీ చూసుకుంటుందని, పరిశీలిస్తుందని అంటున్నారు. హౌస్ కమిటీ కావాలని పదే పదే అడుగుతున్నాం. వారే చెబుతున్నారు. అన్ని చోట్లా ఆపరేషన్సు చేస్తున్నారని. నాకు తెలిసి చాలా చోట్ల హార్ట్ ఆపరేషన్సు చేయడం లేదు. మిగతా ఆపరేషన్సు జరుగుతున్నాయి వేరే వేరే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్సులో. ఉన్నవి లేనివి కూడా ఉన్నాయి. డిస్ప్లే చేయడం లేదు. కొందరు బోగస్ హాస్పిటల్సు నడిపేవారున్నారు. ఉంటే పరిశీలన చేయడానికి అభ్యంతరం ఏమిటండీ? హౌస్ కమిటీ వేయడం ద్వారా మరింత సమాచారం సేకరించడానికి అవకాశం ఉంటుంది. మీ ద్వారా మినిస్టరు గారిని రిక్వెస్టు చేస్తున్నాను. ఇదేదో గవర్నమెంటు మీద పాస్ చేసినట్లు కాదు. ఫ్యాక్ట్స్ ఫైండింగ్ సభ్యుల ద్వారా తెలుసుకోవచ్చును. నేను కూడా అపీల్ చేస్తున్నాను, హౌస్ కమిటీ వేయమని.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, సభ్యులందరూ దీనిలో పార్టిసిపేట్ చేస్తున్నారు. హౌస్ కమిటీకి బదులు సభ్యులందరూ కలిసి మీటింగు పెడతానని చెబుతున్నాను. వారిచ్చే సూచనలతో అన్నీ పరిశీలిస్తానని చెబుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దీని మీద చాలా మంది సభ్యులకు ఆసక్తి ఉంది. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి గట్టి శ్రద్ధ ఉంది. ఇది ఒక వినూత్నమైన కార్యక్రమం. గతంలో మన రాష్ట్రంలో గాని, వేరే మరో రాష్ట్రంలో గాని ఈనాటి వరకూ లేదు. సిన్సియర్‌గా ప్రారంభమైనపుడు కొన్ని కొన్ని సర్దుబాట్లు కావాలి. నేను ప్రారంభంలోనే చెప్పాను. ఈ ఆరోగ్యశ్రీ కొత్తగా పెడుతున్నది, అడుగుఅడుగు

వేస్తున్నపుడు ఏమైనా సలహాలుంటే సర్దుకుందామని. ఉదాహరణకి ఛార్జెస్‌కి సంబంధించి, బోర్డులు పెట్టలేదని అన్నారు. అధ్యక్షా, 2002లో ప్రైవేటు హాస్పిటల్సుపై రెగ్యులేషను అంటే, మా మీద కంట్రోలా అంటారు. అది కాదు. ఒక రకమైన రెగ్యులేషన్. అసలీ రాష్ట్రంలో ఎన్ని హాస్పిటల్సు ఉన్నాయి? హాస్పిటల్ అనే పదానికి ఏమి అర్థం ఉంది? ఒక కారు షెడ్డులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పెట్టిన సందర్భాలున్నాయి.

ఉ.11.10

వీటన్నిటిని రెగ్యులేట్ చేయడానికి 2002వ సంవత్సరంలో యాక్ట్ పాస్ అయింది. కానీ దానికి అనుబంధంగా నిబంధనలు ఫ్రేమ్ కాలేదు. ప్రతిపక్ష నాయకులందరితో మాట్లాడాను. వారి సలహాలను తీసుకొని రూల్స్ ఫ్రేమ్ చేస్తున్నాము. అన్ని హాస్పిటల్స్‌లో ఒకే రేటు పెట్టడానికి లేదు. ఉదాహరణకు అపోలో ఆసుపత్రి ఉంది. అక్కడ ఉన్న ఇక్విప్‌మెంట్ వేరు. జనరల్ ఆసుపత్రి ఉంది. దానికి సంబంధించిన రేట్లు వేరు. పేషంట్స్ ప్రతి ఒక్కరూ కోరుకొనేదేమంటే నేను అపోలో ఆసుపత్రికే వెళతాను అంటాడు. ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ప్రజలకు సంబంధించిన ఆరోగ్య కార్యక్రమం చేసినా ఇంకా కొన్ని సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. హౌజ్ కమిటి నియామకం గురించి మీరు పట్టు పడుతున్నారు. అది హౌజ్ కమిటి ద్వారా అయ్యేది కాదు. మీరు సలహాలు ఇవ్వండి. మీ సలహాలను మేము తీసుకొంటాము. మన రాష్ట్రంలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని చూసి, గుజరాత్ ప్రభుత్వం మెచ్చుకొని, వారి రాష్ట్రంలో కూడా ఇటువంటి కార్యక్రమాన్నే అమలు చేస్తామని అంటున్నారు. కేంద్ర మెడికల్ అండ్ హెల్త్ శాఖా మంత్రి శ్రీ అంబుమణి రామ్‌దాస్ గారు ఈ స్కీమ్ విషయమై ఆసక్తి చూపించారు. దీన్ని దేశమంతటా అమలు చేస్తామన్నారు. మీరు అమలు చేస్తే మాకు సంతోషమే, కానీ మాకు దీంట్లో కొంత పర్సంటేజీ ఎక్స్‌పెండీచర్ మీట్ చేయాలని మేము అడిగితే, నవ్వి అది కాదు దేశం మొత్తం మీద ఆలోచిస్తామని అన్నారు. ఆ ఆలోచన తరవాత చేద్దురు కానీ, మాకు సహాయం చేయండని కోరుతున్నాము. గవర్నమెంట్ ఇంటెన్షన్ మీరు అర్థం చేసుకొండి. ప్రజలకు మెరుగైన ఆరోగ్యం ఇవ్వాలన్నదే మా ఉద్దేశ్యం. వీరు ఇతర అసుపత్రులకు వెళుతున్నారు. ఉదాహరణకు కర్నాటక బార్డర్‌లో ఉన్న టౌన్స్, విలేజస్ ఉంటే వారు చిరకాలంగా అక్కడే ఉంటున్నారు కాబట్టి, అక్కడ మీట్ అవుతున్నాము. కానీ, అలా కాకుండా నేను విజయవాడ, గుంటూరు నుండి కర్నాటక ఆసుపత్రిలో వెళితే ఆ రీజియన్ తెలుసుకోవాలి. ఆ హాస్పటల్ బిల్ ఇస్తే పేమెంట్ చేయడానికి కొంత సమయం పడుతుంది. Scrutiny చేయాలి. రీజనింగ్ తెలుసుకోవాలి. రీఇంబర్స్‌మెంట్‌లో కొంత డిలే అవుతోంది అంటున్నారు. నేను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ తరఫున మనవి చేస్తున్నాను. రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో ఫైల్ నా దగ్గరకు వస్తే, నేను ఊళ్లో ఉంటే 24 గంటల కంటే ఎక్కువగా ఉండదు. వెంటనే క్లియర్ చేసి పంపిస్తున్నాను. మెడికల్ అండ్ హెల్త్ శాఖ ఆలోచిస్తోంది. సిస్టమ్‌లో కొన్ని లొసుగులు ఉన్నాయి. ఆ లొసుగులు ఉపయోగించుకొని రాష్ట్రానికి నష్టం కలుగకుండా చూసుకోడానికి ప్రయత్నం చేస్తాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : హౌజ్ కమిటి వేస్తే అది క్షుణ్ణంగా పరిశీలించడానికి వీలు ఉంటుంది. స్కీమ్ మరింత పరిపుష్టం కావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి మీరు హౌజ్ కమిటి వేయండి.

MR.CHAIRMAN: Minister had already given an assurance. What more do you want on this?

శ్రీ కె. రోశయ్య : సీతారాములుగారు మీరు దయచేసి వినండి. హౌజ్ కమిటి, హౌజ్ కమిటి అంటున్నారు. హౌజ్ కమిటిలో ఉన్న పెద్దల సలహాలు తీసుకోడానికి మేము వ్యతిరేకం కాదు. ఈ కార్యక్రమాన్ని ఇప్పుడే ప్రారంభించాము. ప్రారభించినప్పుడు చిన్న చిన్న పొరపాట్లు వస్తాయి. వాటిని సర్దుకొని మెరుగుపరుస్తామంటే, హౌజ్ కమిటి ద్వారానే తేల్తాయని అనుకొంటే, మీరు కానీ, నాగేశ్వరరావు గారు గానీ, ఎవరు చెప్పినా చిన్న చిన్న లోపాలు ఉన్నాయని చెప్పారు. స్విమ్స్‌లో ఛార్జీలు వసూలు చేస్తున్నారని చెప్పారు. నిజమే. కానీ మనం కొన్ని categories of diseases కి మాత్రమే ఈ సదుపాయం కల్పించాము. Not for all. కొంత మంది ఏమి చేస్తున్నారంటే . గవర్నమెంట్ ఆసుపత్రుల్లో ఎటువంటి డయాగ్నొసిస్ కైనా వెళితే ఛార్జీ చేయరాదు. కానీ అపోలోకి వెళితే ఈ స్కీమ్ క్రిందకు రాదు. వారు ఈ డిసీజెస్‌కి ఈ స్కీమ్ వర్తించదని ఛార్జీలు కట్టమని అంటున్నారు. ఇవన్నీ ప్రాథమికంగా ఉన్నాయి. గవర్నమెంట్, ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో చాలా డీటేల్డ్‌గా రెవ్యూ చేస్తున్నారు. Let them proceed with that review. ఇంకేమైనా ఉంటే సలహాలు చెప్పండి.

MR. CHAIRMAN : I am going to Q.No.8 Higher Education.

<u>GOVERNMENT JUNIOR COLLEGE, RAYAVARAM, EAST GODAVARI DISTRICT.</u>

Question NO. 8 (756) Sri Nallamilli Sesha Reddy,

Will the Minsiter for Higher Education be pleased to State :

a) Whether it is a fact that there is a proposal to close-down the Government Junior College, Rayavaram in East Godvari District and

b) If so, the reasons therefor ?

<u>MINISTER FOR HIGHER EDUCATION (SRI D.SRINIVAS)</u>

a) No Sir,

b) Does not arise.

శ్రీ ఎన్. శేషారెడ్డి : అధ్యక్షా, 2002వ సంవత్సరంలో సుమారు 20 లక్షల రూపాయలతో మంచి కాలేజీ బిల్డింగ్ కట్టడం జరిగింది. సిబ్బంది ఉన్నారు. అక్కడ ఉన్న విద్యార్థుల స్ట్రెంథ్215

మాత్రమే.. దీనికి మూడు కారణాలు ఉన్నాయి. మనం ఖర్చు చేసిన సొమ్ము ఫలవంతం కావాలి. మనం లేట్ అడ్మిషన్స్ చేస్తున్నాము. రిక్రూట్‌మెంట్ లేదు. కాంట్రాక్ట్ వారికి 9 నెలలే జీతాలు ఇస్తున్నాము. ఈ మూడు మనం రెక్టిఫై చేసేటట్లైతే మనం ఖర్చు చేసే ఖర్చు ఫలవంతంగా ఉంటుంది. బీద విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, వారు స్పెసిఫిక్‌గా రాయవరం గురించి అడిగారు. దీన్ని మూసేసే ప్రశక్తే లేదని జవాబు చెప్పాను. వారు వేరే ప్రశ్న వేస్తే అన్ని అంశాలు డిస్కషన్‌కి వస్తాయి. ఒక వేళ ఇప్పుడే చెప్పమంటే నేను వాటికి సంబంధించిన సమాచారంతో ప్రిపేరై రాలేదు. స్పెసిఫిక్‌గా ఒక కాలేజీ గురించి అడిగారు. ఆ కాలేజీ మూసివేసే ప్రసక్తే లేదు. గవర్నమెంట్‌కి ఏ జూనియర్ కాలేజీనీ మూసివేయాలన్న ఆలోచన లేదు.

శ్రీ చుక్కా రామయ్య : గత సంవత్సరం ఇదే ప్రశ్న వచ్చినప్పుడు, మంత్రి గారు సభ బయట కూడా ఒక మాట అన్నారు. ఏ స్కూల్‌ని మూసివేయకుండా అన్ని చర్యలు తీసుకొంటామని చెప్పారు. ఆనాడు అడిగినప్పుడు చెప్పారు. ఇప్పుడు కూడా అదే చెపుతున్నారు. కానీ ఇప్పుడు ఎందుకు మూసివెయాల్సి వస్తోంది? దీనిపై ఆలోచిస్తున్నామని అన్నారు. అసలు ఎందుకు మూసివేసే పరిస్థితులు వస్తున్నాయి? దీనిపై సర్వే కండక్ట్ చేస్తామని అన్నారు. కాబట్టి, కనీసం ఆ సర్వే కండక్ట్ చేశారా? చేయకపోతే ఎప్పుడు చేస్తారో తెలియజేయాలి.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గౌరవనీయులైన రామయ్య గారు, టీచర్స్‌కి సంబంధించిన ఎమ్.ఎల్.సి.లు ఎందుకు మూసివేయాల్సిన పరిస్థితి వస్తోందని అడిగారు. ఆ ప్రశ్న జవాబు మా కంటే వారికే బాగా తెలుసు. ప్రభుత్వానికి మూసి వేయాలన్న ఆసక్తి లేదు. విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. దీనికి స్పెసిఫిక్‌గా సైన్స్ సబ్జక్టులో మినిమం 30 మంది ఉండాలి. ఆర్ట్స్ సబ్జక్టులో 40 మంది ఉండాలన్న నిబంధన పెట్టడం జరిగింది. ఆ నిబంధనలకు విరుద్ధంగా ఒక 5 మంది కంటే తక్కువగా ఉన్నా కూడా ఖచ్చితంగా ప్రభుత్వం కన్సిడర్ చేస్తోంది. ఆ ప్రిన్సిపాల్‌కి, సిబ్బందిని మోటివేట్ చేసి విద్యార్థుల సంఖ్య పెరిగేట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం చెపుతున్నది. ఈ రోజవరకు ఏ ఒక్క కాలేజీనీ మూసివేయలేదు. సెక్షన్స్‌లో విద్యార్థులు ఒక్కరు కూడా లేకుండా ఉంటే 30 మంది ఉండాల్సిన చోట 15 మందికూడా లేకుండా కేవలం ఐదారుగురు ఉంటే వేరే సెక్షన్స్‌లో కూర్చోపెట్టడమో లేదా ఇంగ్లీష్ అండ్ తెలుగుమీడియం జాయింట్‌గా చేసేటటువంటివి జరుగుతున్నాయి. ప్రభుత్వం ఈసారి స్పెసిఫిక్‌గా 25% వైటేజీ నిర్ణయించిన తరువాత కాలేజీలను స్ట్రెంథెన్ చేయడానికి ప్రభుత్వం ఖచ్చితమైన నిర్ణయంతో లెక్చరర్స్, ప్రిన్సిపాల్స్‌ని ఇన్‌వాల్వ్ చేసుకొని విద్యార్థుల సంఖ్య పెంచడానికి మా ప్రయత్నాలన్నీ చేస్తున్నాము. ఖచ్చితంగా మారుమూల ప్రాంతాల్లో మెరుగౌతాయి. విద్యార్థుల సంఖ్య పెరుగుతుందనే విశ్వాసం మాకు ఉంది.

<u>పులిచింతల ప్రాజెక్టు ఆకృతి మార్పు</u>

ప్రశ్న నెం.4 (1079) సర్వశ్రీ బాలసుబ్రమణ్యం విటపు, చుక్కా రామయ్య, డాక్టర్ కె. నాగేశ్వర్, దాచూరి రామిరెడ్డి.

గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) పులిచింతల ప్రాజెక్టు వాస్తవ డిజైన్లను కాంట్రాక్టరు మార్చి వేసి, తనకు అనుకూలంగా నిర్మాణం చేపడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆయితే డిజైన్లలో మార్పులకు గల కారణాలేమిటి? ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

<u>భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య )</u>

అ) లేదండీ సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్‌ను ఆమోదించిన డిజైన్లను అనుసరించి, కాంట్రాక్టింగ్ ఏజన్సీ ప్రాజెక్టును నిర్మిస్తున్నది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

* * *

ఉ. 11.20

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, మంత్రి గారు ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలకు సమాధానం చెప్పే విధంగా సమాధానం చెప్పారు. వాస్తవానికి అక్కడ కాంట్రాక్టరు 15 శాతం తక్కువకు కోట్ చేశాడు. దానిని రాబట్టుకోవడానికిగాను అక్కడ సిమెంటు గోడకు బదులుగా మట్టి గోడ నిర్మించిన మాట వాస్తవం కాదా? 60 తూములు ఉండ వలసింది 30 తూములకు తగ్గించింది వాస్తవం కాదా? ఎత్తు తగ్గించింది వాస్తవం కాదా? దీని కోసం మీరు అప్రూవల్ కాంట్రాక్టరు దగ్గర తీసుకున్నారా? గౌరవ శాసన మండలి సభ్యులు దానిని పరిశీలించిన ,తర్వాత వచ్చిన అభిప్రాయాన్ని మీ ముందర అధ్యక్షుల ద్వారా పెడుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, 3 ఉప ప్రశ్నలు, ప్రధాన ప్రశ్నకు ప్రస్తావించబడ్డాయి. ఇందులో 15 శాతం తక్కువగా కోట్ చేశారన్నది పూర్తి వాస్తవం కాదు. 18.4 శాతం తక్కువగా కోట్ చేయబడింది. ఇది నూటికి నూరు శాతం కరెక్టు సమాధానం . ఇది తక్కువగా కోట్ చేయడం మూలంగానే సిమెంటుకు బదులు మట్టితో కడుతున్నారన్నదానిలో వాస్తవం లేదు. ఎందుకంటే, నీటి ప్రవాహం, నీటి సామర్థ్యం, నీటి నిల్వలను బట్టి మాత్రమే , వాటి ప్రధాన అంశాలుగా మాత్రమే డిజైను చేయబడతాయి. ఆ అంశాలపైననే నిర్మాణ సంస్థలపై బాధ్యత ఉంచబడింది. వాటికి అనుగుణంగా డిజైన్లు సబ్మిట్ చేయబడతాయి. ఆ విధంగా సబ్మిట్ చేయబడిన డిజైన్సుకి మన వద్ద ఉన్న సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ అనుమతించవలసిన అవసరం ఉంది. దాని అనుమతి తర్వాతనే, ఈ తుది నిర్ణయాల తర్వాతనే కార్యక్రమాలు మొదలవుతాయి. ఈ విధంగా ఈ నాటి నిర్మాణ

సంస్థల, ప్రభుత్వం పొందుపరచిన అంశాల మేరకు నిర్మాణాలు కొనసాగుతాయి. ఇక వారన్న విధంగా 60 తూములకు బదులు 30 తూములు ఉన్నాయి అనడం వాస్తవం కాదు. ఇది 24 గేట్స్‌తో ఈ డిజైను చేయడం జరిగింది. ఈ24 గేట్సుకు సంబంధించి వచ్చిన అభ్యంతరాలు గాని , సాంకేతిక వివరాలు గాని, చిట్టచివరికి సెంట్రల్ వాటర్ కమిషనుచేత అధ్యయనం చేయించిన తర్వాత నిపుణుల కమిటీచేత దీనిని పరిశీలింపజేసిన తర్వాత ఈ 24 గేట్సు ఒప్పందం జరిపి అప్రూవ్ చేయడం జరిగింది.

ఆ తర్వాత ఎత్తు తగ్గించడం అన్నది వాస్తవం కాదు. ఎత్తు మాగ్జిమం ప్రాబబుల్ అంశం ఏదైతే ఉందో దాని కంటే 4.9 మీటర్ల ఎక్కువ ఎత్తుకు ముఖ్యంగా సర్దార్ సరోవర్ డ్యాం ఏదైతే ఉందో అందులో మాగ్జిమం ఫ్లడ్ వస్తే ఎఫ్ఆర్ ఎల్ దాటి వన్ మీటర్ కుషన్ ఏదైతే ఉందో, దానికంటే అదనంగా 1.49 మీటర్ల కుషన్‌తో ఈ డిజైను అనుమతి ఇవ్వబడింది.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, మేము పబ్లిక్ అకౌంట్సు కమిటీ తరపున వెళ్లాము విజిట్ చేశాము. మీరు చెప్పినట్లుగా మొదట వస్తున్న ఫ్లడ్ వాటర్ ఎఫెక్టును దృష్టిలో పెట్టుకుని ఈ డిజైను అప్రూవ్ చేశామన్నారో, మీరు డిజైను అప్రూవ్ చేసే నాటికి వచ్చిన ఫ్లడ్ వాటర్ కంటే తర్వాత సర్వే చేసిన దానిలో ఎక్కువ ఉందని తేల్చారో, మరి ఎక్కువ ఉన్నప్పుడు మరింత గట్టిదనం ఉండాలి గాని మట్టితో చేయడం వల్ల అది ఫ్లడ్‌ను ఎలా తట్టుకుంటుందో ఒకసారి చెప్పాలి. సాంకేతిక వివరాలు మాకు తెలియవు. ఇక తూముల విషయంలో వాటిని తగ్గించడం అన్నది మేము ఫిజికల్‌గా చూశాము. కాలాలంటే పిఎసి కమిటీ ఛైర్మన్‌ను అడగండి. ఒరిజినల్ కంటే కూడా 12 గేట్లను తగ్గించారు. ఎత్తు కూడా తగ్గించారు. మేము రాళ్లు కూడా చూశాము. అందువల్ల మీరు చెప్పేది మరొకసారి చెకప్ చేసి సరైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి ఇంతకు ముందే నేను సరైన సమాధానం చెప్పాను. దీనిలో ఇవి సాంకేతిక పరమైన అంశాలు. టెండర్సు పిలిచినప్పుడే ఈ డిజైను బాధ్యత అంతా నిర్మాణ సంస్థల మీద పెట్టడం జరిగింది. ఇది కొత్త విధానం . కాని ఈ బేసిక్ పెరామీటర్సు ఏవైతే ఉన్నాయో, అవి నీటి ప్రవాహం, నీటి సామర్థ్యం. ఈ రెండే ముఖ్యమైన అంశాలు. వీటికి అనుగుణంగా వారు డిజైను చేయాలి. కాని మనం ఏదైనా నిర్మాణ సంస్థలకు ఇచ్చే ఇన్ఫర్మేషను కేవలం ఇండికేటివ్ మాత్రమే. The organization has a right to design a viable, economical and practical design within the basic parameters. ఇచ్చే అవకాశం నిర్మాణ సంస్థలకు మాత్రమే ఉంది. అందువల్ల ఇది తగ్గించాము అనడంలో వాస్తవం లేదు.

శ్రీ డి. రామి రెడ్డి : మొదటి అగ్రిమెంటు మాకు ఇవ్వగలరా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మొదటి, రెండు, మూడవ అగ్రిమెంట్సు అన్నీ మీకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

బాణాసంచా అక్రమ తయారీ

ప్రశ్న నెంబరు: 5(828) శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) బాణా సంచా అక్రమ తయారి కారణంగా, రాష్ట్రంలో అనేక మంది ప్రాణాలు కోల్పోతున్న విషయం వాస్తవమేనా?

ఆ) సదరు తయారీ కేంద్రాలు బాల కార్మికులను నియోగించుకుంటున్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందా?

ఇ) అయితే, సదరు తయారీ కేంద్రాల కార్యకలాపాలను నియంత్రించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

హోం శాఖా మంత్రి (శ్రీ కె. జానా రెడ్డి)

అ) అవునండీ. 2007 సంవత్సరంలో కొన్ని ప్రదేశాలలో కొన్ని సంఘటనలు చోటు చేసుకున్నాయి.

ఆ) అవునండీ.

ఇ) (1) లైసెన్సులు జారీ చేసే అధికారులు అంటే, పోలీసు కమీషనర్లు, జిల్లా కలెక్టర్లు సంయుక్తంగా తనిఖీలు జరుపుతారు. పోలిసు, రెవిన్యూ, అగ్నిమాపక అధికారులు దాడులు జరిపి అక్రమ తయారి కేంద్రాల కార్యకలాపాలను నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.

(2) అగ్ని ప్రమాద భద్రతా చర్యలను ఉల్లంఘించినందుకు 1999, ఆంధ్ర ప్రదేశ్ అగ్నిమాపక సర్వీస్ చట్టం నింబధనల కింద 2006 నియమావళి కింద బాణా సంచా అక్రమ తయారీ యజమానులపై , ఆంధ్ర ప్రదేశ్ అగ్నిమాపక, అత్యవసర సర్వీసుల శాఖ ప్రాసిక్యూషన్‌ను ప్రారంభించింది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్: అధ్యక్షా, బాణా సంచా తయారీ జీవనోపాధికోసం చేస్తున్నారనే వాదన ఒక ప్రక్కన ఉన్నప్పటికి కూడా అనాథరైస్డ్‌గా తయారు చేయడం అన్నది రోజు రోజుకూ పెరిగి పోతున్నది. ముఖ్యంగా ఇందులో తక్కువ వేతనానికి వస్తారనే ఉద్దేశ్యంతో బాల కార్మికులను ఇందులో పెట్టుకుంటున్నారు. ఇది చాలా స్పష్టంగా మనకు కనపడుతున్నది. చివరకు వచ్చేసరికి ఇది వాళ్ల ప్రాణాలను కూడా తీయడం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో రాజమండ్రిలో

రెండు పెద్ద యాక్సిడెంట్సు జరిగాయి. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఈ రకంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా దీనిని పరిశీలించినట్లైతే బాల కార్మికులు దీనిలో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు. అదే విధంగా , మంత్రివర్యులు చెప్పినట్లు అనేక రకాల చట్టాలు చేసినా, కార్యక్రమాలు చేపట్టినా కూడా రోజు రోజుకీ అనాథరైజ్డ్‌గా తయారీ చేసే వారి సంఖ్య పెరుగుతోంది, దాని వల్ల చనిపోయే వారి సంఖ్యకూడా పెరిగిపోతున్నది. ప్రాణనష్టాలు జరుగుతున్నాయి. దానివల్ల చుట్టు ప్రక్కల వారికి కూడా హాని కలిగే పరిస్థితి వస్తున్నది. కాబట్టి ఇప్పుడున్న చట్టాలు, పరిస్థితులు ఉన్నాయి అన్నట్లు ఉంచడం కాకుండా, స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకునే విధంగా, ఖచ్చితంగా యాక్షన్ తీసుకునే విధంగా , అనాథరైయిజ్ వాటిని కంట్రోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, లేకపోతే మనం ఈ ప్రాణహానిని అరికట్టలేమని తెలియజేస్తున్నాను. కాబట్టి, దానిపై దృష్టి పెట్టి ప్రశ్నకు సమాధానం ఇవ్వడమే కాకుండా దీనిపై దృష్టి పెట్టి అరికట్టాల్సిందిగా తమ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, బాణా సంచా విషయంలో ఇప్పటికే కమిటీలున్నాయి. తర్వాత లైసెన్సు తీసుకునే సిస్టం ఉంది. ఇల్లీగల్‌గా ఇటువంటి యాక్షన్సు చేసే వారిపై నియంత్రణ చట్టాన్ని అనుసరించి వారిపై కమిటీలు వేయడం, ఆ పైన ఆకస్మికంగా తనిఖీలు వేసి పట్టుకోవడం జరుగుతుంది. లేదంటే ఎక్కడ నుంచి అయినా ఇన్ఫర్మేషను వస్తే వారిపై యాక్షను తీసుకోవడం జరుగుతుంది. దీనితోబాటు, దీనిపై 2003వ సంవత్సరంలో ప్రభుత్వం ఒక కమిషను ఏర్పాటు చేసింది. ఆ కమిషను ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఏమిటన్న విషయమై కొన్ని గైడ్ లైన్సు ఇవ్వడం జరిగింది. ఆ గైడ్ లైన్సు ప్రకారం ఫాలో అవుతున్నాము. తర్వాత బాల కార్మికులకు సంబంధించి అవి బాల కార్మిక చట్టం కింద వస్తాయి. కాబట్టి ఆ శాఖ తరపున నియంత్రించాల్సి ఉంది. కాని ఇటువంటి ఇన్సిడెంట్సు మా దృష్టికి వస్తే మేము వెంటనే ఆ శాఖ వారికి తెలియజేసి , ఆ చట్టం కింద ప్రాసిక్యూషన్‌ను , కాంపెన్‌సేషన్‌ను ఇన్‌సర్ట్ చేయడం జరిగింది. సభ్యులు చెప్పినట్లుగా మేము వీటిపై స్ట్రింజెంట్ యాక్షన్‌ను తీసుకుంటున్నాము.

ఉ. 11.30

కాని ఇటువంటి ఇన్సిడెంట్స్ జరిగినప్పుడు మా దృష్టికి వచ్చిన వాటిని, వెంటనే మేము ఆ శాఖ వారికి తెలియపరచి, వాళ్ల మీద కూడా ఆ చట్ట క్రింద కూడా ప్రోసిక్యూషన్, కాంపెన్‌సేషన్ ఇనీషియేట్ చేయడం జరిగింది. సభ్యులు కోరినట్లుగా వీటి మీద కూడా కఠినమైన చర్యలు ఇంతకుముందు తీసుకున్నాము, ఇకముందు కూడా తీసుకుంటాం. ఆ తరువాత ఇల్లీగల్‌గా అక్కడక్కడ జరుగుతున్న దానికి, మేము విజిలెన్స్‌ను కూడా ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నాం.

<u>ప్రాంతీయ అభివృద్ధి మండళ్లు</u>

ప్రశ్న నెం. 6 (962) శ్రీ పోచిం రెడ్డి సుబ్బారెడ్డి

గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రాంతీయ అభివృద్ధి మండళ్లను ఏర్పాటు చేసిన విషయం వాస్తవమేనా?

ఆ) అయతే, ఇప్పటివరకు ఎంత మొత్తం నిధులు కేటాయించడమయింది, ఎంత మొత్తం నిధులను ఖర్చు చేయడమయింది?

ఇ) ఒక్కొక్క మండలికి ఎంత మొత్తం నిధులను కేటాయించాలని ప్రతిపాదించడమయింది?

ముఖ్య మంత్రిగారి తరఫున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ కె.రోశయ్య)

అ) అవునండి.

ఆ) రు.13.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. రూ.6.90 కోట్ల మొత్తాన్ని ఖర్చుచేయడమయింది.

ఇ) తెలంగాణ ప్రణాళిక, అభివృద్ధి మండలికి తాను ఎంపిక చేసిన పనుల కోసం రూ.40.50 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. నామినేటయిన ప్రజా ప్రతినిధులు ఇంకా ఛార్జి తీసుకోనందున, ఇతర మూడు మండళ్లు ఏర్పాటు కాలేదు.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారి తరఫున మేము జవాబు చెప్పినట్లుగా భావించవలసినదిగా కోరుతున్నాము.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, ఆ విషయమే అడగాలనుకున్నాను, పెద్దలు ముందుగానే వారు చెప్పేశారు. ఎందుకంటే, ఈ మధ్యన పత్రికలలో చూసిన తరువాత, కొంత ఆవేదనతో ఈ ప్రశ్న వేయడం జరిగింది. మూడు ప్రాంతాలు, అంటే ప్రాంతీయతను మనమే ఎత్తి చూపుతూ, వాటి అభివృద్ధిని కాంక్షించే నేపథ్యంలో మండళ్లను ఏర్పాటు చేయడం. గౌరవ ముఖ్యమంత్రిగారు వాటికి కొన్ని కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నామని చెప్పడం. అయితే, తెలంగాణా ప్రాంతానికి సంబంధించినది మాత్రమే ఫక్షనింగ్‌లోకి రావడం, వారు చార్జ్ తీసుకోవడం జరిగింది. మిగతా ప్రాంతాలలో ఉన్న వాళ్లు చార్జ్ ఎందుకు తీసుకోలేదో ఆ కారణాల వివరాలు దీంట్లో లేవు. ఈ ప్రాంతీయ అభివృద్ధి మండళ్లకు సంబంధించిన ఛైర్మన్ గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను చూసి బాధతో నేను ఈ ప్రశ్న వేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు సమాధానం చెపుతారనుకున్నాం. కాని, వారి తరఫున మా గౌరవ ఆర్థిక మంత్రిగారి ద్వారా సమాధానం వచ్చింది. ఇది కొంచెం సెన్సిటీవ్‌గా ఆలోచన చేయవలసిన అవసరం ఉందనే విషయాన్ని తమ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ప్రశ్న ఈ నాలుగు మండళ్ల ఏర్పాటు గురించి వేశారు. ఈ ఒక్కమండలే పనిచేస్తుందంటే, ఇక్కడి వారు నియమకాన్ని గౌరవంగా స్వీకరించి, వారు చార్చ్ తీసుకొని పనిచేస్తున్నారు. మిగిలిన వాళ్లు చేరకపోవడానికి కారణం ఏమీలేదు, వాళ్ల కారణాలు వారికి

ఉన్నాయి. కాని వాళ్లెవ్వరూ కూడా చే రలేదు, ఫంక్షనింగ్ చేయడంలేదు. డబ్బు విడుదల చేయడంలేదనే ప్రశ్న, సందేహం అక్కరలేదు. నేను నిన్న సాయం కాలం కూడా వెరిఫై చేశాను. దీనికి మొట్టమొదట్లో చెప్పినట్లు రు.13.50 కోట్లు కాకుండా మిగిలిన రు.40.50 కోట్లు కూడా విడుదల చేయడం జరిగింది. డబ్బైతే ఇచ్చాం, ఖర్చు పెట్టేదానికి వారు కార్యక్రమాలు రూపొందిస్తారు.

శ్రీ పాలడుగు వెంకట్రావుః అధ్యక్షా, పెద్దలు రోశయ్యగారు, ఈ మండళ్ల విషయంలో ఒకరు చార్జ్ తీసుకున్నారు, మిగతా వాళ్లు చార్జ్ తీసుకోలేదని చెప్పారు, అది సత్యమైనటువంటిది. కాని నేను రోశయ్యగారిని పర్సనల్‌గా అడిగేది. రూల్స్ క్రియేట్ చేశారు, తీసుకోని వాళ్లు ఏఏ కారణాలతో తీసుకోలేదు? కాని ఇప్పటికైనా మన దగ్గర ఉన్న డబ్బును మనం రెడ్యూజ్ చేసుకోవడం కాకుండా. కేంద్రం నుంచి, కేంద్రం ఒప్పుకుంది, మండళ్లు రావడానికి, ఈ మండళ్లు రావడానికి కేంద్ర ఒప్పుకున్న పరిస్థితి వుంది. సమయానికి ముఖ్యమంత్రిగారు కూడా వచ్చారు. ప్రాంతాల అభివృద్ధికి, తెలంగాణాగాని, ఆంధ్ర గాని, రాయలసీమ గాని, ఏదైనా సప్రేట్ ప్యాకేజస్ కేంద్రం నుండి తెచ్చుకోవాలి. అప్పుడే పరిపక్వమైనటువంటి ఒక ఆర్గనైజేషన్‌గా రావడానికి అవకాశం వుంది.

మనం ఏవో కొన్ని కార్యక్రమాలు ప్రజలలో ఎక్కడైతే బ్యాక్‌లాగ్ వుందో, అవన్నీ పనిచేసుకోవడానికి అవకాశం ఉంది. ఈ విషయంలో రోశయ్యగారు లీడ్ తీసుకొని ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, సెంట్రల్ గవర్నమెంట్‌తో మాట్లాడి, వాటికి ఒక పరిపక్వత, ఒక సంపూర్ణమైన ఆర్గనైజేషన్‌గా తీసుకొని, ధనము లేనిదే ఏమిలేదు. కాబట్టి, దానికి ధనము కూడా కావాలి. పొలిటికల్‌గా తీసుకోనివారు ఉంటారు అది వేరే విషయం. కాని, డబ్బుజేర్చాల్సిన అవసరం వుంది. ఇదివరకు ఇచ్చారు ఇప్పుడు ఏదైనా క్రొత్తగా మళ్లీ సెంట్రల్ గవర్నమెంట్ ప్యాకేజస్‌ని అడిగి తీసుకొని, ఈ రాష్ట్రంలో ఎక్కడైతే బ్యాక్‌లాగ్స్ ఉన్నాయో వాటినన్నింటిని సరిచేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని ద్వారా ఆ డబ్బుని సాధించుకోవడానికి ప్రయత్నం చేస్తారని కోరుతున్నాను.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రాంతీయ బోర్డు ఛైర్మన్‌లకు ఆ ప్రాంతంలో అభివృద్ధిచెందే పనుల కోసమే ఛైర్మన్లను వేస్తున్నారు కదా? ఆ ప్రాంతంలో జరిగే అభివృద్ధి పనులను సమీక్షించే అధికారం అఫీషియల్‌గా వీళ్లకున్నదా? ఒకవేళ్ల లేకపోతే ఎప్పటిలోగా ఇస్తారు?.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ప్రాంతీయ బోర్డు ఛైర్మన్లగా తీసుకున్నారని చెప్పారు, వారు ఇచ్చిన స్టేట్‌మెంట్స్ కూడా మీ దృష్టికి వచ్చాయా అని మిమ్ములను అడుగుతు న్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, ఈ ప్రాతీయ బోర్డు అభివృద్ధి, ఈ రాష్ట్రంలో ఒక కీలక సమస్యగా మారింది. తెలంగాణా తప్ప మిగతా వాళ్లిదరు ఛార్జ్ తీసుకోలేదు. రోశయ్యగారు చెప్పారు తెలంగాణా తరఫున బోర్డు ఛైర్మన్‌గా పురుషోత్తం రెడ్డిగారు చార్జ్ తీసుకున్నారని. వారు పదే పదే డబ్బుల్లేవ్ డబ్బుల్లేవ్ అనే స్టేట్‌మెట్స్ చూశాం. మరి డబ్బులు కేటాయిస్తారా? కేటాయిస్తే ఎంత

చొప్పున కేటాయిస్తారు? ఇప్పుడు రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందనే మాట వాస్తవం. అయితే దీనికి డబ్బులు ఇవ్వడంలేదనే స్టేట్‌మెట్స్ వస్తున్నాయి. ఈ విధంగా కూడా ఛైర్మన్ గారు, డబ్బులు లేనటువంటి ఆ బోర్డు ఎందుకు, అవసరం లేదు రాజీనామా చేస్తానని చెప్పి, పేపర్లలో రావడం జరుగుతుంది. కాబట్టి, వాస్తవంగా నిధులు కేటాయించిన తరువాత ఆ విధంగా స్టేట్‌మెంట్లు వస్తున్నాయా? నిధులు కేటాయించక పోవడం వలన వారు ఆవిధంగా స్టేట్‌మెంట్లు ఇస్తున్నారా? ప్రజలకు తెలియాల్సిన అవసరం వుంది.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, నేను ప్రత్యేకంగా ఈ ప్రశ్న ఎందుకు వేశానంటే. నాలుగు మండళ్లను ఏర్పాటు చేసినప్పుడు, నాలుగు మండళ్లకు సంబంధించిన వాళ్లలో ఛార్జ్ కొంతమంది తీసుకోలేదు. వాళ్లు తీసుకోకపోతే, క్రొత్తవాళ్లను ఎవరినైనా అపాయింట్ చేసే అవకాశం ఏమైనా వుందా? ఎందుకంటే, ఛైర్మన్‌షిప్ తీసుకొని, డబ్బు తీసుకొని, మళ్లీ ప్రభుత్వాన్ని విమర్శించే పద్ధతులో మేటర్ రావడం వలనే నేను ఈ ప్రశ్న ఇక్కడ వేయడం జరిగింది. దీనిని ఆలోచన చేయాలని గౌరవ ముఖ్యముంత్రిగారిని కోరుతున్నాను. ఆ ప్రాంతీయ మండళ్లను ఏర్పాటు చేయడానికి కారణమేమిటి? దానికి ఇంత డబ్బు అలకేట్ చేయడానికి అవసరమేమిటి? చేసిన దానిని ఏఏ పనులకు వినియోగిస్తున్నారు? దాని విషయాలన్నీ, ఆ విధివిధానాలకు సంబంధించిన వన్నీ కూడా గౌరవ సభ్యులకు ఇస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

ఉ. 11.40

డా.కె . నాగేశ్వర్ : అధ్యక్షా, ఈ ప్రాంతీయ అభివృద్ధి మండలి కేవలం సలహా మండలి మాత్రమేనని గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వార్తల్లో వచ్చింది ఇది నిజమా, ఇది కేవలం సలహా మండలా? నాకు సంబంధించి ఒక ఎనామలి కన్పిస్తుంది . సెకండ్ (బి) (సి) ఆన్సర్ మధ్యన తేడా కన్పిస్తూ వుంది . An amount of 13.5 crores has been released.

(బి)ఆన్సర్:- Rs. 6.90 crores spent, out of that ఇది ఏ మండలికి శాంక్షన్ చేశారు? ఎవరు దీనిని ఖర్చు పెట్టినారు? ఈ రూ.40.50 crores తెలంగాణకి అని అన్నారు, ఆ బి, సి ల ఆన్సర్‌లో గల తేడాను క్లారిఫై చేస్తారా? ఇది అన్ని రీజియన్సుకి అన్నారు కదా, ఇది క్లారిఫై చేసి యిస్తే మంచిదనే అభిప్రాయంతో చెబుతున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఇప్పుడు ఈ ప్రాంతీయ మండలికి సంబంధించి ఇచ్చినటువంటి బడ్జెట్. అసలు ఏ ప్రాతిపదికన ఈ డబ్బులు కేటాయించాలన్న విషయాన్ని కూడ తెలియజేయడం మంచిది . ఎందుకని అంటే తెలంగాణ ప్రాంతీయ బోర్డు, తెలంగాణ అభివృద్ధి కొన్నివేల కోట్ల రూపాయిలయితే తప్ప అది ఖర్చు కాదని ఒక చర్చ జరుగుతున్నది, సంతోషం కాని పురుషోత్తంరెడ్డిగారు మాత్రం ఎక్కడ స్టేట్‌మెంట్ ఇచ్చినా పైసలు లేనిదే అనవసరమైన బోర్డు తప్ప ప్రయోజనం లేదనే విధంగా మాట్లాడుతున్నారు . అందుకనే మాకుండేటటువంటి అభిప్రాయంలో ప్రజలలో చాలా పెద్ద ఆవేదన, ఆందోళన వుంది. తొందరగా ఖర్చు పెట్టాలని అభివృద్ధి చేయాలని అంటున్నారు కానీ ఇచ్చింది మాత్రం అత్యంత తక్కువ అమౌంట్, ఖర్చు పెట్టింది మాత్రం 6.9 కోట్లు

అని ఇచ్చారు, ఇది ఏ ప్రాతిపదికన ఇస్తున్నారు? ఇప్పుడు భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి కోసం, ఇంకా ఎన్ని డబ్బులు కేటాయించాలని, ఎప్పుడు అభివృద్ధి చేస్తారన్న విషయాన్ని కూడా తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ కె. రోశయ్య: ముఖ్యమంత్రి గారి తరఫున జవాబు చెబుతున్నాను అని చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు కాబట్టి ముఖ్యమంత్రిగారి తరఫున మరెవ్వరూ మాట్లాడకూడదని దయచేసి ఇప్పుడు with regard to number of members and the extent of amount మొట్టమొదటి సూచన నాగేశ్వరరావుగారికి చెబుతున్నాను, ఈ సమాధానం కొద్ది రోజుల క్రితం ప్రిపేర్ అయి వచ్చింది, ఫైనల్‌దాకా రిలీజ్ చేసింది నిన్న 13.50 కోట్ల డబ్బు రిలీజ్ చేశాము , నలభై కోట్ల యాభై లక్షలు కలిపితే యాభై నాలుగు కోట్లు అవుతుంది . 107 నియోజక వర్గాలు వున్నాయి, తెలంగాణలో ఒక్కొక్క నియోజక వర్గానికి యాభై లక్షల రూపాయల చొప్పున ఖర్చు పెట్టడానికి ఈ డబ్బు తెలంగాణ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా ఖర్చు పెట్టడానికి జి.ఓ.నం . 10 అని గత 19.5.2007 న జి.ఒ జారీ చేయడం జరిగింది . జి.ఓలో విధి విధానాలు స్పష్టంగా మెన్షన్ చేయడం జరిగింది . ఒక్క మాట మిగతా ముగ్గురు దొరక్క గాని, వారు దొరికారన్న ప్రశ్న కాదు. మిగతా ముగ్గురు నాకు సమాధానం కూడా చెప్పారు, దయచేసి నాగేశ్వర్‌రావుగారు ఒకసారి చూడండి నామినేట్ అయిన ప్రజాప్రతినిధులు ఇంకా ఛార్జ్ తీసుకోలేదని, ఇక్కడ చార్జ్ తీసుకున్నారని చెప్పాను కనుక దాంట్లో అస్పష్టత ఏమీ లేదు ఒకటి, రెండవది పురుషోత్తంరెడ్డి గారు తరచూ నాకు డబ్బు ఇవ్వలేదు, డబ్బు లేకుండా ఏమి చేస్తానంటున్నారు కనుక వారు కేంద్రం దాకా వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి వారు సహాయం కోరి రావడం జరిగింది . ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడ మాకు ఈ ప్రాంతీయంగా కొంత అక్కడక్కడ ఆందోళనలు లేకపోతే బాధలు ఉన్నాయి ఇవి అన్నీ సరిదిద్దడం కోసం గవర్నమెంట్ శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ కూడా ఇంకా కొన్ని సలహాలు కావలసి వస్తాయి. ప్రత్యేకంగా ప్రాంతీయ మండలులు అనండి, బోర్డులనండి ఏర్పాటు చేయడం ఉద్దేశ్యం, ఆ రీజియన్‌లో వున్నటువంటి సమస్యలను యాభై లక్షల మేరకు ఒక constituencyలో ఖర్చు చేయడానికి ఇచ్చాము అది కాకుండా మీరు జనరల్‌గా ఇక్కడ జరుగుతున్నటువంటి ఎక్స్‌పెండీచర్‌ని, జరుగుతున్నటువంటి డెవలప్‌మెంటల్ వర్క్స్‌ని ఓవర్సీ చేయొచ్చు . గవర్నమెంటుకి ఏదైనా సలహా ఇవ్వాల్సి వస్తే ఇవ్వొచ్చు అనేటటువంటి అధికారాన్ని ఇచ్చి వారు ఇంకా ఎక్కువగా concentrate చేసి, గవర్నమెంట్‌కి నేరుగా ఇతోధికంగా ఏమైనా సలహాలు ఇస్తే వాటిని కూడా దృష్టిలో పెట్టుకుని స్టేట్ డెవలప్ చేస్తామని మంచి ఉద్దేశ్యంతో ఏర్పాటు అయింది . గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడ సహాయం అడగడం జరిగింది కాని అది అక్కడ నుంచి మళ్లీ ఆ సహాయం కోసం కూడ మన ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తారు.

<u>వరంగల్‌లో దంత వైద్య కళాశాల</u>

ప్రశ్న నెం . 7 (1070) శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి,

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

అ) వరంగల్ జిల్లాలో దంత వైద్య కళాశాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) అయినచో, ఎప్పటిలోగా ఆ కళాశాల పనిచేయడం ప్రారంభిస్తుంది?

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తరఫున వైద్య విద్య శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి)

అ) లేదండీ,

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నము కాదు .

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి : వరంగల్‌లో ఉండేటటువంటి మెడికల్ కాలేజీలు దాదాపు యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్నటువంటి కాలేజీలు. కేవలం మరి మెడికల్ విద్యతోపాటు దంత వైద్య కళాశాల కూడా వుంటే బాగుంటుందని వరంగల్ ప్రజలందరు ఆకాంక్షిస్తున్నారు . ఈ ప్రభుత్వం చాలా విరివిగా కొత్తగా కాలేజీలు ఏర్పాటు చేస్తావున్నది, చాలా ప్రాంతాలలో కొత్తగా ఈ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ఇస్తున్నారు కాబట్టి దయతోని ముఖ్యమంత్రిగారు కూడా ఈ సభలో ఉన్నారు, అది నా అదృష్టంగా భావిస్తున్నాను. వరంగల్‌లో కూడ దంత వైద్యశాలను ఇస్తే వరంగల్ ప్రజలకు మరియు ఆ రీజియన్‌లో ఉండే అందరికీ ఉపయోగపడుతుంది కాబట్టి ఆ రకంగా సమాధానం వస్తుందని చెప్పి నేను ఆశ వ్యక్తం చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, 8.4.2007 న రీసెర్చ్ మెడికల్ ఎడ్యుకేషన్ అకాడమీ వారు వరంగల్‌లో డెంటల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది కాని ఆరు సంవత్సరాలు అయిన తర్వాత కూడ వారు దానికి కావలసినటువంటి నిబంధనల మేరకు మరియు కళాశాల కడతామని కాని రావడం లేదు, జరుగలేదు కాని తర్వాత కూడా మళ్లీ సెకండ్ టైం కూడా గవర్నమెంట్ కడుతున్నారా లేదా అని చెప్పి పంపించినప్పుడు వారు మాకు కోర్టు కేసులు వున్నందువల్ల తొందరగా వరంగల్‌లో కట్టలేకపోయామని చెప్పి తర్వాత జగదాంబలో కడదామని చెప్పడం వలన ఈ ఆరు సంవత్సరాలు కూడ లేట్ చేసిన దానివలన ఇది ఇంక సాధ్యం కాదని సమాధానం పంపించడం జరిగింది. అదే విధంగా ఇప్పుడు వరంగల్‌లో కూడా ఏదైనా డెంటల్ కాలేజీ గవర్నమెంటు ద్వారా కడతారా అని గౌరవ సభ్యులు అడిగారు అధ్యక్షా, ఇప్పటికే గవర్నమెంట్ కాలేజెస్ రెండు వున్నాయి, ప్రయివేట్ డెంటల్ కాలేజెస్ పద్దెనిమిది వున్నాయి మన రాష్ట్రంలో మరియు కడపలో కూడా ఒక కాలేజిని కట్టాలని ప్రతిపాదించడం జరిగింది . కానీ డెంటల్ కాలేజెస్‌లో సిబ్బంది విజయవాడలో కాని ఇక్కడ కాని సిబ్బంది ఎక్కువగా వుండటం లేదు. అధ్యక్షా, ఈ సిబ్బంది కొరత కారణంగా కూడ కొంత వెనుకంజ వేయాల్సి వస్తోంది . అదే విధంగా వరంగల్‌లో డెంటల్ కాలేజీ పెట్టే విషయం పరిశీలించడం జరుగుతుంది .

శ్రీ గండ్ర వెంకట రమణారెడ్డి: డెంటల్ ప్రయివేట్ కాలేజెస్ గురించి కూడా మంత్రిగారు చెబుతున్నారు. ఆరు సంవత్సరాల క్రితం నుండి కూడా కాలేజీ ప్రారంభం కాలేదు . ఇప్పుడు ఉండేటటువంటి ఇబ్బందుల గురించి ప్రయివేట్ డెంటల్ కాలేజీలు, ప్రయివేట్ మెడికల్ కాలేజిలు రెండూ మా వరంగల్‌లో ఏర్పాటుకు నోచుకోలేదు. దౌర్భాగ్యం. అక్కడ కొన్ని కారణాల వలన ఇప్పటికైనా

మరి వాటిని ఏమైనా కొత్తగా పెట్టేవాళ్లకు అవకాశం యిస్తే కూడా అక్కడ ఉండేటటువంటి వాళ్లకి అవకాశం వుంటుంది . దానివల్ల చాలా ఉపయోగాలు జరుగుతాయి మరి హాస్పిటల్ వస్తుంది, మిగతా ఉపయోగాలు జరుగుతాయి కాబట్టి దాని గురించి కూడా ఏమైనా ఆలోచన చేస్తున్నారా అని అడుగుతున్నాను.

ఉ. 11.50

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, నేను వరంగల్ జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తున్నాను కాబట్టి నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కొరుతున్నాను. వరంగల్‌లో దంత వైద్యశాలను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: Ramaiah garu please sit-down. ప్రశ్న మెడికల్ కాలేజిలకు

సంబందించినది.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రభుత్వం తరపున గవర్నమెంట్ మెడికల్ కాలేజిలు establish చేసే విషయములో ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకున్నది. అరవై సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్ర లో ఆంధ్ర రాష్ట్రం కానివ్వండి మొత్తం వున్న మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో కేవలం పదకొండు అయితే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కనీసం ఒక్క జిల్లాలో ఒక్కటైనా గూడ గవర్నమెంటో, ప్రయివేటో ఏదో ఒకటైనా వుండాలన్న ఉద్దేశముతో అంతకు ముందు మెడికల్ కాలేజీలు లేనిచోట్ల, కడపలో, అదిలాబాద్‌లో, శ్రీకాకుళంలో, ప్రకాశం జిల్లాలోని ఒంగోల్ నందు, ఈ నాలుగు చోట్ల క్రొత్తగా మెడికల్ కాలేజిలు ఇచ్చే ఏర్పాటు చేసినాము, పనులు కూడా జరుగుతున్నాయి. (సభలో చప్పట్లు) ఇవి గాక హైదరాబాదులోని ఎర్ర గడ్డలో మరో మెడికల్ కాలేజీని కూడా in principle sanction చేయడం జరిగింది. ఇవే కాదు, వున్న existing hospitals లో కాని, మెడికల్ కాలేజీలకు సంబంధించి infrastructure ఎక్కడెక్కడ అయితే తక్కువ వుందో అదంత కూడా చేసే ప్రయత్నం ప్రత్యేకంగా చేస్తున్నాము.

ఉదాహరణకు వరంగల్ లోని యం .జి.యం . మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో ఇంతకు ముందు ప్రభుత్వం కేవలం వెయ్యి పడకలకు దాన్ని upgrade చేస్తామని చెప్పి ఒక జి.ఓ . ఇచ్చింది తప్ప ఒక్క రూపాయ కానీ ఎర్రయా గాని కానీ ఖర్చు పెట్టకపోతే దానికి సంబంధించి మొత్తం infrastructure కు, దానికి సంబంధించిన equipmentకు డబ్బు రిలీజ్ చేయడం జరిగింది. తరువాత Nursingకు కూడా ఒక ప్రత్యేకంగా బిల్డింగ్ సాంక్షన్ చేయడం జరిగింది. (చప్పట్లు) ఇంకాకూడ అడ్వాన్స్‌లోకి పోదామని అనుకుంటున్నాము.

ఇవి గాక నిన్ననే గవర్నరు అడ్రస్సులో గవర్నరు గారు చెప్పడం జరిగింది. నిమ్స్‌లాగ వరంగల్‌లో ఒకటి, గుంటూరులో ఒకటి, కర్నూలులో ఒకటి మూడు చోట్ల నిమ్స్‌లాగ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్ కూడా పెట్టే ఏర్పాటు చేస్తున్నాము. (చప్పట్లు) దానికి సంబంధించిన site identification, మంచి చెడ్డ అన్ని చేస్తున్నాము, చేసే ప్రయత్నం . మొత్తం మీద గవర్నమెంటు రంగంలో ఈ మెడికల్ కాలేజిలు వున్నవి strengthen చేయడం, హాస్పిటల్స్‌ను strengthen చేయడం, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్స్ పెట్టడమే కాకుండా, public, private

participation లో కూడా చాలా పెద్ద యెత్తున ప్రవేటు ఆసుపత్రుల్లో చేసే సేవలు ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే కార్యక్రమము జరుగుతుంది. ఇప్పటికే దాదాపు ఎనిమిది జిల్లాల్లో ఈ ఆపరేషన్లు చాలా పెద్ద యెత్తున జరుగుతున్నాయి.

పూర్తి స్థాయి భీమా అంటే రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు అయ్యే ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ అనే పథకం తెల్ల కార్డులు వున్న 83% ప్రజలందరికి కూడా వర్తింపజేసేటట్లు ఏర్పాటు చేసినాము. రాష్ట్రం మొత్తం మీద 83 శాతం ప్రజలకు తెల్ల కార్డులున్నాయి. ఇప్పటికే ఎనిమిది జిల్లాలలో ఇది పూర్తి చేసినాము. ఏప్రెల్‌లో మరో ఐదు జిల్లాలు, ఆగస్టులో మరో ఐదు జిల్లాలు, అక్టోబరు రెండవ తేది లోపల మరో ఐదు జిల్లాల్లో, గాంధీ జయంతికల్లా మొత్తం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పెట్టే ప్రయత్నం చేస్తే, (చప్పట్లు) ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ఇంకా పేద ప్రజలందరికి కూడా ఉపయోగపడుతుంది. ఇంతకు ముందు ఎప్పుడో కార్పోరేట్ ఆసుపత్రులకు పోవాలంటేనే కూడా భయపడే పేద ప్రజలకు కూడా ఒక ప్రత్యేకమైన ధీమాలాగ తయారైపోయింది ఇది. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టాల్సిన పనిలేదు. మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. దాదాపు ఆరు వందల కోట్లరూపాయలు వరకు ఖర్చు అవుతుందని అనుకుంటున్నాము. ఈ సంవత్సరానికి బడ్జెట్‌లో ఇది.ఈ ఆరు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 210 రుగ్మతలను identify చేయడం జరిగింది ఇప్పటికే. మరో 40 రుగ్మతలను కూడా add చేసే ప్రయత్నం చేస్తున్నాము వచ్చే ఏప్రెల్ నుంచి. ఈ 250 రుగ్మతలకు సంబంధించి ముఖ్యంగా హార్ట్‌కు సంబంధించి, మూత్ర పిండాలకు సంబంధించి, మెదడుకు సంబంధించి, క్యాన్సర్ వస్తే, క్యాన్సర్‌కు సంబంధించిన కీమోథెరపి, రేడియోషన్ ప్లస్ సర్జరీస్. ఇవిగాక మల్టిట్రామస్ గాని లేకపోతే పెద్దగా కాలినపుడు లక్షల రూపాయలు అవసరమయ్యే treatment ఇటువంటివన్ని కూడా పూర్తిగా ఫ్రీ గా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము.

వీటి అన్నింటితో పాటు మూగ, చెవుడు వున్న వాళ్లకు కూడా కాక్లైడ్ ఇన్‌ప్లాంట్స్ దాదాపు ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు అయ్యే అటువంటి ఆపరేషన్స్ కూడా ఫ్రీ గా చేయిస్తున్నాము. వీటి వల్ల ప్రయివేటు ఆసుపత్రుల్లో కూడ పద్ధతిగా చాలా తక్కువ ధరకు ట్రీట్‌మెంట్ లభిస్తుంది. ఇంతకు ముందు జరుగుతున్న ఖర్చు కంటే తక్కువ ధరకు బాగా కాంపిటీటివ్‌గా గవర్నమెంటు నిర్ణయించింది. మొన్న ఎక్కడో చెబుతున్నా, ప్రైవేటు మెడికల్ కాలేజిలు, ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడ ఇటువంటి ఆపరేషన్లు చేసుకోవటానికి అవకాశం వుంటుంది. ఇవాళ హార్ట్ ఆపరేషన్లు రాష్ట్రములో ఏదో రెండు, మూడు చోట్లనే జరుగుతున్నాయి. అట్లా గాకుండా ఇంకో ఆరు నెలలకో, సంవత్సరానికో హెర్నియా ఆపరేషన్లు ఏవిధంగా జరుగుతున్నాయో మాములుగా చిన్న చిన్న placeల్లో కూడా ఆ విధంగా హార్ట్ ఆపరేషన్లు కూడా ప్రతి జిల్లాల్లో ప్రవేటు ఆసుపత్రుల్లో గాని, గవర్నమెంటు ఆసుపత్రుల్లో గాని చేసే పరిస్థితి వస్తుంది. (చప్పట్లు) Gandhi Medical College Hospitalలు, ఈ Osmania Medical College Hospitalల్లో ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద liberalize చేసుకుని, వాళ్లు కూడా కొన్ని కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం ఇప్పటికి దాదాపు last eight, nine monthsలో Gandhi Medical College Hosptitalలో, Osmania Medical College Hospitalలో కొన్ని కోట్ల రూపాయలు ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద వాళ్లు liberalize చేసుకున్నారు.

ఆ విధంగా ప్రైవేటు కాలేజీలకు, ప్రైవేటు హస్పిటల్స్‌లకు కాంపిటిటివ్‌గా గవర్నమెంటు హస్పిటల్స్ తయారు అవుతున్నాయి, వీటికి సంబంధించి వచ్చే డబ్బు కూడా, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా వచ్చే డబ్బు ఈ ఆసుపత్రుల్లో సర్జరీ చేసిన డాక్టర్లకు గాని even వార్డ్ బాయి లెవెల్ వరకు కూడా పోయే ఏర్పాటు చేయడం

జరిగింది. ఒక్క ఆపరేషన్ చేస్తే వార్డ్ బాయ్ కి దాదాపు 250/- రూపాయల వరకూ పోతుంది. ఆ విధంగా వాళ్లకు incentives వుంటున్నాయి. పనిచేసే వాళ్లకు అందరికి incentives వస్తున్నాయ్. ఎక్కువగా పనిచేయడానికి గవర్నమెంటు ఆసుపత్రులకు కూడా అవకాశాలు కల్పిస్తున్నాం. పేద వాళ్లు ఆసుపత్రులకు పోవాలంటే, అసలు అడుగుపెట్టలంటే కూడా భయపడే వాళ్లు. అటువంటి కార్పోరేట్ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా Air Conditioned వార్డులో ఈ విధమైన treatmentలు ఇవన్నీ జరగడం చూస్తుంటే చాలా సంతోషముగా వుంది. దయచేసి నేను మిమ్ములనందరిని కోరుతున్నాను. మీకు ఎప్పుడు అవకాశంవుంటే అప్పుడు ఇటువంటి కార్పోరేట్ ఆసుపత్రుల్లో జరిగే వైద్యం గురించి విచారణ చేయండి. రాజీవ్ ఆరోగ్య శ్రీ సెల్‌లకు separateగ వార్డులు కూడా పెట్టారు. లేదా వార్డులు లేకపోయినా కూడా ఎక్కడెక్కడైతే ఈ ఆరోగ్య శ్రీకి సంబంధించి ప్రైవేటు ఆసుపత్రులలో ఏర్పాటు జరిగిందో, వాటిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురండి. పరిష్కరించుకునేందుకు ప్రయత్నాలు చేద్దాం . But వైద్యం, ఆరోగ్యానికి సంబంధించి ప్రత్యేక మైన శ్రద్ధ ఈ రాష్ట్రం ప్రభుత్వం తీసుకుంటుంది. ఇందులో ఏ మాత్రం తేడా వుండదు. Thank Q.

మిస్టర్ ఛైర్మన్ : ఆయన question Dental College, Warangal గురించి. సార్ డెంటల్ కాలేజి, వరంగల్ గురించి అడిగారు రమణా రెడ్డి గారు. That is the Question. మెడికల్ కాలేజి గురించి next వస్తుంది.

(అంతరాయం )

శ్రీ దాడి వీరభద్ర రావు : ఎక్కడా కూడా పి.జి స్టూడెంట్స్ తాలుకూ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ స్టుడెంట్స్ సంఖ్య చాలా తక్కువగా వుందండి. చాలా కాలంగా ఇది improve అవలేదు. ఆ నెంబరు increase చేయకపోవడం వల్ల Professors సంఖ్య చాలా తగ్గిపోతుంది. ఇది నిజం. గవర్నమెంట్ ఆసుపత్రుల్లో పనిచేసేటటువంటి వాళ్లని ఉదాహరణకు కె.జి.హెచ్.లో పనిచేసేటటువంటి వారిని Professors ని కడపకు తీసుకురావడానికి అక్కడ రిలీవ్ చేసినట్టు ఇక్కడ జాయిన్ చేసినట్టు చేశారు.

డా. వై.యస్.రాజశేఖరరెడ్డి : వీరభద్ర రావు గారు, కూర్చోండి. క్రొత్తగా మెడికల్ కాలేజీలు పెట్టిన చోట ఈ విధంగా మంచి డాక్టర్లు అంటే ఈ అనుభవమున్న డాక్టర్లు మెడికల్ కాలేజి విద్యార్థులకు చదువు నేర్పించగలిగిన డాక్టర్లుండడం చాలా కష్టంగా వుంది. ప్రైవేటు మెడికల్ కాలేజిలకు సంబంధించి వాళ్లు ఎంతెంత జీతాలు ఇస్తున్నారో అనే విషయము తెలుసు. గవర్నమెంటు మెడికల్ కాలేజీల్లోఆవిధంగా జీతాలివ్వాలంటే కొన్ని సమస్యలుంటాయి because of uniformity of scales వుండవు.

కాబట్టే క్రొత్తగా start చేసిన ఈ రిమోట్ ఏరియాల్లో, కడప లేకపోతే ఆదిలాబాద్, ఒంగోలు, శ్రీకాకుళం, ఇటువంటి చోట్ల, ఈ నాలుగు మెడికల్ కాలేజిలకు సంబంధించి అవి ప్రత్యేక ప్రతిపత్తి గల హాస్పిటల్స్‌గా, మెడికల్ కాలేజీలుగా ఏర్పాటు చేయడం జరిగింది. వీటికి సంబంధించి రిక్రూట్ చేసుకునే డాక్టర్లకు ప్రైవేటు మెడికల్ కాలేజీలతో పోటీ పడేటట్లు 80,000/- నుండి లక్ష రూపాయల వరకు కూడా వాళ్లకు జీతాలు ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాము. So even వీరభద్రారావు గారు చెప్పిన problem attend అవుతున్నాం . ఇటువంటి చోట్ల డాక్టర్ల కు ప్రత్యేకంగా జీతాలిచ్చి వాళ్లను retain చేసుకునే ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్ హాస్టళ్లలో పి.జి. స్టూడెంట్సు తాలుకూ సంఖ్య పెంచాలి. మెడికల్ కాలేజీల్లో పి.జి. సీట్లు పెంచినట్లయితే long runలో ప్రాబ్లమ్ వుండదు కాబట్టి.

డా. వై.యస్. రాజశేఖరరెడ్డి : యస్. అవి కూడ చెస్తున్నాం. మీరు అన్నట్లు Post Graduates కు సంబంధించిన సీట్లు పెంచాము. అదే కాకుండా మెడికల్ కాలేజీల్లో పనిచేసే వారికి U.G.C. Scales వర్తింపజేశాము. Ultimate గా వాళ్లను retain చేసుకోవడానికి additional గా incentives ఇవ్వాల్సి వస్తుంది ఇస్తున్నాము. ఇంతకు ముందు retire అయిన వారిని మరల తీసుకుంటున్నాం.

మ.12.00

శ్రీ దాడి వీరభద్ర రావు : షార్ట్ ఆఫ్ హేండ్స్ ఉంది పీ.జీ. సీట్సు విషయంలో. తగినన్ని చేయ కపోతే కష్టం.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అవి ఆల్‌రెడీ చేశాము. మీరన్నట్లు పి.జి.కి సంబంధించి సీట్సు పెంచాము. అంతేకాకుండా మెడికల్ కాలేజీలలో పని చేసే వారికి యు.జి.సి. స్కేల్సు వర్తింపజేశాము. అల్టిమేట్‌గా వారిని రిటైన్ చేసుకోడానికి అడిషనల్‌గా ఇన్సెంటివ్స్ ఇవ్వాల్సి వస్తోంది. ఇస్తున్నాము. ఇంతకు ముందు రిటైర్ అయిన వాళ్లను మళ్లీ తీసుకుంటున్నాము.

శ్రీ సిహెచ్. సీతారాములు : జిల్లా కేంద్రాలలో ఉన్న హాస్పిటల్సుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప జేసే విధంగా ఎక్విప్‌మెంటు, ఇతర సౌకర్యాలూ కల్పిస్తే, పేదవాళ్లకు ఎక్కువ ప్రయోజనం కలిగే అవ కాశం ఉంటుంది.

<u>నిజామాబాదులో వైద్య కళాశాల ప్రారంభం</u>

ప్రశ్న నెం. 9 (960) శ్రీ రెడ్డి గారి వెంకట రామా రెడ్డి,

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమా చారం తెలియజేస్తారా;

అ) నిజామాబాదు జిల్లాలో ఒక కొత్త మెడికల్ కాలేజీని స్థాపించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఆ) అయితే, ఎప్పటిలోగా ఆ కళాశాలను ఏర్పాటు చేస్తారు?

<u>వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి)</u>

అ). లేదండీ.

ఆ). ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ రెడ్డిగారి వెంకట రామారెడ్డి : అధ్యక్షా, 350 బెడ్స్ ఉన్న హాస్పిటల్ నిజామాబాద్ హెడ్‌క్వార్టర్సులో ఉంది. నిజామాబాదు జనాభా 3 లక్షల కంటే ఎక్కువ ఉంది. ఈ మధ్యే ఆనరబుల్ చీఫ్ మినిస్టర్ గారు తెలంగాణాకు వచ్చి, దానిని స్టార్ట్ చేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో అక్కడ మెడికల్ కాలేజీ లేకపోవడం బాగుండదు కాబట్టి మంత్రి గారిని హామీ ఇవ్వమని కోరుతున్నాను. ఇప్పుడే ముఖ్యమంత్రి గారన్నారు, ఏ జిల్లాలో అయినా మెడికల్ కాలేజీ లేకపోతే ఇస్తామన్నారు, కాబట్టి గౌ. మంత్రి గారు చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : వరంగల్‌లో గాంధీ మెడికల్ కాలేజీ ఉంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. పేద ప్రజలు చాలా మంది అక్కడకు వస్తున్నారు. ఒక డెంటల్ కాలేజీ ప్రభుత్వం తరపున అక్కడ ఉండటానికి అభ్యంతరం ఉండకూడదన్నది నా అభిప్రాయం.

శ్రీ బి. మోహనరెడ్డి : నిజామాబాదులో ఇంతకు ముందు ఒక మెడికల్ కాలేజీ ఉండేది. అది మూత పడింది. దానికి వేర్వేరు కారణాలున్నాయి. ఇప్పుడు రాజశేఖర రెడ్డి గారు అనేక కాలేజీలు ఇస్తున్నారు. నిజామాబాదు జిల్లాకు మెడికల్ కాలేజీ ఇస్తే తెలంగాణా అభివృద్ధికి అది ఒక మైలు రాయి అవుతుంది. ఇప్పుడు తెలంగాణా ఇష్యూ నడుస్తోంది. తెలంగాణా అభివృద్ధి కావాలని వారు కూడా పాటుపడుతున్నారు. కాబట్టి నిజామాబాదుకు మెడికల్ కాలేజీ అత్యవసరం కాబట్టి, ముఖ్యమంత్రి గారు సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి : ప్రతి జిల్లాలోనూ ప్రైవేటు రంగంలో గాని, ప్రభుత్వ రంగంలో గాని ఒక మెడికల్ కాలేజీ ఉండాలనే ఉద్దేశ్యంతో, లేని చోట్ల ఇప్పటికే మొదలు పెట్టామని చెప్పాను ఆదిలాబాదు, కడప, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలలో. ఆ రోజున్న పరిస్థితి ఏమిటంటే, నిజామాబాదులో మెడికల్ కాలేజీ ఉండేది. సబ్‌సీక్వెంటుగా వివిధ కారణాల వల్ల అది క్లోజ్ అయింది. క్రిస్టియన్ మిషనరీస్‌కు చెందింది. మైనారిటీ మెడికల్ కాలేజీ. అది మూత పడ్డది. వాళ్లు ఇటీవల వచ్చి రిప్రజెంట్ చేసింది ఏమిటంటే, ఈ మెడికల్ కాలేజీని మేము రన్ చేయడం కష్టంగా ఉంది అని. బిల్డింగ్సు అవీ బాగానే కట్టారు. దానిని టేకోవర్ చేసుకోమని అడిగేరు. అలా చేసుకుంటే మొత్తం గవర్నమెంటు మెడికల్ కాలేజీ అవుతుంది. స్టాఫ్, ఎక్విప్‌మెంటు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొత్తం వేస్టు కాకుండా తీసుకుని, గవర్నమెంటు ఆధ్వర్యంలో రన్ చేసుకోమని అంటున్నారు. గవర్నమెంటు పరిశీలనలో ఉందది. అది తప్పకుండా పరిశీలన చేస్తాము. లేదా, మా పాలసీ ప్రకారం ఏదో విధంగా ఒక మెడికల్ కాలేజీ ప్రతి చోటా ఉండేటట్లు ఏర్పాటు చేస్తాము.

<u>కరీంనగర్ జిల్లాలో అటవీ భూములను లీజుకు ఇచ్చుట</u>

ప్రశ్న నెం. 10 (1220)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అనుముల రేవంత్‌రెడ్డి, పొగాకు యాదగిరి, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, చెన్నాడి సుధాకర్ రావు, మసాల పద్మజ.

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ). కరీంనగర్ జిల్లా కమాన్‌పూర్, మంథని, ముత్తారం మండలాలకు చెందిన సర్వే నెం.27, 36 లలోని 315 హెక్టార్ల విస్తీర్ణం మేరకు అటవీ భూమిని ప్రభుత్వ భూమిగా మార్పు చేసి, గనుల కౌలు కోసం రెవిన్యూ అధికారులు ఎన్‌ఓసిని జారి చేసిన విషయం వాస్తవమేనా;

ఆ). ఈ విషయం వార్తా పత్రికలలో ప్రచురితం కాగానే ఎన్‌ఓసిని రద్దు చేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ). అయితే, వాటి వివరాలేమిటి; ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

<u>రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు) :</u>

అ). అవునండి. మెసర్స్ శ్రీసాయి ఎంటర్‌ప్రైజెస్ పేరిట మైనింగు నిమిత్తం 153 హెక్టార్ల విస్తీర్ణాన్ని ముత్తారం మండలం దరియాపూర్ గ్రామం సర్వే నెం. 27 లో 22-6-2007 తేదీన ముత్తారం తహసిల్దారు ఎన్‌ఓసిని జారీ చేసిన విషయం వాస్తవమే.

ఆ). అవునండి. పైన పేర్కొన్న ఎన్‌ఓసీలతో పాటు ఇప్పలపల్లి గ్రామం సర్వే నెం. 455లోను, ముత్తారం మండలం కేసన్‌పల్లి గ్రామపు సర్వే నెంబర్లు 28, 78 కమాన్‌పూర్ మండలం వెల గలపహాడ్ గ్రామపు సర్వే నెం. 36 లలో మెసర్స్ శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్/మెసర్స్ శ్రీసాయి బాలాజి మినరల్స్ పేరిట జారీ చేసిన ఇదే విధమైన ఎన్‌ఓసిలను జిల్లా పాలనా యంత్రాంగం నిలుపు దల చేసి, తిరిగి పరిశీలించి, క్షుణ్ణంగా విచారణ జరిపే నిమిత్తం మంథనిలోని రెవిన్యూ డివిజినల్ అధికారికి పంపడమయింది.

ఇ). కమాన్‌పూర్ తహసిల్దార్‌ను మరో డివిజనుకు మార్చడం జరిగింది. ముత్తారం తహసిల్దారు మరొక కేసులో ఇదివరకే సస్పెన్షనులో ఉన్నట్లు కనుగొనడం జరిగింది. ఈ విషయమై మంథ నిలోని రెవిన్యూ డివిజినలు అధికారి సవివరంగా విచారణ చేస్తున్నారు.

శ్రీ అనుముల రేవంత్‌రెడ్డి : ఈ విచారణ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఇంతకు ముందు జిల్లా డిఎఫ్ఓ గారు దీనిలో తప్పులు చేసిన వారందరి మీదా తప్పకుండా క్రిమినల్ కేసులు పెడతా మని చెప్పడం జరిగింది. ఈ విచారణలో తప్పులు చేసినట్లు తేలితే వారి మీద క్రిమినల్ కేసులు పెట్టే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఫైండింగ్సు వచ్చేక ఇటువంటి సందర్భాలలో తప్పులు చేసిన అధికా రులపై తప్పకుండా డిసిప్లినరీ యాక్షన్సు ఉంటాయి. తప్పకుండా ప్రభుత్వం ఇనీషియేట్ చేస్తుంది.

ఈ విచారణ అక్టోబరులో ప్రారంభమైంది. రెండుమూడు నెలల్లో వివరాలు వస్తాయి, రెండు మూడు నెలల్లో పూర్తి చేసే కార్యక్రమం జరుగుతుంది.

శ్రీ చెన్నాడి సుధాకర రావు : ఫిబ్రవరి 2 నాడు జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎన్‌ఓసి క్యాన్సిల్ చేస్తామని అన్నారు. ఇంతవరకూ క్యాన్సిల్ కాలేదు. ఇది రెవెన్యూదా, అటవీ శాఖదా ఇంతవరకూ కన్‌ఫర్మ్ కాలేదు. దీనిని గురించి మంత్రి గారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఇటువంటి మైనింగ్ లీజుకిచ్చేటప్పుడు ఎన్‌ఒసిలను ఆధారం చేసుకుని మైనింగ్ లీజుకి ఇచ్చే ప్రొసీజరు ఉంది. ఈ పర్టిక్యులర్ కేసులో ఇప్పటికే ఎన్‌ఓసిని నిలుపుదల చేసినట్లు మైనింగ్ డిపార్టుమెంటుకు జిల్లా అధికారులు కమ్యూనికేషన్ పంపించారు. విచారణ పూర్తయ్యేక ఇది ఫారెస్టు భూమా, రెవిన్యూ భూమా అన్నది ఎస్టాబ్లిష్ అవుతుంది. అంతవరకూ ఎట్లాంటి లీజుకీ ఇచ్చే అవకాశం లేదని మనవి చేస్తున్నాను. దీనిలో సభ్యులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

<u>సభా సమక్షములో ఉంచిన పత్రములు</u>

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy of the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Ordinance,2007 (A.P. Ordinance No. 16 of 2007), as required under clause 2(a) of article 213 of the Constitution of India.

2. A Copy of the Rajiv Gandhi University of Knowledge Technologies Ordinance, 2007 (A.P. Ordinance No. 17 of 2007), as required under clause 2(a) of article 213 of the Constitution of India.

3. A copy of the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.1 of 2008), as required under clause 2(a) of article 213 of the Constitution of India.

4. A copy in each of the following Ordinances, as required under clause 2(a) of article 213 of the Constitution of India.

    i. The Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Ordinance, 2007 A.P. Ordinance No. 15 of 2007).
    ii. The Andhra Pradesh Municipal Laws (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.2 of 2008).
    iii. The Andhra Pradesh Municipal Corporations (Amendment) Ordinance, 2008 (A.P. Ordinance No.3 of 2008)

<u>సభా సమక్షంలో పెట్టిన పత్రము</u>

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 11th February, 2008.

Now the House is adjourned for tea break for ten minutes.

(Then the House adjourned for tea break for ten minutes at 12.08 p.m.).

మ. 12.30

( The House reassembled at 12-37 noon)
(Mr. Chairman in the Chair)

ప్రకటనలు

1) శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ అరెస్టు గురించి.

MR. CHAIRMAN : (1) I am to announce to the House that Shri Yalamanchili Venkata Babu Rajendra Prasad along with other was arrested at 5.30 p.m. on 08-02-2008 in Crime no. 27/2007 under Section 143, 323, 353 r/w 149 I.P.C. of-II Town Police Station for assaulting and abusing the Police Personnel performing bondobust duty at the residence of the Collector, West Godavari District, Eluru. Basing on the complaint of one W.P.C. of Eluru, a case was registered and the Hon'ble Member laws produced before the Hon'ble Court of IInd Additional Judicial First Class Magistrate, Eluru on 09-2-2008 and he was remanded to Sub-Jail, Eluru.

2) పేనల్ ఆఫ్ వైస్ ఛైర్మన్ గురించి

(2) I am to announce to the House that I have nominated the following Members to be on the Panel of Vice-Chairmen for the Fourth Session.

1. Sri Vasireddy Varada Rama Rao,
2. Sri B.Kamalaker Rao,
3. Dr. Rayapati Srinivas,
4. Dr. Masala Padmaja.

3) గవర్నరు ప్రసంగపు నిజ ప్రతిని సభా సమక్షంలో ఉంచడం గురించి

(3) I have to acquaint the House that on 11th February, 2008, the Governor was pleased to address the Members of both the Houses of Legislature and a true copy of the Address has been laid on the Table of the House.

సభా కార్యక్రమము

శ్రీ దాడి వీరభద్రరావు : మేము 311 నిబంధన క్రింద నోటీసు ఇచ్చాము.

MR. CHAIRMAN : We will take it up under Rule 311

శ్రీ దాడి వీరభద్రరావు : నేను ఇప్పుడు దాని విషయం ప్రస్తావిస్తాను.

MR. CHAIRMAN : The motion is coming under Rule 311 and it will be posted for Ito-morrow.

శ్రీ సిహెచ్. సీతారాములు : అకాల వర్షాల వల్ల పంట నష్టం గురించి మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము.

MR. CHAIRMAN :It is included in the Agenda.

The motion will be moved by Sri Paladugu Venkata Rao and it will be seconded by Sri Batti Vikramarka Mallu.

గవర్నరు ప్రసంగంపై తీర్మానం

SRI PALADUGU VENKATA RAO : Sir,. I beg to move :-

That an address be presented to the Governor as follows:

"That the Members of Andhra Pradesh Legislative Council assembled in this Fourth Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Members of Legislative Council on 11-02-2008"

Shri Bhatti Vikramarka Mallu: Sir, I beg to second the motion.

MR. CHAIRMAN : Motion moved.

(Sri Paladugu Venkata Rao moved the motion and Sri Bhatti Vikramarka Mallu

seconded it).

ప్రకటన

గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి సవరణల గురించి

MR. CHAIRMAN : I am to announce to the House that the amendments to the Motion of Thanks to the Governor's Address will be received up to 12.00 noon on 14.2.2008

మ. 12.40

గవర్నరు ప్రసంగంపై చర్చ

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, నేను 1972 వ సంవత్సరంలో ఎమ్ఎల్‌సిగా వచ్చాను. తర్వాత అనేక సార్లు ఎమ్మెల్యేగా వచ్చాను. తిరిగి మళ్లీ ఎమ్మెల్సీగా వచ్చాను. కాని ఈ రోజు నాకు ధన్యవాదాలు చెప్పే అవకాశం వచ్చింది. మంత్రి పదవికన్నా , ఇంకా అనేక పదవులకన్నా ఇది మంచి అవకాశమని చెప్పి నేను భావిస్తున్నాను. దానికి కారణం ఉంది. ఎందుకంటే , గతం గురించి మనం నెమరు వేసుకుంటే , మనకు వచ్చినటువంటి గవర్నర్లను చూస్తే , నేను దగ్గరగా చూసిన వారు ఉన్నారు. దూరంగా ఉండి చూసిన సందర్భాలున్నాయి. కాని నిన్నటి రోజున గవర్నరు గారు ప్రసంగం చేసేప్పుడు ఆ వయసులో గాంధి, నెహ్రూ గార్లలా ఉన్నారు. వారు ఆ భావాలతో, ఆ ధైర్యంతో ఆయన చేసిన ప్రసంగంలా ఉంది. సరిగా వినపడకపోయినా, వినపడే అదృష్టం లేకపోయినా, ఆయన నుంచుని ఆ విధంగా నెహ్రూ కోటులో ప్రసంగం చేస్తూ ఉంటే వారిని చూసే అదృష్టం నాకు

కలిగింది. ఈ మాట ఎందుకు చెప్పవలసి వచ్చింది అంటే, అనేక మంది గవర్నర్సు నాకు తెలిసి, తెలియక కూడా చాలా మంది గవర్నర్సుగా పెద్దలు చేశారు. ప్రేమ్‌చంద్ గారు గవర్నరుగా చేశారు. అబ్రహాం గారు చేశారు. ఆయన వద్ద నేను నాలుగు సార్లు మంత్రిగా చేయడం జరిగింది. పట్టంధాన్ పిళ్లై గారు చేశారు. కృష్ణకాంత్ గారు, శంకర దయాళ శర్మ గారు గవర్నర్సుగా ఉన్నారు.

అన్నిటికన్నా గొప్పది ఖండూబాయ్ దేశాయ్ గారు. వారు అక్షరాలా గాంధేయవాది. వారు గాంధేయ వాదిగా బ్రతికి చనిపోయారు. గుజరాత్‌లో కోపరేటివ్ మూవ్‌మెంట్ అని, ట్రేడ్ యూనియన్సును ప్రజాస్వామ్య పద్ధతులలోకి తీసుకు వచ్చి నడిపిన ఘనత ఆయనది. ఈ రోజు ఉన్నటువంటి గవర్నరు గారి ప్రసంగంలో గతంలో చెప్పిన విషయాలు మాట్లాడ వచ్చు. కాని , తివారీ గారు నా గవర్నమెంటు ఈ రకంగా చేస్తుంది. నా గవర్నమెంటులో ఈ కార్యక్రమాలున్నాయి, ఆదర్శాలున్నాయని చెప్పారు. వారు చెప్పేప్పుడు ఎలా ఉందంటే, నిజానికి వారిని పొగడాలని మాత్రం నాకు మనసులో లేదు. అందుకు నేను ఇలా చెప్పడం లేదు. 1968 లో ఎఐసిసి జరిగినప్పుడు, ఆయనతో కలసి నేను యూత్ కాంగ్రెస్‌లో తిరగడం జరిగింది. ఆ నాడు ఈ వెంకట్రమణ మూర్తి ఉన్నాడు. ఇంద్రసేన్ ఉన్నారు. గోవర్ధన రెడ్డి గారున్నారు. నేను వారిని చాలా దగ్గరగా చూశాను. వారు చిన్న వారిని కూడా చాలా స్నేహంగా చూసేవారు. వారు కుర్రవాళ్ల మీద చేయి వేసి ఇక్కడ జరిగిన గ్రీవియన్సెస్ గురించి మాట్లాడటం అన్నది జరిగేది. ఆ మహా సభలలో నేను మూడు రోజులు వారిని దగ్గరగా ఉండి చూడటం జరిగింది. ఆ తర్వాత నాకు వారిని కలిసే అవకాశం రాలేదు గాని, ఈ విధంగా గవర్నర్సు లెగసి ఏదైతే ఉందో , దానిని మనం గౌరవించుకుని ఈ రాష్ట్రాలను, దేశాన్ని ఒక మార్గంలోకి తీసుకు వెళ్లేప్పుడు , వీరి యొక్క బాధ్యత ఈ రోజుల్లో చాలా ఎక్కువగా ఉంది.

నేను వారు మాట్లాడి తిరిగి వెళ్లేప్పుడు వారి చెవిలో ఒక మాట అన్నాను. వారికి వినపడిందో లేదో నాకు తెలియదు. '' మళ్లీ మీరు నెహ్రూ గారిని గుర్తు చేశారు '' అన్నాను. వారిని గుర్తు చేయడం అంటే పదవిలో కాదు, ఆ ఇమోషన్, ఆ నిత్యం ఉండే ఆయన జీవిత విధానం వారిది అలా ఉంది. . ఆ రెండూ ఈ రోజు వారిలో ఉన్నాయి . అందుకు నేను వారిని చూసి చాలా గర్వపడుతున్నాను. అనేక రాజకీయ పరిణామాలు రావడం వారు నిలబడగలగటం జరిగింది. ఆ విధంగా ఈ రోజు ఒక ఉన్నతమైన ఆదర్శాలు గల్గిన వారు మన రాష్ట్రానికి గవర్నరుగా రావడం , వారికి ధన్యవాదాలు చెప్పే అవకాశం నాకు రావడం నేను గొప్పగా ఫీల్ అవుతున్నాను. అందువల్ల నేను ఇందాక ఇది నాకు ఒక మంచి అవకాశమని చెప్పడం జరిగింది.

సహజంగా గవర్నరు గారి ప్రసంగంలో రాష్ట్రం యొక్క ఆదర్శాలు, ప్రభుత్వం చేసే కార్యక్రమాలు ఏ రకమైన ఆలోచనలు ఈ ప్రభుత్వం ఇస్తుందో తెలియజేస్తాయి. ప్రభుత్వం వారు ఏమి సాధిస్తారో, ఆ ప్రభుత్వం యొక్క ఆశయాలు, ఆదర్శాలు , పోరాటాలు ఏమిటి? ఏమిటి వారు చేయాలనుకుంటున్నారు అన్న వాటి గురించి వారు మాట్లాడటం జరిగింది. ప్రభుత్వ ఆలోచనలు, ఆదర్శాల గురించి , ప్రభుత్వానికి ప్రతీకగా వారు ప్రసంగం సాగించారు. వారి ప్రసంగంలో గతం గురించి ఏమీ ఉండదు. కంపేరిటివ్ స్టడీ చేసి , ఎవరినీ ఇబ్బంది పెట్టి గతంలో ఇలా జరిగిందనే మాట వారి ప్రసంగంలో లేదు. ఉండదుకూడా . వర్తమానాన్ని గురించి ఈ రోజు జరుగుతున్న, సమాజంలో

ఈ రోజు ఉన్న పరిస్థితిని భవిష్యత్తులో ఎలా నిర్మాణం చేస్తాము, అందుకు ప్రభుత్వం ఏ విధంగా చేస్తుందన్న దాని గురించి చెప్పడం జరిగింది. ఈ భవిష్యత్తు అంటే మనం చాలా తీవ్రంగా ఆలోచించాలి. అనేక విషయాలు గవర్నరు గారు వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. మనం చాలా ఫాస్ట్ ఛేంజింగ్ సొసైటీలో ఇప్పుడు ఉన్నాము ఈ రోజు చూసిన పరిస్థితి రేపుండటం లేదు. ఉదాహరణకు ఈ రోజు ఉన్న టెక్నాలజీ. ఈ టెక్నాలజీ మనని ఇంకా పైకి తీసుకెళ్లి ప్రపంచంలో మనం కూడా మొనగాళ్లుగా , మన దేశం కూడా పెద్ద బలమైన దేశంగా ముందుకు వెళ్లే పరిస్థితిలో ఉండాలన్న ఆశయంతో వారు చెప్పడం జరిగింది. ఈ టెక్నాలజీలో ఈ రోజు మన ఆంధ్ర రాష్ట్రం, భారత దేశంలో ఉన్న అభివృద్ధి చెందుతున్న 3 లేక 4 రాష్ట్రాలలో మనం కూడా ఉన్నాము. ఏదో బి.ఎ, ఎమ్ ఏ చదువు కోవడం పోస్టు రావడం జరిగింది. కాని ఈ రోజు ఈ టెక్నాలజీ ఛేంజ్‌వల్ల, ఈ టెక్నాలజీ రావడం వల్ల రోశయ్య గారు కూడా ఒక వంద సంవత్సరాలు వెనుకబడిపోయారు. నేను అయితే యాభై సంవత్సరాలు వెనుకబడి ఉన్నాను. అసలు ఈ ఛేంజ్ ని అందుకోవడం అయ్యేది కాదు.

మ.12.50

ఈ అందుకోవడం వ్యక్తుల వల్ల అయ్యేది కాదు, సంఘం వల్ల అయ్యేది కూడా కాదు, ప్రభుత్వం వల్ల కావాలి. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం ఇది గమనించుకొని, గవర్నర్ గారు చెప్పినట్లు, నా ప్రభుత్వం. ఈ దేశంలో జరుగుతున్న మార్పులను మేము తొందరగా అందుకోవడం కోసం, ఈ రాష్ట్రంలో మేము టెక్నాలజి డెవలప్‌మెంట్ తీసుకొస్తున్నామని చెప్పడం జరిగింది. ఈ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌లో నేను రోశయ్యగారికి మనవిచేసేది, రెండు ప్రమాణాలు కూడా ఉన్నాయి. మేళ్లు ఎట్లా ఉన్నాయో, ప్రమాదాలు కూడా అంతే ఉన్నాయి.

ఒక ఊరిలో అయిదుగురో, ఆరుగురో బి.టెక్ చదుకొని, హైదరాబాద్‌కు వచ్చి సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పని చేస్తుంటే. వాళ్లకు నెలకు రు.50 వేలో, రు.60 వేలో జీతాలు వస్తే. వీళ్లు పెద్దగా ఇళ్లు కట్టుకొని, కార్లు కొనుక్కొని వుంటే. ఎవరైతే ఈ టెక్నాలజీని అందుకోలేకుండా, అక్కడ మిగిలిపోయిన వాళ్లు ఎందరో వున్నారు. సభ్యులు చుక్కారామయ్య గారు, వీళ్లందరూ చెప్పే విద్య, ఎక్కడైతే వాళ్లును కూడా అందుకోవడానికి, సమాజం, మనం అవకాశం కలుగచేసుకోలేకపోతున్నామే. దాని వల్ల ఆర్థిక అంతరాలు ఎక్కువగా పెరుగుతాయిని నాకు భయం ఉన్నది. ఈ భయాన్ని తొలగించుకోవాలంటే, కచ్చితంగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఏవైతే ఉన్నాయో అవి నేరోడౌన్ అవుతాయి. ఈ తరతమ భేదాలు, తరతమ ఆర్థిక వ్యత్యాసాలు, ఇవన్నీ కూడా తగ్గి మొత్తం సమాజమంతా కూడా కొద్దికొద్ది తేడాలతో బ్రతకడానికి అవకాశాలు రావడం కోసం ఇవ్వాళ్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తావుంది.

ఈ ప్రభుత్వంలో నేను రాజశేఖర్ రెడ్డి గారిని పొగడాలనేది మాత్రం నా ఉద్దేశం కాదు. కాలేజెస్ తీసుకుంటే, సుమారు 200 బి.టెక్ కాలేజీలు ఉన్నాయి. మెడికల్ కాలేజీల గురించి దాదాపు ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పారు. అన్ని జిల్లాలకు మేము ఇస్తున్నామని చెప్పారు. 330 కాలేజెస్ అంటే సుమారు, సౌత్ ఇండియాలో, మహారాష్ట్ర నుంచి మనం తీసుకుంటే సంవత్సరానికి ఎనిమిది

లక్షల మంది బి.టెక్ కుర్రాళ్లు బయటకు వస్తున్నారు. మళ్లీ, వీళ్లందరికీ ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితులు ఈ దేశంలో కావలసిన అవసరం వుంది. వాటికి మళ్లీ, ప్రణాళికలు వేయవలసిన అవసరం వుంది. చెంగారెడ్డి గారు చెప్పినట్లు, 336 కాలేజీలు వుంటే. పూర్వం ఆర్ట్స్ కాలేజీలు ఉండేవి కావు, హైస్కూల్స్ కూడా అన్ని ఉంటాయని నేను అనుకోవడం లేదు. ఈ పెరిగి ఈ టెక్నాలజీ, ముఖ్యమంత్రిగారికి వారి సలహాదారు ఎవరో నాకు తెలియదు. పైకి ఎక్కడా చెప్పినట్లు కనిపించడం లేదు. విపరీతమైన స్ట్రెస్ ఈ ప్రభుత్వం టెక్నాలజీ మీద ఉంచింది. ఎవరు వస్తే వాళ్లు , ఇదిగో 10 ఎకరాలు ఇవ్వు నేను సాఫ్ట్‌వేర్ తీసుకొని వస్తాను, లేకపోతే పలానా కంపెనీలో ఉదోగాలు ఇవ్వడానికి అవకాశం వుందని అంటే, మనం ప్రోత్సహిస్తున్నాం. ఈ ప్రోత్సాహాన్ని తప్పు పట్టే వాళ్లు ఉన్నారు. అది వాళ కర్మే దానికి మనం ఏమి చేయలేము. నల్ల అద్దాలతో చూసే వారికి, కామెర్ల రోగికి నేను ఏమి చెప్పలేను.

కాని నిత్యం జరుగుతున్న ఈ మార్పులు, నేను చదువుకున్న వాడినే అందుకోలేని దశలో ఉన్నాను. ఈ రోజున, ఈ ప్రభుత్వం ముసల ప్రభుత్వం కాదు. ఒక్క రోశయ్య గారే పెద్ద వారు. కాని ఆదర్శాలలో, ఈ ప్రభుత్వాన్ని నడపడంలో రోశయ్య గారు చాలా యంగ్ లీడర్‌గా ఈ టీమ్‌కి ఉన్నారని నేను చెపుతున్నాను. రోశయ్యగారి గురించి రేపు ఎవరైనా మాట్లాడితే మాట్లాడవచ్చు కాని. ఎందుకంటే, బడ్జెట్‌లో అయనదే కదా విషయం అంతా? లెక్కలన్నీ ఆయన కదా వ్రాస్తుంది? ఆ చిట్టా ఎప్పుడు రాస్తారో, ఏమి రాస్తారో మనకు తెలియదు. చివరకి, ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసని నేను అనుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారు వచ్చి ఫలానా చోట నాకు రూ.10 కోట్లు కావాలి. నేను ప్రామిస్ చేశాను. ఈ డబ్బు నీవు ఎట్లయినా సర్దు అని అంటే, రోశయ్య గారు తల పట్టుకుంటున్నారు, అనేక సార్లు నేను చూశాను. ఈయన వెళ్లి రూ.10 కోట్లు, ఈ బడ్జెట్‌కు సంబంధం లేకుండా ప్రామిస్ చేశాడు. ఇదిగో ఫలానా చోట, ఇరిగేషన్ ప్రాజెక్టుకి రు. 30 కోట్లు ఇస్తానని చెప్పారు. వీటి అన్నింటిని మేళవించుకొని, ఒక దగ్గరకు తీసుకొచ్చి, ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం చేస్తున్న జలయజ్ఞం కానివ్వండి, విద్య కానివ్వండి, ఆరోగ్యంకానివ్వండి, వ్యవసాయం కానివ్వండి. ఈ రంగాలలో నేను రోశయ్యగారిని అభినందించక తప్పదు. ఆయన ఎక్కడ డబ్బు తెస్తున్నారో నాకైతే తెలియదు. కాని రాజశేఖర్ రెడ్డిగారు చేసిన వాగ్దానాలన్ని, అసలు ఏ ధైర్యంతో ఆయన ప్రామిసెస్ చేశాడో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు.

మూడు సంవత్సరాల క్రితం జలయజ్ఞం మొదలు పెట్టినప్పుడు, నేను ఒక ఆర్టికల్ కూడా రాశాను. చాలా మంది నవ్వారు ఆరోజుల్లో, ఏమిటి ఇన్ని ప్రాజెక్టులు మొదలు పెట్టారు, వీటనన్నింటికి ఎక్కడినుంచి శాంక్షన్స్ ఉన్నాయని. నేను మనవిచేస్తున్నాను, నేను ఆర్టికల్‌లో కూడా వ్రాశాను. క్రిష్ణా బ్యారేజ్ ఫౌండేషన్ ఎవ్వరూ చెప్పలేదు, ఎవ్వరూ అడగలేదు. కాని టంగుటూరి ప్రకాశం గారు వచ్చి, ఫౌండేషన్ వేశారు. డబ్బు తరువాత వెళ్లింది దాని వెంట, డబ్బు తరువాత అది ఫాలో అయ్యింది. కాని ఆయన మాత్రం ఏ టెక్నాలజీనిగాని, ఒక పండతుడినో, ఇంజనీర్‌నో అడిగివచ్చి ఆయన ప్రకాశం బ్యారేజ్‌కి ఫౌండేషన్ వేయలేదు.

అట్లాగే, నాగార్జున సాగర్ కూడా మొత్తం నాగార్జున సాగర్ ప్లానంతా వేసుకొని, మనం నాగార్జున సాగర్ ఇట్లా కట్టగలుగుతామని ఒక రెండు సంవత్సరాలపాటో, మూడు సంవత్సరాల పాటో, ప్లాన్ వేస్తుకొని ఫౌండేషన్ వేసినది కాదు. అట్లా అనేక ప్రాజెక్ట్స్‌కి, భారత దేశంలో ఆనాడు ఉన్న ప్రభుత్వం వెనుకాముందు చూడకుండా, డబ్బు ఎట్లా వస్తుందో తెలియకుండా. ఈనాడు వందరూపాయల విలువ ఆనాడు రూపాయే. అట్లాంటి దశలో నెహ్రూ గారి ఆశయాల ప్రకారం, ఆనాడు తెగబడి, ఈ భారత దేశంలో అనేక ప్రాజెక్టులు వచ్చాయి. వాటికి దేవాలయాలు అనే పేరు కూడా పెట్టుకున్నాము. ఇక్కడ రాజశేఖర్ రెడ్డి గారు ఉండిపోయారు, ఏదైనా రెండు మంచి మాటలు చెప్పాలంటే నాకు ఎంబ్రాసింగ్‌గా వుంటది.

నేను అడిగాను, ఎట్లా మీరు ఇన్ని ప్రాజెక్టులు పెట్టుకొని, ఎట్లాచేయగలుగుతారు, ముందుకు వెళ్లతారని అంటే. చూడూ ఏదో ఒక రక ంగా అవుతుంది, మనముందు పని పెట్టుకోవాలి. ఈ పని నుంచి మనం లాభం పొందాలి. కాబట్టి మనం ముందుకు వెళ్లాలి అన్నారు. ఈ ముందుకెళ్లాలి అన్నప్పుడు, భారత దేశంలో ఏ చీఫ్ మినిష్టర్ ఎక్సెప్ట్ కైరాన్. నేను మీకు మనవి చేస్తున్నాను, రాజశేఖర్ రెడ్డి కైరాన్, ప్రతాప్ సింగ్ కైరాన్. ఏ చీఫ్ మినిష్టర్, ఇప్పుడు వారు ఉన్నారు కాబట్టి నేను అనలేకపోతున్నాను. ఆ దమ్ము, ఆ ధైర్యం, ఆ సాహసం, నాకు నిజంగా ఇప్పటికీ కూడా నేను అందుకోలేకపోతున్నాను. నేను రాజకీయాలలో 40 సంవత్సరాలు ఉండి కూడా, ఆయన ధైర్యాన్ని, ఆయన భవిష్యత్ ఆలోచనలను అందుకోలేక పోతున్నాను. ఇది పొగడ్తకోసం చెప్పే మాట కాదు. అనేకమంది అనేక రాళ్లు విసురుతున్నారు. ఒకటి కాదు, రెండు కాదు, మూడు కాదు, వంద రాళ్లు విసురుతున్నారు. రాళ్లు విసిరేవాడు ఎప్పుడూ రాళ్లు విసురుతూనే వుంటాడు. వాడికి ఇంకొక పని లేదు. బురద చల్లే వాళ్లు, ఎల్లప్పుడు చల్లుతూనే ఉంటారు. కాని, అవి అన్నీ నాకు సంబంధం లేదు.

నేను అనుకున్న లక్ష్యాన్ని, ఆంధ్ర ప్రదేశ్‌ని భారత దేశంలో ఒక అగ్రగామి రాష్ట్రంగా, అగ్రగామి ధాన్యాగారంగా, అగ్రగామి టెక్నాలజీలో, విద్యలో , స్త్రీలకి అన్నింటిలోను ప్రయాణం చేయాలి, తీసుకు వెళ్లాలి అనుకున్నారు. ఒకసారి నాకు పావలా వడ్డీ, పావలా వడ్డీ ఏమిటో నాకు అర్థం కాలేదు. పావలా వడ్డీ అంటారేంటి, బ్యాంకులు ఎందుకిస్తాయి అని చెప్పి, నేను అనుకొనేవాడిని. ఒక రోజు నేను ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం వినడం జరిగింది. అప్పుడు గాని నేను కళ్లు తెరవలేదు. అంతకుముందు డ్వాక్రా మహిళలు వస్తూ వుంటే, పావలా వడ్డీ, పావలావడ్డీ అంటున్నారు, ఏమిటీ అని అంటే, వాళ్లు వివరంగా చెప్పారు. నేను విన్నాను. అప్పుడు నాకు అర్థం అయ్యింది. వాళ్లు కట్టాల్సింది పావలా, మిగిలిన 75 పైసలు ప్రభుత్వం కడుతుంది. నేను అడుగుతున్నాను, ఈ రోజు ఎవరైతే, బురద చల్లుతున్నారో, మాటలు అంటూ వున్నారో, ఆనాడు ఆ ప్రభుత్వానికి ఈ తెలివితేటలు లేవా అని అడుతుతున్నాను. ఆనాడు ఈ స్త్రీలను గురించి ఆలోచన లేదా అని అడుగుతున్నాను.

(సభ్యుల నుండి అంతరాయం )

మ.1.00

అధ్యక్షా, గవర్నర్ ప్రసంగంలో పేజీలతో సహ చెబుతాను, దానిలో పావలా వడ్డీని గురించి ఎన్ని లక్షల గ్రూపులు బెనిఫిట్ పొందినాయి, ఎన్ని వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం దగ్గరనుంచి వడ్డీగా

మనం కట్టాము మరి ఆ మాటలు ఇందులో వుంటాయి ఒకసారి చదువుకోమనండి నేను ఇప్పుడు చదివి కొత్తగాచెప్పనవసరం లేదు . స్త్రీలు, డ్వాక్రా మహిళలు వాళ్లందరు తీసుకున్న డబ్బుకు వడ్డీగా 3,500 కోట్లు మనం ఇచ్చామంటే అసలు ఎంత తీసుకుని వుంటారు కనీసం పదివేల కోట్ల రూపాయలు స్త్రీలు ఈ రాష్ట్రంలో తీసుకుని వుంటారు . మేము చూశాము అధ్యక్షా మా ఆఫీసుకి రోజూ వస్తారు, మేము కూర్చుని ఉంటాము, లేడీస్ వస్తావుంటారు ఎవరో నాకు తెలియదు. ఒక ముసలామె బొడ్లో డబ్బు వుంది, మిగతా గ్రూపులతో మాట్లాడుతూ వుంది . నలభై వేల రూపాయలు పంచుకున్నారు నాకళ్లముందు, నాకేం అర్థం కాక అంతా అయిన తరువాత అడిగాను. అసలు రాజశేఖర్‌రెడ్డి గారి ప్లాన్ ఆ పావలా వడ్డీ అంటే ఏమిటో అప్పుడు కాని నాకు అర్థం కాలేదు . ఆముసలామె ఆడబ్బు దాచుకుంటూ రెండవ ఆమెను అడుగుతుంది........నాకింకా ఒక రూపాయి నలభై పైసలు నీ దగ్గరనుంచి రావాలని నేను ఆమెను అడిగాను. ఏమమ్మా నువ్వు ఏం చేస్తావు రోజూ ఈ డబ్బుతో అని . నాకు పదివేల రూపాయలు వచ్చిందండీ నేను కట్టినదానివల్ల . ఈ పదివేల రూపాయలతో నువ్వు ఏం చేస్తావు అని అడిగాను . ఈ పదివేల రూపాయలలో కొంత డబ్బుతో గొర్రెలు కొనుక్కున్నాను, మేకలు కొనుక్కున్నాను, మూడువేల రూపాయలు పెట్టి రోజూ ఆరు గెలల అరటికాయలు ఏదో ఒక బస్సులో వేసుకుని ఏదో ఒక రూటుకు వెళ్తాను, తట్టలో పెట్టుకుని వెళ్తాను, తిరిగి సాయంత్రానికి కనీసం నూటయాభై రూపాయలు సంపాదించుకుని నేను ఇంటికి వస్తానని చెప్పింది . మళ్లీ ఇంకా ఏం చేస్తావని అడిగాను చింతచెట్టు ఎక్కి చింత చిగురు ఆకు కోసుకుని నేను అమ్ముకుంటానండి నాకు సుమారు డెబ్బై అయిదు రూపాయలు మిగులుతుంది . నీ భర్త ఇచ్చినటువంటి ఆరువేల రూపాయలు, ఏడువేల రూపాయలు ఏమి చేశావు అని అడిగితే మేకలు కొన్నానండీ, అవి పెరిగినవి మొన్న ఆరు మేకలు మళ్లీ తిరిగి అమ్మాను సుమారు నాకు నాలుగు వేల రూపాయలు మిగిలాయి. ఇవన్నీ కలిసి మా పిల్లలను చదివించుకోవడానికి నాకు ఉపయోగపడతాయంది . ఆ కటిక ముసలమ్మ ఆర్థిక శాస్త్రము తెలియని ఆమె ఈ భారతదేశంలో మీరూ ఒక భాగం కావాలి, నా బిడ్డలు భాగం కావాలి, ఈ ప్రభుత్వం చేసినటువంటి కార్యక్రమాల ద్వారామీరు పైకి రావాలని ఆ కార్యక్రమాలను చేస్తూవుంటే ఏడ్చేవాడు ఏడుస్తూ వుంటే ఎవరు ఏమి చేస్తారు? గ్రామాలలో, పట్టణాలలో నిజంగా వెళ్లి ఆ పేద ప్రజల దగ్గర కూర్చుని నీ గ్రామాలలో ఏం జరిగింది, ఈ ప్రభుత్వంతో మీకు ఏమైనా మేలు జరిగిందా లేకపోతే నీ ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిందా అని అడిగితే అక్కడ నిజమైనటువంటి సమాధానం వస్తుంది . ఊరేగింపుల్లో నిజాలు తెలియవు అధ్యక్షా, ఊరేంపుల్లో జై, జై లు మాత్రమే వుంటాయి. దండలు మాత్రమే వుంటాయి కాని గ్రాస్ రూట్‌లో నిత్యం జరిగేటటువంటి ఘర్షణ ఆర్థిక ఘర్షణ, సాంఘిక ఘర్షణ, ఇది చాలా మందికి అసలు అనుభవంలోకి రావు ఎందుకంటే పుట్టుకతోనే పెద్దవాళ్లయ్యారు, పుట్టుకతోనే గోల్డెన్ స్పూన్సుతో పెరగడం జరిగింది. కాబట్టి ఇక్కడ ముఖ్యమంత్రి గారు రోశయ్యగారు ఇద్దరిదీ ఒక టీమ్. ఇద్దరూ ఏం మాట్లాడుకుంటారో నాకు తెలియదు, ఎందుకంటే ప్రొద్దున్నే టూర్‌కి వెళ్లాలి, ఆదివారం వచ్చిందా గ్రామాలకు వెళ్లాలి ముఖ్యమంత్రిగారు, వెళ్లేముందు ఏం మాట్లాడుకుంటారో ఈ పూట వందకోట్లు ప్రామిస్ చేస్తాను లేదంటే ఇరవై కోట్లు ప్రామిస్ చేస్తాను, నేను చెప్పాల్సి వుంటుంది ఖచ్చితంగా అక్కడ అని ముఖ్యమంత్రి గారికి బ్రీఫ్ వుంటే ఆయన తలపట్టుకుని సరే చెప్పిరండి అని, నాకు రోశయ్య గారు బాగాఒక పెద్దన్నగా ఇక్కడ కూర్చుని ఉన్నారు కాబట్టి నేను ఎక్కువ వాడుకగా తీసుకున్నాను. ఒక్కొక్కసారి కొన్ని భగవంతుడు అట్లా ఏర్పరుస్తాడు . రోశయ్యగారిని ముఖ్యమంత్రిగారి ప్రక్కన

ఆర్థిక మంత్రిగా పెట్టడం అన్నది బిగ్ co-incidence. ఇది అర్థం కాని ప్రశ్న, ఇది చిత్రగుప్తుడి చిట్టా, ఒక రూపాయిని రెండు రూపాయలు చేయడం, రెండు రూపాయల్ని మూడు రూపాయలు చేయడం ముఖ్యమంత్రిగారి వల్ల జరుగుతోంది. దానివల్ల ఈ రాష్ట్రం నడుస్తూవుంది . ఈ రాష్ట్రంలో ఓవర్ డ్రాఫ్ట్ లేకుండా ఈ రాష్ట్రాన్ని నడుపుతున్న ఘనత కాంగ్రెస్‌పార్టీదేనని నేను మనవి చేస్తున్నాను. వట్టి మాటలు కాదు, జలయజ్ఞం గురించి పెద్దలు మాట్లాడారు, మూడు సంవత్సరాలనుంచి వింటూవస్తున్నాను మీకు ఒకటి చదివి వినిపిస్తాను.

అధ్యక్షా,1982లో ఇందిరాగాంధీ గారికి ఒక ఉత్తరం రాశాను, ఆ ఉత్తరంలో ఈ దేశం ఎప్పుడైనా ముప్పు వాటిల్లే ప్రమాదం నాకు కనబడింది, అది భాషావాదం కానివ్వండి, మతవాదం కానవ్వండి, నాకు ఉన్న దృష్టి పక్క దేశాలను చూసిన తర్వాత ఎక్కడో బైండింగ్ త్రెడ్ ఒక క్రొత్త నడుం బిగించినట్లు త్రెడ్ లేకపోతే ఐఏయస్, ఐపియస్ ఆఫీసర్స్ ఉన్నారు, వారందరూ సెంట్రల్ గవర్నమెంట్ సర్వీసెస్ నుంచి వచ్చిన వాళ్లే, వీళ్లు ఒక్కరే కాదు నేను డాక్టర్స్ విషయంలో కూడా అడిగాను ఇంకా అట్లాగే ముఖ్యంగా వాటర్ విషయంలో అడిగాను , అమ్మా గంగా కావేరీ అని ఓ పెద్ద స్లోగాన్ ఉండేది, ఆ విషయం మనసులోకి రాగానే ఒక పెద్ద ఆనందం ఇది జరుగుతుందో లేదో తెలియదు నాకు నాగార్జునసాగర్ ఫౌండేషన్ వేసిన రోజున ముప్పై సంవత్సరాలు పాటలు పాడుకున్నాము అట్లాగే ఎప్పుడైతే ఈ దేశం ఏం అయిపోతుంది, ఎక్కడ ఏం ప్రమాదం వస్తుంది, ఆ రకమైనటువంటి ప్రాంతీయవాదం వస్తుందో, కులవాదమొస్తుందో అన్న భయంతో ఒక బైండింగ్ త్రెడ్ కావాలి అనే ఉద్దేశ్యంతో మేము లెటర్ వ్రాశాము. అది త్రెడ్ ఒక వాటర్ తప్ప మరొకటి లేదు, నీలు లేకుండా ఉండడానికి ఒక గంగా, కావేరీ ఏదైతే పూర్వంనుంచి ఉన్నటువంటి అభిప్రాయంతో దానిని ఫుల్‌ఫిల్ చేయాలి, దానిని మొదలు పెట్టాలి, నాకైతే టెక్నాలజీ తెలియదు, లెవల్స్ తెలియదు కాని ఉన్నటువంటి మాటలు మనసులో ఉండి ఏమైనా సరే దీన్ని ఎక్కడైనా బంధించకపోతే ఈ దేశాన్ని ఎవడికివాడు ఈదేశాన్ని ప్రమాదంవైపు నెడతారని చెప్పి నేను ఆమెకు ఉత్తరం రాశాను. ఆ ఉత్తరానికి వచ్చినటువంటి సమాధానం ఇది ముఖ్యమంత్రి గారికి సంబంధించినటువంటిది . ఎవరైతే జలయజ్ఞాన్ని కామెంట్ చేస్తున్నారో వారు సిగ్గుతో తలవంచుకోవాలి .

మ.1.10 .

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, జలయజ్ఞాన్ని మనసా వాచా మేము కూడా బలపర్చాం . అది బాగా అమలుజరపాలని కోరినోళ్లం . ఏమన్న లోపాలుంటే చెబుతూ వున్నాము. అదే సందర్భములో వెంకట్రావు గారు చాలా విశాలమైనటువంటి భావంతో మాట్లాడుతున్నారు. గంగా, కావేరి అంశంకూడా లేవనెత్తుతున్నారు. మా ఫ్రెండు కాబట్టి, ఇద్దరం కలిసి చదువుకున్నామండి. వారు చెప్పడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదండి. ultimateగా మేము చదువుకున్న బడిలో మనకు water ఆంధ్ర దేశంలో తగ్గిపోయి పొరుగు రాష్ట్రములో Tamilnaduకు లేకపోతే Orissaకు లాభం జరిగింది. Let us study in the larger interest. But, భారీగా గంగా, కావేరిని చెప్పేదానికంటే ఇతర వాటిని పెడితే, we would be very happy that we can have a very positive discussion చేస్తామని చెబుతున్నాను.

శ్రీ పాలడగు వెంకట్రావు: లెటరు మాత్రమే. ఇందిరా గాంధీ గారు నాకు వ్రాసిన letter. ఆ లెటర్ గురించి ఒకసారి అర్థమవడం కోసం చెప్పాలి, ఈ సభలో అని చెప్పడం తప్ప ఇది ఒక కాంప్లిమెంటరీగా తీసుకోవాలని నేను అనుకోలేదు. మేము వ్రాసిన లెటరు తర్వాత ఆమె నాకు ఈ లెటరు వ్రాసారు, during the year 1982 I received it in response to my letter. "I have received your letter of 22nd October and got your proposal examined. చెప్పారు ఆ proposal ఎంటో మొత్తం భారతదేశాన్ని ఎక్కడో ఒకచోట లింకు ఎవరు తెంచుకుంటామన్న తెగనటువంటి ఒక లింకు కావాలని అడిగాం . అది వాటరే అని అడిగాం . The idea of linking Ganga and Kaveri is an exciting one and this has been agitating our mind for long. ఇందిరాగాంధి గారు చెప్పిన మాట, the Hon'ble Minister for Irrigation and Central Water Commission have sent the proposal and do not consider it feasible. నాగేశ్వరరావు గారు ఏదైతే అభ్యంతరం పెట్టారో అది feasible కాదు గంగా, కావేరి అనే మాట. ఇరిగేషన్ వాళ్లు చెప్పారని ఆమె చెప్పడం జరిగింది. Any how, It seems more sensible to first think of rivers of South. ముందు దక్షిణ దేశాలతో వున్నటువంటి zonesని కనుక్కోవటానికి మీరు ముందు ప్రయత్నం చేస్తే it will be sensible అని చెప్పారు. The Minister for Irrigation tells me that a national perspective for water resources development has been formulated and investigations will be commenced by linking Peninsula rivers to start. అంటే మన ప్రాంతాలేవైతో వున్నాయో ఈ ప్రాంతాల్లో వున్నటువంటి గంగా, కావేరిగా కాకుండా southలో వున్నటువంటి riversని ముందు కలువడానికి ప్రయత్నం చేసుకుంటే, చాలా ఖరీదు కల్గినటువంటి proposal కాబట్టి ఇంకా మన study లో వుంది కాబట్టి అని చెప్పాం. లెటరు ఒక సారి చూస్తే అది letter from the Prime Minister of India. అంటే దీని అర్థం, రాజశేఖరరెడ్డి గారు తీసుకున్నటువంటి జల యజ్ఞం ఏదైతే వుందో ఇవాళా మనం కావేరి దాక వెళ్లలేకపోవచ్చు. లేకపోతే ఇంకా కావేరీకి కాకుండా మద్రాసు దాకా కూడా వెళ్లలేక వుండవచ్చు. కాని ఈరోజు తీసుకున్నటువంటి జల యజ్ఞం ఏదైతే వుందో కనీసం వంశధారా దగ్గర నుంచి, శ్రీకాకుళంలో వున్నటువంటి నాగావళి దగ్గరనుంచి, గోదావరి, కృష్ణా, పెన్నా ఈ నదులన్నింటి గురించి ఆలోచన చేసి, అంతకు ముందు ఎవరు అడిగారండి? అసలు, ఇన్ని సంవత్సరాలు పరిపాలన చేస్తే, గోదావరి వాటర్స్‌ని ఎన్ని lift Irrigations పెట్టి సాగు చేసారండి ? నేను అడుగుతున్నాను ఈ రోజున. ఈ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత let what may come. Forest Department clearance వస్తుందా, రాదా, Environment clearance వస్తుందా, రాదా, లేకపోతే ఇంకో clearance వస్తుందా, రాదా అని ఎదురు చూడకుండా I have to force the Central Government to come to my way, నేను చెప్పేటటువంటి మాట కోసం ఈ రాష్ట్రమును బాగు చేయడం కోసం ఖచ్చితంగా Central Government నాకు support చేయాలి అనటువంటి, ఒక దమ్ము తోటి ఆయన ముఖ్యమంత్రిగా ఈ projectsనన్నింటిని తీసుకుంటే, కొంతమందికి ఇంక వేరే వేరే విషయాలు కనబడితే మరి ఇంక ఏమి చేయలేము. ఎవరైన కాంట్రాక్టరే కదా పనులు చేసేది అధ్యక్షా. ఎవరైనా ఈ రోజున నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టి వుండిన సివిల్ ఇంజనీర్స్ దొరికే దశలో వున్నటువంటి ఈ స్థితిలో ఎవరో ఒకరికి ప్రాజెక్ట్సు ఇచ్చి కట్టించాల్సిన స్థితి వస్తుంది. దానికి రూపాయ ఎక్కువైందా.

మిస్టర్ ఛైర్మన్ : Time is over.

శ్రీ పాలడుగు వెంకట్రావు: సార్, time వుంది సార్.

మిస్టర్ ఛైర్మన్ : Let it be continued tomorrow.

శ్రీ పాలడుగు వెంకట్రావు: no sir, only, I will close by 15 minutes.

మిస్టర్ ఛైర్మన్ : No, only 5 minutes.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అందుకని నేను మనవి చేసేది, నీటి విషయములో మొత్తం నీటిని భూమి చుట్టు తిప్పవలసివుంటుంది. ఎటు తిప్పుతామా, ఏ పరిమాణం త్రోవుతామా అంటే మాకర్థం కావటం లేదు. కొవ్వూరు దగ్గర నేను చూశాను, గోదావరి ప్రక్కనుంచి పెద్ద కెనాల్ వస్తావుంది. దాన్ని కలుపుకొని మరో పెద్దకెనాల్ వస్తా వుంది. మేము దిగి చూస్తే మాకు అర్థం కావడం లేదు works. కాబట్టి నేను మనవి చేసేది. రాష్ట్ర ప్రభుత్వాన్ని నీరు గార్చే మాటలు మాట్లాడవద్దు. ఢిల్లీ నుంచి ఇంకా ఎక్కువ funds రాబట్టుకోవడానికోసం, ఇంకా ఎక్కువ sanctions తెచ్చుకోవడం కోసం ఎక్కడెక్కడైతే ఇబ్బందులు వున్నాయో ఆ ఇబ్బందులని ఈ రాష్ట్రం ఒక్కటిగా లేచి, ఒక్కటిగా మాట్లాడి మన ప్రజలందరి తరఫున అన్ని పార్టీల వారు మాట్లాడితే మనకు రాష్ట్రం తరఫున గౌరవం దక్కుతుంది. ఇక్కడ తెలుగు వారికి అగౌరవం జరిగింది అని ఏదేదో మాట్లాడితే కాదు. Can we all rise as one and pursue with the Union Government at New Delhi. అనే మాట మనం మనస్సులో అనుకుంటే మనం ఖచ్చితంగా ముఖ్యమంత్రి గారు పెట్టనటువంటి ఏ projects వున్నాయో వాటినన్నింటిని మనం clear చేసుకోవడానికి అవకాశం వస్తుంది. దాని వల్ల చాలా మంది పెద్దలు గ్రామాలకు వెళ్లినపుడు తెలిసి వుండాలి, ముఖ్యమంత్రి గారు రాకమునుపు నా పోలం యొక్క ఖరీదు లక్ష రూపాయలు కొబ్బరి తోట, ఈ రోజు ఇంకా ఏమి రాలేదు అక్కడికి, పది లక్షలు. IIITలు మూడు చోట్ల వచ్చినాయి. Projects వచ్చినాయి. విశాఖపట్నంలో వచ్చినాయి, నిన్నే ముఖ్యమంత్రి గారు చెబుతుంటే విన్నా, హైదరాబాదు, విశాఖపట్నం చాలా problem అవుతుంది, వాటి కోసం మేము ప్రయత్నం చేస్తున్నామని చెప్పినారు. అందుకని నేను అంటున్నాను. ఒక రైతు అంతకు ముందు మామూలుగా పదివేలు, పదహే ను ఆదాయం వచ్చే వాడు, ఈ రోజున పది లక్షలరుపాయలు భూమి యొక్క ఖరీదు పెరిగింది. ఈ రకంగా ఎవరైనా ఒక economist చేయగలడా అని నేను అడుగుతున్నాను.అసలు నాకు కూడా అర్థం కావడం లేదు. మొత్తం ఆంధ్ర రాష్ట్రం లో ఏ మూలకైనా వెళ్లనీయండి main roads లో కోటి రూపాయలు వుంది. sub-roadsకు వెళ్తితే 50 లక్షలుంది. మంచి రోడ్లు వున్నటువంటి పోలాల వైపు వెళితే పాతిక లక్షలుంది, పది లక్షలుంది. నాకు ఇరవై ఎకరాల భూముంటే, ఈ రోజున పది లక్షలవుతుంటే నేను కోటీశ్వరుడినైనా. అంటే ఈ జల యజ్ఞముందే అది భూమి చుట్టు తిరిగేటటువంటి యజ్ఞమది. కోటి ఎకరాల భూమి సాగుకావాలని మనం ఇవాళ కోరుకుంటున్నామే ఈ కోటి ఎకరాల భూమి సాగుకాక పోతే మూడున్నర కోట్ల దగ్గర నుండి ఎనిమిది కోట్లు అయ్యాం, ముప్పై కోట్ల నుంచి వంద కోట్ల జనం అయ్యాం, ఈ భూమి మొత్తం దేశంలో వున్నదంతా కూడా పండించి ప్రతి ఎకరం పండేటటువంటి పరిస్థితి రాకపోతే, ఇప్పుడే యం .వి. రావు గారితో మాట్లాడినాను. మొత్తం మిగతా రాష్ట్రముల సంగతి మాట్లాడక పోయినా మన రాష్ట్రం భారత

దేశాన్ని కూడా ఆహార పరిస్థితుల్లో ఆదుకునేటటు వంటి రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేస్తారు.

ము.1.20

చాలా తేలిగ్గా బయట నుంచి రాజకీయంగా మాట్లాడవచ్చు. అన్నిటికన్నా తేలిగ్గా చెట్టుకింద కూర్చుని ముఖ్యమంత్రి గారిని ఒక మాట అనవచ్చు. దానివల్ల గొప్ప అనుకోవచ్చు. కాని కార్యక్రమాలు చేసేటప్పుడు ఉండే బాధలు ఏమిటో తెలుసుకోవాలి. రోజూ ఎన్ని లక్షల మందితో ఉద్యోగాలు చేయించాలి? ఎన్ని లక్షల మందితో గవర్నమెంటు సైడు నుంచి పని తీసుకోవాలి? 8 కోట్ల మంది జనాభా మధ్య వీరందరితో మంచిగా పని తీసుకోవాలి. అక్కడక్కడ బెదిరించి పని తీసుకోవాలి. అక్కడక్కడ వత్తిడి చేసి తీసుకోవాలి. కాని రాజశేఖర రెడ్డి గారు ఏమీ అనుకోకపోతే, ఆయన ఇది వరకు రాజశేఖర రెడ్డి గారు కాదిపుడు. 100 పర్సంట్ ఛేంజ్ వచ్చింది. నాకు తెలిసిన రాజశేఖర రెడ్డి గారు బుల్‌డోజర్‌లా కత్తి తీసుకుని ఛేజ్ చేసుకుంటూ ముందుకెళ్లడం. కాని ఇపుడు కాస్త పక్కకి అటూ ఇటూ చూస్తున్నారు. దానికి కారణం ఆర్థిక పరిస్థితులు కావచ్చు, మరొక పరిస్థితి కావచ్చు. కొంత మంది అనుకుంటున్నారు, మాటలు అని ఆయనను పనుల నుంచి డైవర్టు చేయవచ్చునని. ఎవరైతే మాటలంటున్నారో, వారి పేర్లు నేను డైరెక్టుగా చెప్పడం లేదు. నిత్యం ఎలిగేషన్సు చేసే మనిషి గురించి చెబుతున్నాను. ముఖ్యమంత్రి గారిని డైవర్టు చేయవచ్చుననుకుంటున్నారు. మీ తరం వల్ల కాదు. మీ బాబు తరం వల్ల కాదు. మీ పార్టీ పెట్టిన పెద్దల వల్ల కాదు. మీరందరూ కలిసి వచ్చినా సరే రాజశేఖరరెడ్డి గారిని వారు వెళ్లే దారి నుంచి డైవర్టు చేయలేరు. ఆయన పేదల వైపు. విద్యార్థుల వైపు. అన్నీ మనసులో పెట్టుకుని తిరుగుతూ వుంటే సమగ్రాభివృద్ధిని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా చేస్తూ, ముందుకు తీసుకువెడుతూ వుంటే, పూర్వం ముసలమ్మలు గొణుగుతూ వుండేవారు వెనక. అలా గొణుగుతూ వుంటే ఏం చెయ్యలేం. గవర్నరు గారి ప్రసంగంలో ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి గారు ఏ ప్రామిసెస్ ఇచ్చారో, వాటి నుంచి ఎవరు వచ్చినా మమ్మల్ని వెనక్కు తీసుకు వెళ్లడం మీ వల్ల కాదు, అనవసరంగా మీరు కింద పడి, దొర్లి చిన్న పిల్లాడిలా కావద్దని మనవి చేస్తున్నాను. కంపేరిటివ్ స్టడీ గత 10 ఏళ్లు, 8 ఏళ్లు, 7 ఏళ్లు చేసుకుంటూ పోతే చాలా లిస్టు ఉంది. ఒక్క విషయం మాత్రం చెప్పాలి. I must go on record. 20 సంవత్సరాల నుండి పరిపాలన చేసిన వారు ఎవరున్నారో, నాయకులెవరున్నారో వారు రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రజల గోడును, అవసరాలను పట్టించుకోలేదు. 5 రోజుల క్రితం టీవీలో విన్నాను. పేర్లు తీసుకుంటున్నానని అనుకోనక్కర లేదు. ఆ నాయకుడు చెబుతున్నాడు – నేను బిల్‌గేట్సును రప్పించాను.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఎవరిని దృష్టిలో ఉంచుకుని మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. 20 సంవత్సరాల పరిపాలన అంటున్నారు. బిల్‌గేట్సు అంటున్నారు. మీ బాబు తరం కాదంటున్నారు.

(తెలుగుదేశం పక్షం నుంచి అభ్యంతరాలు)

MR.CHAIRMAN: Please resume your seat.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : దీని మీద మేము వాకవుట్ చేస్తాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఒక సబ్మిషన్. నాకేం అభ్యంతరం లేదు. వెంకటరావు గారు 20 ఏళ్ల పరిపాలన అన్నారు. మా వారికి కొద్ది కోపం వచ్చింది. నాకేం కోపం రాలేదండి. 60 ఏళ్లల్లో వాళ్లు పరిపాలించింది కేవలం పదిహేడున్నరేళ్లు. మిగతా 43 ఏళ్లు కాంగ్రెసే పరిపాలించింది. అందులో రాజ శేఖర రెడ్డి గారు he has got his own. అది కూడా చెబితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్: ఆయనకు తోచింది ఆయన చెబుతారు, అది కూడా మీరే చెబుతారా?

శ్రీ సిహెచ్. సీతారాములు : కాంగ్రెసు వాళ్ల పంచాయతీ ఎక్కువ ఉంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, టీవీలో చెప్పిందే నేను చెప్పాను తప్ప కొత్తగా ఏమీ చెప్ప లేదు.

మిస్టర్ ఛైర్మన్ : రెండు నిమిషాల్లో మీరు క్లోజ్ చేయాలి.

శ్రీ పాలడుగు వెంకట్రావు : నాకు పది నిమిషాల టైము ఇవ్వాలి సార్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వాన్ని కంపేర్ చేస్తూ మీరు స్వర్గలోకాన్ని భూమి మీదకు తెచ్చామన్నారు. ఎట్లా తెచ్చారంటే, రాజశేఖర రెడ్డి గారి లాగా పరిపాలన చేయలేదు. నేను బిల్ క్లింటన్ ను తీసుకొచ్చానూ, వారిని తీసుకు వచ్చాను ...

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : అది వాస్తవం కాదా?

మిస్టర్ ఛైర్మన్ : నారాయణ రావు గారూ, అది న్యూస్ పేపర్లలో చూశాము, టీవీల్లో చూశాము. ఆయన కొత్తగా ఏమీ చెప్పలేదు. మీరు ఊరికే రిపీట్ చేస్తున్నారు.

శ్రీ పాలడుగు వెంకట్రావు : ఎవరైతే కంపేర్ చేశారో ఆ కంపేరిజన్ గురించి మాట్లాడేను తప్ప రాజశేఖర రెడ్డి గారు బిల్ క్లింటన్ కోసం పరుగెత్తలేదు. వరల్డు బ్యాంకు కోసం పరుగెత్త లేదు. బుష్ కోసం, బ్లేయర్ కోసం పరుగెత్తలేదు. గ్రామాలలో పరిగెత్తారు నిత్యం. గ్రామాలలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల్ని పర్యవేక్షించడానికి పరుగెత్తారు. అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను, ఎవరూ కంగారు పడాల్సిన పని లేదు. నేను ఎవర్నీ తప్పు పట్టి మాట్లాడటం లేదు. ఇంకా ఎక్కువ మాట్లాడితే బాధ పడతారు. ఈ రాష్ట్రం ఎక్కడికి పోతోందో నాకు తెలియడం లేదు, ఏమి జరుగుతోందో తెలి యడం లేదు, ఫలానా హత్య మీద ఏమి జరిగిందో నాకు అర్థం కావడం లేదు, ఇలా మాట్లాడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : 1.30 గంటలకు క్లోజ్ చేస్తాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు : పది నిమిషాలు మాత్రమే నేను తీసుకుంటాను సార్. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆ సమస్యలను పరిష్కారం చేసుకోవడం కోసం ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం, రోశయ్య గారు అందరూ కలిసి ప్రయాణం చేస్తున్నారు. వాళ్ల వెనక ప్రజలున్నారు, కాంగ్రెసు పార్టీ ఉంది. నడిపిస్తోంది. కాని నిత్యం ఏదో జరిగిపోయింది, జరిగిపోయింది అంటూ వుంటే నేను వారిని అడుగుతున్నాను. కోపం వద్దు. నాతోబాటు మంత్రి చేశాడు ఆ నాయకుడు. ముఖ్యమంత్రి గారితో బాటు మంత్రి చేశాడు. కాంగ్రెసు పార్టీలో యూత్ కాంగ్రెసులో ఉన్నాడు.

మ.1.30

అంత చక్కని కాంగ్రేస్ పార్టీ, ఒక తల్లి లాగా దగ్గర తీసుకొంది. అటువంటి ......

శ్రీ బొమ్మిడి నారాయణరావు : ఏ పార్టీ నాయకులు ఏ పార్టీలో ఉండాలనేది ఇప్పుడు దేనికి?

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీ ఎమ్.ఎల్.సి.లు సభ నుండి వెళ్లిపోయారు)

శ్రీ పాలడుగు వెంకట్రావు : కాంగ్రెస్ పార్టీలోకి నేను చేరినప్పటి నుండి నేను తల్లికి ఎంత గౌరవం ఇచ్చానో అదే గౌరవం పార్టీకి ఇచ్చాను. కాంగ్రేస్ పార్టీని నా తల్లిగా అనుకొన్నాను. భారతదేశాన్ని నా తల్లిగా అనుకొన్నాను. భారతదేశంలో ఒకే మాటతో ఒకే పార్టీలో మేము కట్టుబడి ఉన్నాము. అధికారం కోసం, ధనం కోసం పార్టీలు మార్చుకొని అవే పరమావధిగా వారు వాడి ఉంటే, భగత్ సింగ్, 'భారతదేశ తల్లి, నా తల్లి' ఒకటే అన్నారు. మీ పునాదిలో ఉన్న అంశాలు ఏమిటి? ఎక్కడికి వెళుతున్నారు. మీ ప్రయాణం ఎటువైపు. మీ ప్రయాణం రీజనలిజం వైపని వెళ్లారు. మీ రీజనలిజాన్ని సవాల్ చేస్తూ, సబ్ రీజనలిజం వచ్చింది. భారతదేశం బ్రతుకుతుందా. భారతదేశంలో ఈ రాజకీయ పార్టీలన్నీ మనగల్గుతాయా? ఈ భారతదేశాన్ని గురించి ఆలోచించకుండా, అభివృద్ధి గురించి ఆలోచించకుండా, ముఖ్యమంత్రి పదవి మీదే ఆలోచన పెట్టి,ఆ చెయిర్ ఎట్లా వస్తుంది. ఏదైనా మ్యాజిక్ వ్యాండ్ పెట్టి చేసుకోవాలన్న ఆశ ఉంది. ఈ భారతదేశంలో ఉన్న నాయకులందర్ని, ఒకసారి అండమాన్ జైల్‌కి తీసుకు వెళ్లి, దేశ స్వాతంత్ర్యం సాధించే నిమిత్తం బాలగంగాధర్ లాంటి దేశ నాయకులు అండమాన్ జైల్లో ఉండి, ఏవిధమైన బాధలు అనుభవించారో, అదే విధంగా వారు తిన్న చిప్ప కూడు, పెట్టి సాలిటరీ కన్‌ఫైన్‌మెంట్ అక్కడ జైల్లో పెడితే, అక్కడ దోమలు కుడుతుంటే ఆ తిండి తినలేక..... భారతదేశం ఏమిటి, ఎందుకు బాలగంగాధర్‌తిలక్, గాంధీ, నెహ్రూ వంటివారు భారతదేశం గురించి మాట్లాడారన్న విషయాలు తెలుస్తాయి. ఇప్పుడు ఉన్న రాజకీయ నాయకులకు సేవ తెలీదు, ఆకలి తెలీదు, కష్టం తెలియదు. ఏమి తెలియని వారు ఈ రోజున కాంగ్రేస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలను ఏదో రకంగా దూషించి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు. ఈ భారతదేశానికి వస్తున్న ప్రమాదం, మీ కమ్యూనిస్ట్ పార్టీలన్ని వేరు వేరుగా ఉండడం వల్లే వస్తున్నాయని మనవి చేస్తున్నాను. గవర్నర్‌గార్కి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం తరపున చేస్తున్న కార్యక్రమాలను ఇంకా ముందుకు తీసుకువెళ్లాలని, ధైర్యంగా ముందుకు తీసుకువెళ్లమని, కత్తి పుచ్చుకొని నరుక్కుంటూ వెళ్లమని ముఖ్యమంత్రి గార్ని బలపరుస్తూ వెనక్కి తిరిగి చూడకుండా ఏ

లక్ష్యం వైపు నడుస్తున్నారో ఆ లక్ష్యం వైపు ఎదురేగి మీరు వెళ్లాల్సిందేనని, మీకు సపోర్టు చేయడానికి పార్టీ ఉంది, రాష్ట్ర స్థాయిలో మేమంతా ఉన్నామని మనవి చేసుకొంటున్నాను.

MR.CHAIRMAN : The House is adjourned to meet again tomorrow at 10 a.m. ie., on Wednesday the $13^{th}$ Feb, 2008.

(The house then adjourned at 1.33 p.m. to meet again at 10. a.m. on Wednesday the $13^{th}$ Feb, 2008.).

- - - - -